జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 03, మే 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం

## ఇసుక దందాలో జగన్ రెడ్డికి 50 వేల కోట్లు



3 లో

## జగన్ రెడ్డి పాలనలో ఉద్యోగులకు గౌరవం లేదు



3 లో

## మీరిక మారరా?

తెదేపా సీనియర్ నేత వర్ల రామయ్య



3 లో

## సిద్దిపేటకు పట్టిన చీడ, పీడ మామ, అల్లుడు


సిద్దిపేటలో సీఎం రేవంత్ రెడ్డి



5 లో

## జగన్ రెడ్డి ముస్లిం ద్రోహి

టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ



4 లో

# 'కమలం' కొంప మునుగుతుంది జీ ?

- డీజీపీ, సీఎస్‌లపై వేటు వేయకపోతే ఓట్ల బదిలీ కష్టమే
- బీజేపీని టీడీపీ-జనసేన శ్రేణులు నమ్మరు
- గ్లాసు గుర్తు ఇతరులకు ఇవ్వడంపై ఇప్పటికే జనసేన అసంతృప్తి
- డీజీపీ-సీఎస్‌ను బదిలీ చేయమన్నా పట్టించుకోని నిర్లక్ష్యం
- టీడీడీ జేఈఓ బదిలీ చేయమంటే పొడిగించిన ఆగ్రహం
- ఇంకా బీజేపీ-జగన్ కలిసే ఉన్నారన్న భావన
- ఇలాగైతే బీజేపీ అభ్యర్థులకు టీడీపీ-జనసేన ఓట్లు బదిలీ అవుతాయా?
- ఓట్లు బదిలీ కాకపోతే బీజేపీ అభ్యర్థులు ఎలా గెలుస్తారు?
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి సంతోష్‌జీకి ఏపీ బీజేపీ నేతల లేఖ?





(మార్తి సుబ్రహ్మణ్యం)

ఒకవైపు కూటమిలో ఉంటూ మరోవైపు జగన్‌తో తెరచాటు బంధం కొనసాగిస్తున్నారన్న నిదర్శనాలు పెరగడం వల్ల.. కమలం కొంపమునుగుతుందని రాష్ట్ర బీజేపీ నేతలు కేంద్ర నాయకత్వాన్ని హెచ్చరించారు. ఈలోగా దిద్దుబాటు చర్యలు తీసుకోకపోతే, తమ ఎంపీ-ఎమ్మెల్యే అభ్యర్థులకు టీడీపీ-జనసేన ఓట్లు బదిలీ కావని.. బీజేపీ జాతీయ సంఘటనా మహామంత్రి బీఎల్ సంతోష్‌జీకి, రాష్ట్ర నేతలు లేఖ రాసినట్లు తెలుస్తోంది.

పార్టీవర్గాల సమాచారం ప్రకారం.. ఏపీలో సీఎస్-డీజీపీని ఇప్పటిదాకా బదిలీ చేయకపోవడం, టీటీడీ జెఈఓ ధర్మారెడ్డిని బదిలీ చేయమని కోరితే.. ఆయన డెప్యుటేషన్‌ను పొడిగించడం వంటి చర్యలు కూటమిలో, పెద్దపార్టీలయిన టీడీపీ-జనసేన శ్రేణుల అసంతృప్తికి కారణమవుతున్నాయి. ఈ పరిణామాలన్నీ జగన్ ఇంకా బీజేపీతో బంధం కొనసాగిస్తున్నదానికి నిదర్శనాలుగా, ఆ రెండు పార్టీల శ్రేణులు భావిస్తున్నాయని రాష్ట్ర బీజేపీ నేతలు కేంద్ర పార్టీకి లేఖరాశారట. మరో 10 రోజుల్లో పోలింగ్ ఉన్నప్పటికీ, ఇప్పటిదాకా డీజీపీ-సీఎస్‌ను బదిలీ చేయలేదంటే.. జగన్ ప్రభావం ఇంకా బీజేపీపై ఉందన్న విషయం, క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న టీడీపీ-జనసేన శ్రేణులకు స్పష్టంగా అర్థమవుతోంది. మిగతా.. 2లో



రాయచోటి ప్రజాగళం సభలో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు

## దారుణంగా పడిపోయిన జగన్మోహన్ రెడ్డి గ్రాఫ్

- పాత మేనిఫెస్టో నే అటు, ఇటు చేసి మూడింటిని తీసేశారు తప్ప...
- వైకాపా మేనిఫెస్టోలో కొత్తగా ఏమీ లేదు
- ఏ వర్గం కూడా జగన్మోహన్ రెడ్డిని విశ్వసించే పరిస్థితి లేదు
- గత రెండు రోజుల క్రితం నిర్వహించిన ఫ్లాష్ సర్వేలో తేట తెల్ల మైన జగన్మోహన్ రెడ్డి దారుణమైన పరాజయం
- ఓటర్లపై సానుకూల ప్రభావాన్ని చూపుతోన్న తెదేపా మేనిఫెస్టోలోని ప్రతి కుటుంబానికి 25 లక్షల ఇన్సూరెన్స్ పథకం
- నరసాపురం ఎంపీ, ఉండి అసెంబ్లీ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి రఘు రామ కృష్ణంరాజు



6 లో



## తెలంగాణకు మోడీ ఇచ్చింది గాడిద గుడ్డు

- బీజేపీకి కర్రు కాల్చి వాత పెట్టాలి
- కేసీఆర్ కుటుంబానికి చెర్లపల్లి జైల్‌లోడబుల్ బెడ్రూం ఇళ్లు కట్టించే బాధ్యత నాది
- కుత్బుల్లాపూర్‌లో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, మహానాడు:
2018 ఎన్నికల్లో కేసీఆర్ కక్ష కట్టి కొడంగల్‌లో నన్ను ఓడించాడు. కేవలం 20 రోజుల్లో కాంగ్రెస్ కార్యకర్తలు మల్కాజ్‌గిరి ఎన్నికల్లో గెలిపించారు. పీసీసీ అధ్యక్షుడిగా జనం మధ్య ఉండి కేసీఆర్ ప్రశ్నిస్తూ బీఆర్ఎస్ పైన మిగతా.. 2లో

- మళ్లీ జగన్ వస్తే మీ ఊరికి గొడ్డలి వస్తుంది
- కూటమి మేనిఫెస్టో కళకళ - జగన్ మేనిఫెస్టో వెలవెల
- మేనిఫెస్టోలో 99 శాతం హామీలు నేరవేర్చానన్న జగన్ - మద్యం నిషేదం అమలు చేశాడా? - సీపీఎస్ రద్దు చేశాడా? జాబ్ క్యాలెండర్ ఇచ్చాడా? అంటూ 2019 వైసీపీ మేనిఫెస్టో చూపిస్తూ ప్రశ్నించిన చంద్రబాబు
- పీఎం బటన్ నొక్కినా ఏనాడు జగన్ లా ప్రచారం చేసుకోలేదు
- రాయచోటి ప్రజాగళం సభలో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు
- పట్టాదారు పాస్ పుస్తకాలపై నీ బొమ్మ ఎందుకు జగన్ అంటూ ప్రశ్నించిన చంద్రబాబు

# ముస్లింల 4 శాతం రిజర్వేషన్ కాపాడతాం

రాయచోటి,మహానాడు:
కడప ఎవరి ఇలాకా కాదు. ఏ పెత్తందారు కింద బానిసలుగా పని చేయాల్సిన అవసరం లేదు. మే 13న గెలుపు మనదే. అభివృద్ధికి పునాది వేసుకోవాలి. సైకో జగన్ రాయచోటికి ఏమైన పనులు చేశారా? కనీసం కడపలో స్టీల్ ప్లాంట్ వచ్చిందా? కడప జిల్లాల్లో ఒక్క సాగు నీటి ప్రాజెక్టునైనా పూర్తి చేశాడా? కిరణ్ కుమార్ రెడ్డి సీఎంగా ఉన్నప్పుడు ఈ ప్రాంతానికి మేలు చేసిన వ్యక్తి. ఎంపీ అయితే కేంద్రంలో ఉండి పనులు చేస్తారు. కడప జిల్లాలో కరువు ఉందని అధికారులు చెబితే పట్టించుకోలేదు. 99 శాతం హామీలు అమలు చేయలేదు. జగన్మోహన్ రెడ్డికి సున్నా మార్కులు ప్రజలు వేశారు. ప్రజల జీవితాల్లో ఏమైనా మార్పు వచ్చిందా? ఆదాయం పెరిగిందా? ఖర్చులు తగ్గాయా? జీవన ప్రమాణాలు పెరిగాయా? ఇది ఒక కూతలు ప్రభుత్వం.

**2019 ఎన్నికలకు ముందు ముద్దులు పెట్టి తరువాత గుద్దులు గుద్దారు**

నిత్యావసర ధరలు, పెట్రోల్ డీజిల్ ధరలు పెరిగాయి. ఐదేళ్లల్లో 9 సార్లు కరెంట్ ఛార్జీలు పెంచారు. మిగతా.. 2లో

# జగన్‌కు లోకేష్ బస్తీమే సవాల్

- జగన్.. టైమ్, డేట్ ఫిక్స్ చేయి... ఎవరు ముసలోడో తేల్చేద్దాం!
- జరుగు జగన్ జరుగు... నెలలో ప్రజా ప్రభుత్వం వస్తోంది!
- 5 కోట్ల ఆంధ్రులు గర్వించేలా అమరావతి రాజధాని నిర్మిస్తాం
- అప్పుడు బాబాయి శవం... ఈసారి ఎవరి శవం లేస్తుందో!
- చిత్తూరు జిల్లాను క్యాన్సర్ లా పీడిస్తున్న పెద్దిరెడ్డి కుటుంబం
- చంద్రగిరి యువగళం సభలో టిడిపి యువనేత నారా లోకేష్

చంద్రగిరి:
చంద్రగిరిలో నేను పాదయాత్ర చేసినప్పటి నుంచి ఇక్కడ మార్పు వచ్చింది. యువగళం సభతో వాతావరణం మారిపోయింది. జరుగు జగన్ జగన్... నెలలో వచ్చేది ప్రజా ప్రభుత్వమేనని టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. చంద్రగిరిలో జరిగిన యువగళం సభకు ప్రముఖ ఔత్సాహిక పారిశ్రామికవేత్త, 30కిపైగా నూతన ఆవిష్కరణలు చేసిన డాక్టర్ పవన్ వ్యాఖ్యాతగా వ్యవహరించారు.

సభలో లోకేష్ మాట్లాడుతూ.... జగన్ మన జీవితాలతో మూడు ముక్కలాట ఆడి రాష్ట్రాన్ని నాశనం చేశారు. ఆఫ్రికాను ఆదర్శంగా తీసుకున్నారు. విశాఖలో ఒక్క వ్యక్తి మిగతా.. 10లో



- హత్య చేశాడని సీబీఐ నిర్ధారించిన అవినాశ్ రెడ్డిని జగన్ రెడ్డి వెనకేసుకొస్తున్నాడు
- పొరపాటున కడపలో అవినాశ్ రెడ్డిని గెలిపిస్తే ప్రతి ఇంటికీ గొడ్డలి తీసుకొస్తారు
- నేరాలు ఘోరాలు చేయడంలో జగన్ రెడ్డి పీహెచ్డీ చేశాడు... అభివృద్ధిలో ఓనమాలు కూడా రావు
- మూడేళ్లలో పూర్తి చేస్తానన్న కడప స్టీల్ ప్లాంట్ ఏమైందో సమాధానం చెప్పాలి
- మద్యం ఆదాయం కోసం 30 వేల మంది మహిళల మాంగళ్యాలు తెంచాడు
- రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు తీసుకు రావడమే లక్ష్యంగా మేనిఫెస్టో
- సీమలో రాజకీయంగా బలిజల గొంతు నొక్కి సామాజిక న్యాయం అంటున్నాడు
- ఎమ్మెల్యే, మేయర్ మారీచుల్లా మారి కడపను ఊడ్చేస్తున్నారు
- కడపలో జగన్ రెడ్డి రౌడీయిజాన్ని అణచివేసే ఆదిపరాశక్తి మీ రెడ్డమ్మను గెలిపించుకోవాలి
- కడప ప్రజాగళం సభలో నారా చంద్రబాబు నాయుడు

## రావణాసురుడు, బకాసురుడు, నరకాసురుడు, కలగలిపితే ఈ జగనాసురుడు

9 లో



జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శుక్రవారం 03, మే 2024



# తెలంగాణకు మోడీ ఇచ్చింది గాడిద గుడ్డు

(మొదటిపేజీ తరువాయి..)

కొట్లాడాను. డబ్బా ఇళ్లు వద్దు డబుల్ బెడ్రూం ముద్దన్న కేసీఆర్ ఒక్క ఇల్లైనా ఇచ్చాడా?

మోసం చేసినందుకు జనం కేసీఆర్‌ని బండకేసి కొట్టారు. పదేళ్లు తెలంగాణను దోచుకున్న కేసీఆర్ కుటుంబానికి చెర్లపల్లి జైల్ లో డబుల్ బెడ్రూం ఇళ్లు కట్టించే బాధ్యత నాది.

ప్రతి యేడాది రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని మోదీ ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదు.

నల్లధనం తీసుకువచ్చి ప్రతి ఖాతాలో 15 లక్షలు వేస్తానన్న మోదీ నయా పైసా కూడా ఇవ్వలేదు.

రైతు వ్యతిరేక నల్ల చట్టాలు తీసుకువచ్చి అదానీ,అంబానీలకు కట్టబెట్టాలని మోదీ చూస్తే రైతులు పోరాటం చేశారు. మోదీ 700 మంది రైతులను పొట్టు పెట్టుకున్నాడు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఐటీఐఆర్ కారిడార్ ను రద్దు చేసింది మోదీ. పదేళ్లలో తెలంగాణకు మోడీ ఇచ్చింది గాడిద గుడ్డు మాత్రమే. గాడిద



గుడ్డు తెచ్చిన బీజేపీకి కర్రు కాల్చి వాత పెట్టాలి. డిసెంబర్‌లో కేసీఆర్ బై బై చెప్పారు.. ఇప్పుడు మోదీ కి బై బై చెప్పాలి. మల్కాజ్ గిరిలో సునీతా మహేందర్ రెడ్డికి లక్ష ఓట్ల మెజారిటీ పక్కా..



| స్కీం | వైసీపీ ఇచ్చే ఏడాది లబ్ది | టిడిపి ఇచ్చే ఏడాది లబ్ది |
|---|---|---|
| రైతులకు | రైతు భరోసా - రూ.16,500/ - | అన్నదాత - రూ.20,000/- |
| కౌలు రైతులకు | రైతు భరోసా - రూ.16,500/ - | అన్నదాత - రూ.20,000/- |
| వృద్ధాప్య పెన్షన్లు | రూ.3500/- (2029లో) | రూ. 4000/- (2024 జూన్ నుంచే) |
| దివ్యంగుల పెన్షన్లు | రూ.3500/- (2029లో) | రూ. 6000/- (2024 జూన్ నుంచే) |
| పిల్లలు బడికి వెళ్తే (ఇద్దరు పిల్లలు) | అమ్మఒడి - రూ.17,000/- | తల్లికి వందనం - రూ.30,000/- |
| మహిళలకు | చేయూత - రూ.16,500 /- (45-60 ఏళ్ళ మధ్య) | మహాశక్తి - రూ.18,000/- (18-60 ఏళ్ళ మధ్య) |
| ఆర్టీసీ ప్రయాణం | లేవు | మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం |
| గ్యాస్ సిలిండర్లు | లేవు | దీపం - 3 గ్యాస్ సిలిండర్లు ఉచితం |
| ఇళ్లు | ఒక్క ఇల్లు కట్టలేదు | 40 లక్షల ఇళ్ళ నిర్మాణం |
| పెళ్లి కానుకలు | రూ.50,000 /- | రూ. 1,00,000/- |
| వాలంటీర్ల జీతాలు | రూ.5,000 /- | రూ. 10,000/- |
| అన్న క్యాంటీన్లు | లేవు | రూ.15 కే మూడు పూటలా భోజనం |
| డీఎస్సీ | లేవు | మొదటి సంతకం డీఎస్సీ పైనే |

# 'కమలం' కొంప మునుగుతుంది జీ

(మొదటిపేజీ తరువాయి..)

అది మన ఎమ్మెల్యే-ఎంపి అభ్యర్థుల విజయంపై కచ్చితంగా ప్రభావితం చూపుతోందని రాష్ట్ర నేతల తమ లేఖలో ఆందోళన వ్యక్తం చేశారట.

టీటీడీ జేఈఓ ధర్మారెడ్డికి తమ పార్టీలో అధ్యక్షురాలు పురందేశ్వరి కంటే ఎక్కువ పలుకుబడి ఉందన్న విషయం, ఆయన డెప్యుటేషన్ పొడిగింపుతో స్పష్టమయిందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్న విషయాన్ని కేంద్రపార్టీ దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలుస్తోంది. జగన్ రాసిన లేఖకు బీజేపీ ప్రభుత్వం స్పందించి, ధర్మారెడ్డి డెప్యుటేషన్ పొడిగించడం వల్ల.. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న టీడీపీ-జనసేన శ్రేణులు మనోభావాలు దెబ్బతిన్నాయని, రాష్ట్ర బీజేపీ నేతలు స్పష్టం చేసినట్లు తెలుస్తోంది.

డీజీపీ-సీఎస్ బదిలీ వద్దని జగన్ ఒత్తిడి చేసినందుకే, వారిద్దరిపై వేటు పడటం లేదన్న అనుమానాలు టీడీపీ-జనసేనలో బలంగా నాటుకుపోయాయి. కాబట్టి దిద్దుబాటు చర్యలు తీసుకోకపోతే, ఆ అసంతృప్తి ప్రభావం బీజేపీ అభ్యర్థులపై పడటం ఖాయమని స్పష్టం చేశారట.

"క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న టీడీపీ-జనసేన కార్యకర్తలు, నాయకులు మన పార్టీ ఇంకా జగన్‌తోనే అంటకాగుతోందని భావిస్తున్నారు. దానికి కారణం సీఎస్-డీజీపీని బదిలీ చే యకపోవడమే. ధర్మారెడ్డిని బదిలీ చేయాలని మన పార్టీ అధ్యక్షురాలే ఈసీని డిమాండ్ చేసినా పట్టించుకోకుండా, ఆయన డెప్యుటేషన్ పొడిగించారు. ఇది మన పార్టీ వారికీ అసంతృప్తికి గురిచేసే అంశమే. అంతకుముందు రఘురామకృష్ణంరాజుకు నర్సాపురం ఎంపీ సీటివ్వ వద్దని జగన్ కోరినందుకే, ఆయనకు సీటివ్వలేదన్న ప్రచారం కిందిస్థాయికి చేరింది. ఇవన్నీ మన పార్టీ జగన్‌తో ఉందన్న సంకేతాలుగానే, ఆ రెండు పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి. ఇది కూటమి భవిష్యత్తుకు మంచిదికాదు. ఈ తప్పుడు సంకేతాలకు తెరదించాల్సిన అవసరం ఉంది. మన పార్టీ అభ్యర్థులు గెలవాలంటే, టీడీపీ-జనసేన శ్రేణుల అనుమానాలు తొలగించడమే ఏకైక పరిష్కారం" అని బీజేపీ జాతీయ సంఘటనా మహామంత్రి బీఎల్ సంతోష్‌జీకి రాసిన లేఖలో, ఏపీ బీజేపీ నేతలు స్పష్టం చేసినట్లు పార్టీ వర్గాల సమాచారం.

ప్రస్తుతం రాజమండ్రి, అనకాపల్లి, నర్సాపురం లోక్‌సభ స్థానాలతోపాటు.. విజయవాడ వెస్ట్, విశాఖ, ధర్మవరం, కైకలూరు, అనపర్తి అభ్యర్థులు వైసీపీని అన్ని రంగాల్లో ఢీకొంటున్నారని తమ లేఖలో వివరించారట. ఇక్కడ టీడీపీ-జనసేన శ్రేణులు కష్టపడి పని చేస్తున్నాయి. ప్రధానంగా ధర్మవరం, విజయవాడ వెస్ట్‌లో టీడీపీ నేతలు బీజేపీ అభ్యర్థుల గెలుపును ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని పనిచేస్తున్నారు.

ఇవన్నీ దాదాపు గెలిచే స్థానాలుగానే అంతా భావిస్తున్న సమయంలో.. డీజీపీ-సీఎస్‌ను తొలగించకపోతే, బీజేపీ పోటీ చేస్తున్న నియోజకవర్గాల్లో.. టీడీపీ-జనసేన ఓట్లు బదిలీ కావడం కష్టమని కుండబద్దలుకొట్టినట్లు తెలుస్తోంది.

అటు జనసేన శ్రేణులు కూడా బీజేపీ తీరుపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని జాతీయ పార్టీకి స్పష్టం చేసినట్లు సమాచారం. గ్లాసు గుర్తును ఇతరులకు కేటాయించిన అంశంపై జనసైనికులు అసంతృప్తితో రగిలిపోతున్నారని, ఇక ఎన్డీఏలో ఉండి ఏం ఉపయోగమని భావిస్తున్నట్లు బీజేపీ నేతలు జాతీయ పార్టీకి నివేదించినట్లు తెలుస్తోంది.

మొత్తంగా ఎన్డీఏలో ఉన్నందున తమకెంటి ఉపయోగం లేదన్న భావన టీడీపీ-జనసేన శ్రేణుల్లో బలంగా నాటుకుపోయినట్లు బీజేపీ రాష్ట్ర నేతల ఆందోళనతో స్పష్టమవుతోంది.

"ఎన్డీయేలో ఉంటే జగన్‌కు తొత్తులుగా పని చేస్తున్న అధికారులను ఆ స్థానాల్లో తొలగించడం ద్వారా ఫెయిర్ ఎలక్షన్ జరుగుతుందని అనుకున్నాం. కానీ పోలింగుకు ఇంకా 10 రోజులో సమయం ఉంది.

అయినా డీజీపీ-సీఎస్‌పై చర్యలు తీసుకోలేదు. ఇప్పుడు తీసుకున్నా ఎలాంటి ఉపయోగం లేదు. జనసేనకు ఇచ్చిన గ్లాసు గుర్తును మిగిలిన వారికీ కేటాయించారు. బీజేపీ జగన్‌తోనే ఉందని దీన్నిబట్టి అర్ధమవుతున్నప్పుడు, టీడీపీ-జనసేన శ్రేణులు బీజేపీ అభ్యర్థులకు ఓట్లు ఎలా వేస్తారు? వాళ్లు పోటీ చేస్తున్న చోట ఎంపీ అభ్యర్థుల వరకూ పనిచేస్తారు" అని పెందుర్తికి చెందిన ఓ సీనియర్ నేత వ్యాఖ్యానించారు.

# లోకేష్ స్పందించే హృదయం.. చిన్ని గుండె పదిలం

## యువనేతని కలిసి కృతజ్ఞతలు తెలిపిన హనీష్ యాదవ్ కుటుంబం

మంగళగిరి,మహానాడు: ఆ చిన్ని గుండెకు పెద్ద కష్టం వచ్చింది. హార్ట్ ఫెయిల్యూర్. తిరగని ఆస్పత్రి లేదు. బెంగళూరులో చికిత్సకు లక్షల ఖర్చు. దిక్కుతోచని ఆ కుటుంబానికి ఆపద్బాం



ధవుడి కనిపించాడు నారా లోకేష్. ఆ చిన్ని గుండె పదిలంగా ఉండేందుకు అవసరమైన వైద్య, మాట సాయమంతా లోకేష్ చేశారు. బతకడం కష్టం అనుకున్న బాబు బతికాడు. టెన్త్ పరీక్షలు రాసి పాసయ్యాడు. ఇంతటి ఆనందం పొందిన ఆ కుటుంబం నారా లోకేష్‌ని చిత్తూరు జిల్లాలో కలిసి కృతజ్ఞతలు తెలిపింది.

పూతలపట్టు నియోజకవర్గంకి చెందిన టిడిపి కార్యకర్త త్యాగరాజుది పేద కుటుంబం. వారి అబ్బాయి హనీష్ యాదవ్‌కి గుండె సంబంధిత సమస్య తీవ్రమైంది. ఏం చేయాలో పాలుపోలేదు. ఏ ఆస్పత్రికి వెళ్లినా బతకడు అని చెప్పేశారు. చివరికి బెంగళూరు ఆస్పత్రిలో చికిత్సకు ఓకే అన్నారు కానీ ఖర్చు లక్షల్లో చెప్పారు. అప్పుడే జిల్లా పర్యటనకు వచ్చిన టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ని కలిసి సమస్య వివరించారు.

తానున్నానంటూ భరోసా ఇచ్చారు. వైద్యులు, ట్రస్ట్, టిడిపి కార్యకర్తల సంక్షేమ విభాగం సమన్వ యంతో హనీష్ యాదవ్‌కి ఆపరేషన్ ఏర్పాట్లు చేశారు. అయితే హార్ట్ ఫెయిల్యూర్ దశలో ఉండడంతో 15 రోజులు ఆస్పత్రిలో ఉంచి రికవరీ అయ్యాక విజయ వంతంగా ఆపరేషన్ చేశారు. కోలుకున్న హనీష్ యాదవ్ టెన్త్ క్లాస్ పరీక్షలు రాసి పాసయ్యాడు. తమ బిడ్డని బతికించి, కుటుంబంలో ఆనందం నింపిన నారా లోకేష్‌ని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ముస్లింల 4 శాతం రిజర్వేషన్ కాపాడతాం

(మొదటిపేజీ తరువాయి..)

క్వార్టర్ రూ.60 నుంచి రూ.200కి అమ్ముతున్నారు. అంటే రూ.140 ఎవరి జేబులోకి వెళుతుంది. సైకో జగన్ రెడ్డి తాడేపల్లి ప్యాలస్ కి పోతుంది. నాశిరకం మద్యం అమ్ముతున్నారు. తమిళనాడు, తెలంగాణలో నాణ్య మైన మద్యం ఇక్కడ దొరకడం లేదు. అంతా జే బ్రాండ్లు వచ్చేశాయి. ఇచ్చిన హామీలన్ని నెరవేర్చానని జగన్ చెబుతున్నారు. మద్యపాన నిషేదం చేశాకో ఓటు అడుగుతానన్నాడు? చేశాడా? మేనిఫెస్టోలో కూడా పెట్టారు. ఎన్నికల్లో ఓటు అడిగే హక్కు లేదు.

వారంలో సీపీఎస్ రద్దు చేస్తానన్నాడు. పీఆర్సీ, ఇంటిరీయమ్ రిలీఫ్ ఇస్తానన్నాడు చేశాడా? జాబ్ క్యాలెండర్, డీఎస్సీ పెట్టాడా? ఉద్యోగాలు వచ్చాయా? జాబు రావాలంటే బాబు రావాలి. గంజాయి ఉండాలంటే జగన్ ఉండాలి. రాష్ట్రాన్ని గంజాయి మయం చేసిన దుర్మార్గుడు జగన్. జర్నలిస్టులు, ఉద్యోగస్థులకు ఇళ్లు కట్టిస్తానన్నాడు కట్టించాడా? ఎస్సీ, బీసీ, ఎస్టీ, మైనార్టిలకు పనుల్లో 50 శాతం రిజర్వేషన్ అన్నాడు ఇచ్చాడా? 2019 ఎన్నికలకు ముందు ముద్దులు పెట్టి వరాలు ఇచ్చాడు అధికారంలోకి వచ్చాక బాధుడే బాదుడు, గుద్దుడే గుద్దుడు.

## భూమి మీది బొమ్మ జగన్ దా?

పట్టాదారు పాస్ పుస్తకంపైన ఏ నాడైనా ఏ ముఖ్యమంత్రి అయినా బొమ్మలు వేసుకున్నామా? కాని జగన్ మాత్రం పట్టాదారు పాస్ పుస్తకంపై బొమ్మ వేసుకుంటున్నాడు. పత్రాలు ప్రజలవి బొమ్మలు జగన్ వా? ఆస్తి నాదా జగన్ దా అని వైసీపీ నాయకులను ప్రశ్నించాలి. జగన్ లాండ్ గ్రాబియింగ్ యాక్ట్ తీసుకువస్తున్నారు. ఇది వస్తే మీ భూమి మీది కాదు. అన్ని కంప్యూటర్ ఉంటాయి. ఒరిజినల్ కాపీలు తన దగ్గర ఉంచుకొని డూప్లికేట్లు ప్రజలకు ఇస్తారంటా అవి ఇస్తే తగలబెట్టండి మేం అధికారంలోకి వచ్చాక వాటన్నింటిని వెనక్కి ఇప్పిస్తాం.



## అవినాష్ రెడ్డి పిల్లాడైతే బడికి పంపాలి గాని పార్లమెంట్‌కి ఎందుకు?

హూ కిల్డ్ బాబాయ్. ఎవరు చంపారో ప్రజలందరికి తెలుసు. పక్కనే నిందితుడిని పెట్టుకొని పాపం పిల్లవాడు అని జగన్ అంటున్నారు. పిల్లవాడు అయితే పలకా, బలపం ఇచ్చి బడికి పంపాలి గాని పార్లమెంట్ కి పంపిస్తారా? మళ్లీ జగన్ వస్తే మీ ఊరికి గొడ్డలి వస్తుంది. ఒంటిమిట్టలో చేనేత కార్మికుడి భూమి రికార్డులు మార్చేస్తే ఎవ్వరూ సమాధానం చెప్పకపోవడంతో ఏం చేయలేక కుటుంబం ఆత్మహత్య చేసుకుంది. జగన్ రాజకీయాల్లో ఉంటే ప్రజల ప్రాణాలకు భద్రత లేదు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన వ్యక్తి సైకో జగన్.

## పీఎం బటన్ నొక్కినా ఏనాడు జగన్ లా ప్రచారం చేసుకోలేదు

ఎన్నికల ప్రజా మేనిఫెస్టో తెచ్చాం. సకల జనులకు న్యాయంతో గలగలలాడుతుంది. జగన్ మేనిఫెస్టో వెలవెలబోతుంది. దమ్మున్న మేనిఫెస్టో మనది. ఏమీ లేకుండా ఎత్తిపోయిన మేనిఫెస్టో సైకో జగన్ ది. సంపద సృష్టించడం తెలియాలి. ఆదాయం తెచ్చి ప్రజలకు పంచాలి. కానిజగన్ మాత్రం బటన్ నొక్కాలి అంటున్నారు. ఆ మాత్రం బటన్ నొక్కేందుకు జగన్ రెడ్డి కావాలా? ముఖ్యమంత్రి అయితే పేదల జీవన ప్రమాణాలు పెంచాలి, పిల్లలను బాగా చదవించాలి, ప్రాజెక్టులు కట్టించాలి. ప్రధాన మంత్రి కూడా బటన్ నొక్కుతూనే ఉంటూరు కాని ఆయన ఎక్కడా చెప్పలేదు.

## ఆరోగ్య శ్రీకి బకాయిలు పెట్టడంతో ఆసుపత్రులు పేషెంట్లని చూడని పరిస్థితి

ప్రతి ఒక్కరికి పింఛన్ తెచ్చాం. మైనారిటీ, బీసీ, ఎస్సీ, ఎస్టీలకు 50 ఏళ్లకు పింఛన్ ఇస్తాం. రూ.200 పింఛన్ చేసింది టిడిపి. ఇప్పుడు రూ.3వేల నుంచి రూ.4వేలు చేస్తున్నాం. కాని 2028కి రూ.250, 2029కి రూ.250 పెంచుతానని జగన్ అంటున్నారు. ఏప్రిల్ నుంచే రూ.4వేల పింఛన్ మొదటి తారీఖునే ఇంటి దగ్గరే ఇస్తాం. దివ్యాంగులకు రూ.6వేల పింఛన్ ఇస్తాం. కాళ్లు, చేతులు లేకుండా అవస్థలు పడుతున్న వారికి రూ.15వేలు పింఛన్. సామాజిక న్యాయానికి పెద్ద పీట వేస్తాం.

చంద్రన్న బీమాతో చనిపోతే రూ.5 లక్షలు, ప్రమాదశాత్తు చనిపోతే రూ.10 లక్షలు ఇస్తాం. మట్టి ఖర్చులకు డబ్బులు ఇస్తాం. ఆరోగ్య శ్రీ డబ్బులు రాని పరిస్థితి. రూ.1500 కోట్లు డబ్బులు కట్టకపోవడంతో పేషెంట్లు చూడమని ఆసుపత్రులు పడకేశాయి. ఆరోగ్య బీమా కింద రూ.25 లక్షలు ఇచ్చే బాధ్యత మాది. మండల హెడ్ క్వార్టర్ లో జనరిక్ మెడికల్ షాపులు పెట్టి తక్కువ ధరలకు ఇస్తాం. బీపీ, షుగర్ పేషెంట్లకు మందులు ఇంటికి ఉచితంగా పంపిస్తాం.

## కడప హజ్ హౌస్‌కి 10 శాతం పనులు పూర్తి చేయలేదు

తెలుగు దేశం పార్టీ హయాంలో ఎప్పుడైనా ముస్లింలకు అన్యాయం జరిగిందా? మిథున్ రెడ్డి ఎంపీగా ఉండి సీఏఏ, ఎన్ఆర్సీలకు మద్దతు తెలిపారు. ఎన్డీఏ తెలుగుదేశం భాగస్వామ్యంలో 1995 ఉర్దూ



విశ్వవిద్యాలయం, హజ్ హౌస్ కట్టాం. విభాజిత రాష్ట్రంలో కడపలో హజ్ హౌస్ లు 90 శాతం పూర్తి చేస్తే జగన్ మిగిలిన 10 శాతం పనులు పూర్తి చేయలేదు. హజ్ యాత్రికులకు రూ. లక్ష సాయం అందిస్తాం. దుల్హన్, రంజాన్ తోఫా, విదేశీ విద్యను జగన్ రెడ్డి ఎందుకు తీసేశారు?

మౌజన్, ఇమామ్ లకు గౌరవ వేతనం ఇచ్చాం, షాదీఖానాలు, మసీదులను నిర్మించి, మరమ్మత్తులకు నిధులు ఇస్తాం. నూరుభాషా కార్పొరేషన్ ద్వారా రూ.100 కోట్లు ఇస్తాం, మైనారిటీ కార్పొరేషన్ ద్వారా రూ.5 లక్షలకు వడ్డీ లేని రుణాలు ఇప్పిస్తాం. ఇమామ్, మౌజన్ లకు రూ.10వేలు, రూ.5వేల గౌరవ వేతనం ఇస్తాం. 4 శాతం రిజర్వేషన్ కోసం సుప్రీంకోర్టులో పోరాడి కాపాడతాం. మేం మసీదులు కట్టిచ్చాం. కాని జగన్ పట్టించుకోలేదు. అబ్దుల్ కలాం రాష్ట్రపతి కావడానికి కృషి చేస్తే కాని జగన్ అబ్దుల్ సలాం కుటుంబం ఆత్మహత్య చేసుకునేలా చేశారు. ముస్లింలకు రక్షణ లేదు. ఎవరి ఆస్థికి రక్షణ లేదు. మైదకూరులో ముస్లిం భూమిని ఆక్రమిస్తే ఎవరూ పట్టించుకోలేదు.మళ్లీ దుల్హన్, విదేశ విద్య, రంజాన్ తోఫా ఇస్తాం.

## డ్రైవర్ల కోసం సాధికార సంస్థ

బీసీ డిక్లరేషన్ ఇచ్చాం. రూ.1.50 లక్ష కోట్లు ఐదేళ్లలో పెట్టి బీసీల రుణం తీర్చుకుంటాం. నాయిబ్రాహ్మణులకు 200 యూనిట్ల కరెంట్ ఉచితంగా ఇస్తాం. చేనేత కార్మికులకు మరమగ్గాలకు 500 యూనిట్లు, హ్యాండ్ లూమ్స్ కి 200యూనిట్లు కరెంట్ ఉచితంగా ఇస్తాం. కాపు సంక్షేమానికి రూ.15వేల కోట్లు ఖర్చు పెడతాం. రాయలసీమలో ఒక్క బలిజ కూడా సీట్లు ఇవ్వని వ్యక్తి జగన్. బీసీలకు సీట్లు ఇవ్వన్ని పార్టీ వైసీపీ. టిడిపి అందరికి సీట్లు ఇచ్చి సామాజిక న్యాయం చేశాం. డ్రైవర్ల కోసం సాధికర సంస్థ పట్టి ఆదుకుంటాం.

బాడ్జి ఉన్న ఆటో, ట్యాక్స్, హెవీ లైసెన్స్ ఉన్న డ్రైవర్స్ కి ఏడాదికి రూ.15వేలు ఇస్తాం. ఆటో కొనాలంటే రూ.4 లక్షల వరకు 4 శాతం వడ్డీకి ఇప్పిస్తాం. డ్వాక్రా సంఘాలకు రూ.10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు ఇస్తాం. ఆడబిడ్డలకు నెలకు రూ.1,500 ఇస్తాం. అంటే ఐదేళ్లల్లో రూ.90వేలు ఇస్తాం. తల్లికి వందనం పేరుతో ఎంత మంది పిల్లలుంటే ఒక్కొక్కరికి రూ.15,000 ఇస్తాం. ఉచితంగా గ్యాస్ సిలెండర్లు, ఆర్టీసీ బస్సుల్లో ఆడబిడ్డలకు ఉచిత ప్రయాణం కల్పిస్తాం. రోడ్లన్ని బాగు చేసే బాధ్యత నాది. విద్యుత్ ఛార్జీలు నియంత్రిస్తాం. చెత్తపన్ను రద్దు చేస్తాం. విషపూరిత బ్రాండ్లన్ని రద్దు చేస్తాం.

## రాయచోటిని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం

ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి భూగర్బ డ్రైనేజి పేరుతో కోట్లు కొట్టేశారు. ముబారక్ నగర్, భారత్ పెట్రోల్ బంక్, చిత్తూరు రింగ్ రోడ్ లో లాండ్ కబ్జా, రూ.200 కోట్లు కొట్టేశారు. వీళ్ల ఆటలు సాగనివ్వం. రాయచోటి జిల్లాగా ఉండి హెడ్ క్వార్టర్ గా ఇదే ఉంటుంది. వెల్లిగల్లలో శ్రీనివాస పురం జరికోన రిజర్వాయర్లు పూర్తి చేస్తాం. 10 శాతం పనులు చేయలేని దద్దమ్మలు వైసీపీ నాయకులు. రాయచోటిలో ఇంటింటికి మంచి నీరు ఇస్తాం. మైనారిటీ జూనియర్ కాలేజీ ఇస్తాం. మైనారిటీల కోసం పాలిటెక్నిక్ కాలేజీ పెడతాం. మైనారిటీ కోసం ప్రసూతి కేంద్రం ఏర్పాటు చేస్తాం. రాయచోటికి పరిశ్రమలు తెస్తాం, వ్యవసాయం అభివృద్ధి చేస్తాం. సంపద పెంచి ఆదాయం పెంచి బాధ్యత మాది. గెలుపు మనదే, విజయం మనదే, భవిష్యత్ మనదే.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 03, మే 2024

## ఇసుక దందాలో
# జగన్ రెడ్డికి 50 వేల కోట్లు

- జగన్ రెడ్డి అండదండలతో వేల కోట్ల దోపిడీ
- జగన్ రెడ్డి పాలనలో అడ్డు అదుపు లేకుండా అక్రమ ఇసుక దందా
- అధికారులతో మ్యానేజ్ చేసిన జగన్ రెడ్డి
- అక్రమ ఇసుక తవ్వకాలను ఆపాలంటూ సుప్రీంకోర్టు ఆదేశం
- మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణ



**మంగళగిరి,మహానాడు:**
జగన్ రెడ్డి పాలనలో ఇసుక దందాకు అడ్డు అదుపు లేకుండా పోయిందని... ఇసుక దోపిడీలో జగన్ రెడ్డి వేల కోట్లు దండుకున్నాడని మాజీ ఎంపి కొనకళ్ల నారాయణ విమర్శించారు. సుప్రీం కోర్టు తీర్పు జగన్ రెడ్డికి చెంపపెట్టు అన్నారు.

మంగళగిరి టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్, పొల్యూషన్ బోర్డు ట్రిబునల్ అనుమతి లేకుండా అనఫిషియల్ గా 110 మైన్స్‌లు, అక్రమంగా 500 మైన్స్‌లో ఇసుక తవ్వకాల దందాకు తెరలేపి వైసీపీ నేతలు వేల కోట్లు దండుకున్నారు. ఈ ఇసుక దోపిడీపై నేషనల్ గ్రీన్ ట్రిబునల్ కు నరేంద్ర కుమార్ కు ఫిర్యాదు చేయగా జేపీ వెంచర్ సుప్రిం కోర్టుకు వెళ్లడంతో గుట్టు రట్టు అయ్యింది. జేపీ వెంచర్స్ టైం అయిపోయినా తవ్వేసి దోచుకున్నారు.

అనుమతులు లేకుండా తవ్వకాలు చేస్తున్న రీచ్‌లను మూసి వేయాలని సుప్రీం ఆదేశించింది. అనుమతులు ఉన్న రీచ్ లలో సీసీ కెమెరాలు పెట్టాలని ఆదేశించింది. ఇప్పటివరకు అధికారులతో మ్యనేజ్ చేసిన జగన్ రెడ్డి నెత్తిపై బండపడినట్లు అయ్యింది.

కూటమి అధికారంలోకి రాగానే ఇసుక దందాపై ఎంక్వైరీ వేసి తిన్నదంతా కక్కిస్తాం. ఇసుక ధర మూడు రెట్లు పెంచారు. వెయ్యి ఉన్న ట్రాక్టర్ ఇసుక ధర రూ. 3000 లకు చేరింది. ఇసుక అక్రమ తవ్వకాలతో అన్నమయ్య డ్యామ్ కొట్టుకు పోయింది. ఆ ఘటనలో 40 మంది చనిపోయారు. వారి చావులకు కారణం జగన్ రెడ్డే. అక్రమ ఇసుక దందాలో జగన్ రెడ్డికి 50 వేల కోట్ల వాట దక్కింది.

ఇసుక దోపిడీ డబ్బులతో ఓట్లను కొని అధికారంలోకి రావాలనుకుంటున్నారు. అక్రమ డబ్బులను ప్రజలు తీసుకోరు. జగన్ రెడ్డి మూల్యం చెల్లించుకోక తప్పదు. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే ఇసుక దందాకు సహకరించిన అధికారులు, జే గ్యాంగ్ జైలుకు పోవడం ఖాయం అని కొనకళ్ల తెలియజేశారు.




# అరాచకాంధ్రపై ఆవేదనకు నిలువుటద్దం

- ఆంధ్రులారా కళ్లు తెరవాల్సిన సమయమిది
- టీడీపీ పాటలు, వీడియోలు విడుదల చేసిన టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు టిడి జనార్దన్

**మంగళగిరి,మహానాడు:**
గురువారం ఎన్‌టిఆర్ భవన్‌లో ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న ఎన్నికల కోసం నాలుగు వీడియో పాటలను, రెండు షార్ట్ ఫిలిమ్‌లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పొలిట్‌బ్యూరో సభ్యులు టి.డి. జనార్ధన్ పాల్గొన్నారు. గుమ్మడి గోపాల కృష్ణ రచించి, పాడిన "ఆంధ్రా మాత అల్లాడి పోతోంది ఈ దారుణ, మారణ దౌర్జన్యాలకు మౌనంగా రోధిస్తున్నది" అనే పాటను, చైతన్య ప్రసాద్ రచించిన, రమేష్ కొల్లి రూపొందించిన "తెలుగువీర పిడికిలెత్తి రా రా రా.. మన ఆంధ్రజాతి పౌరుశాగ్ని నీవేరా"...అనే పాటను, గుమ్మడి గోపాల కృష్ణ రచించి, గానం చేసిన మరొక పాట "మేమంతా సిద్ధం.. ఓటు నీకు గుద్దం.. జగన్‌న్ను గద్దె దింపేద్దాం.. చంద్రబాబును సీఎం చేద్దాం".. అనే పాటను, సుద్దాల అశోక్ తేజ రచించి, ధనుంజయ పాడిన "పిలు పిలు చంద్రబాబుని.. తెలుగు జాతి మేలు కోరే ఒకే ఒక్క నేతని".. అనే పాటను ఆవిష్కరించారు.

ఉషారాణి రూపొందించిన రెండు షార్ట్ ఫిలిమ్‌లను ఆవిష్కరించారు. ధర్మచక్రం పేరుతో రెండు పాటలనూ విడుదల చేశారు. ధర్మ చక్రం పేరుతో "ఓ మహాపురుషుడా",.. "నీ చేతిలో బటన్ నొక్కుడు".. రెండు పాటలను విడుదల చేశారు.

ఈ సందర్భంగా టి.డి. జనార్ధన్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్‌లో ఈ రోజు ఉన్న పరిస్థితులు రాష్ట్రం 20 ఏళ్లు వెనక్కి వెళ్లిపోవడం, ప్రజల ధన, మాన, ప్రాణాలకు రక్షణ లేకుండా పోయింది. వీటిపై చలించి సామాజిక స్పృహ ఉన్న వారు ఉషారాణి, రమేష్, కొడాలి వెంకటేశ్వర్ రావు, గుమ్మడి గోపాల కృష్ణ వంటి వారు కలిసి వీటిని రూపొందించారు. వారికి ధన్యవాదాలను తెలియజేస్తున్నాను.

గుమ్మడి గోపాల కృష్ణ మాట్లాడుతూ... గతంలో విడుదల చేసిన పాటలు ప్రజాదరణ పొందాయి. ల్యాండ్ టైటిల్ అనే భయంకర చట్టం ప్రతి వాడిని నిద్రపోనీయని పరిస్థితిని తీసుకొస్తున్నది. ఈ నేపథ్యంలో ప్రజల మనోభావాలు ఎలా ఉన్నాయో స్పందించి, చంద్రబాబు గారి కోసం ముందుకొచ్చి చేస్తున్నాం. ఈ పాటలను ప్రజల వద్దకు చేర్చి చంద్రబాబు గారిని మరల ముఖ్యమంత్రిని చేసే ఉద్యమంలో మీరందరి సహకారం కావాలని హృదయపూర్వకంగా కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో కొడాలి వెంకటేశ్వరరావు, ఉషారాణి, రమణ, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# జగన్ రెడ్డి పాలనలో ఉద్యోగులకు గౌరవం లేదు

- 7,500 కోట్ల డీఏకు అతీగతీ లేదు
- ప్రభుత్వం కట్టాల్సిన సీపీఎస్ కట్టడం లేదు
- జగన్ రెడ్డి చర్యలతో ఉద్యోగులకు అన్నీ ఇబ్బందులే
- జగన్ ప్రభుత్వంపై ఆగ్రహంతో ఉద్యోగులు
- కూపన్‌లు, గిఫ్ట్‌లు ఇచ్చి ఉద్యోగులను మరోసారి ప్రలోభ పెడుతున్న వైసీపీ
- ఉద్యోగుల ఓట్ల కోసం కుయుక్తులు మొదలు పెట్టిన జగన్ రెడ్డి
- టీడీపీ ఎమ్మెల్సీ అశోక్ బాబు



**మంగళగిరి,మహానాడు:**
గడిచిన ఐదేళ్లు ఉద్యోగులను ఏడిపించి నేడు మళ్లీ ఉద్యోగులకు గిఫ్ట్ లు, కూపన్ లు ఇచ్చి ఉద్యోగుల ఓట్లను కొట్టేయడానికి జగన్ రెడ్డి ప్రలోభాలకు తెరలేపాడని.. కొత్త కుయుక్తులు పన్నుతున్నాడని టీడీపీ ఎమ్మెల్సీ అశోక్ బాబు అన్నారు. మంగళగిరి టీడీపీ ప్రధాన కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు.

చారిత్రాత్మకమైన అంశాలతో దేశంలో ఎన్నికలు జరుగుతున్నాయి. టీడీపీ పోరాటాలతో ఎన్నికల కమిషన్ నిర్ణయంతో పోస్టల్ బ్యాలెట్ ఖచ్చితం అయ్యింది. పోస్టల్ బ్యాలెట్ ఉపయోగించుకునే విధానం సులువు అయ్యింది. ఏపీలో యువత పెద్ద ఎత్తున ఓట్లను నమోదు చేసుకున్నారు.

2024లో దాదాపు 10 లక్షల కొత్త ఓట్లు నమోదు అయ్యాయి. ఇంటి నుండి కదల్లేని స్థితిలో ఉన్న ఓటర్ల కోసం మ్యానువల్ బ్యాలెట్ పేపర్ సదుపాయం కల్పించడం జరిగింది. 85 సంవత్సరాలు దాటిన వారికి పోలింగ్ బూత్ వద్ద ప్రత్యేక సదుపాయాలు ఏర్పాటు చేశారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్లలో ఉద్యోగుల ఓట్లు కీలకం కానున్నాయి.

గతంలో 2 నుండి 3 లక్షలలోపు పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఉండేవి. గత ఎన్నికల్లో 59 వేల పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఇన్వాలిడ్ అయ్యాయి. ఇన్వాలిడ్ ఓట్లపై ఎన్నికల అధికారులు కూడా ఆశ్చర్యపోయారు. 2024లో రికార్డ్ బ్రేక్ అయ్యేలా దాదాపుగా 4,54,686 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు నమోదు అయ్యాయి. గతంలో బ్యాలెట్ పేపర్లు బయటకు ఇవ్వడంతో అది మిస్ యూజ్ అయ్యేది.

ఈ సారి ఆ అవకాశం లేదు. మే 13 కంటే ముందే ఓటు హక్కు వినియోగంచుకునేలా ఎలక్షన్ కమిషన్ చర్యలు చేపట్టింది. ఎలక్షన్ కమిషన్ చర్యలతో పోస్టల్ బ్యాలెట్ ఓట్లు పెరగడం హర్షణీయం. ప్రైవేట్ వ్యక్తులు ఎన్నికల విధుల్లోకి తీసుకుంటున్న ఎలక్షన్ కమిషన్ వారు ఓటు వినియోగించుకునేందు పోస్టల్ బ్యాలెట్ సమయం పెంచే దిశగా ఎలక్షన్ కమిషన్ పని చేస్తుంది.

వైసీపీ రివర్స్ పీఆర్సీతో ఉద్యోగస్తులు తీవ్రంగా నష్ట పోయారు. 7,500 కోట్ల డీఏకు అతిగతి లేదు. ప్రభుత్వం కట్టాల్సిన సీపీఎస్ కట్టడంలేదు. వైసీపీ పాలనలో ఉద్యోగులకు గౌరవం లేకుండా పోయింది. లిక్కర్ షాపుల వద్ద, బాత్రూమ్ వద్ద ఉద్యోగులను నిలబెట్టి అవమానించారు. పోస్టల్ బ్యాలెట్ ను ఉపయోగించుకుని ఉద్యోగులను అవమానించిన వైసీపీకి బుద్ధి చెప్పాలి. గిఫ్ట్ లు ఇచ్చి ఉద్యోగులను వైసీపీ మరోసారి మోసం చేయాలని చూస్తుంది. వైసీపీ మోసాలకు వలలో ఉద్యోగులు పడకండి.

ఉద్యోగస్తులు తమ సమస్యలపై ధర్నా చేస్తుంటే ఉద్యోగ సంఘాలను పిలిచి వైసీపీ బెదిరించింది. టీడీపీ పాలనలో ఎప్పుడు కూడా ఉద్యోగస్తులను బెదిరించలేదు. ఉద్యోగులు విధులను సక్రమంగా చేయమని చెప్పింది. ఉద్యోగులను గౌరవించింది. వైసీపీలో పడ్డ కష్టాలు, నష్టాలు తీరాలంటే పోస్టల్ బ్యాలెట్ ఓట్లను టీడీపీకి వేసి గెలిపించాలి.

టీడీపీ పాలనలోనే ఉద్యోగస్తులకు మేలు జరిగింది. గౌరవం దక్కింది. నేడు టీడీపీ అందరి సంక్షేమం కోసం పాటు పడుతుంది. అందరికి ఆరోగ్యం కోసం ప్రత్యేక చొరవ తీసుకుని, యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్ ను తీసుకు వచ్చింది. నిధులు ఇవ్వకపోవడంతో , వైసీపీ పాలనలో ఉద్యోగులకు సరైన వైద్యం కూడా అందలేదు. కూటమి తీసుకు వచ్చిన స్కీమ్ తో ఉద్యోగులకు కూడా బెన్ఫిట్ ఉంటుంది.

రాష్ట్రంలో ఐదు లక్షల పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఉన్నాయి. పోస్టల్ బ్యాలెట్ ఓట్లను ఉద్యోగులు సద్వినియోగం చేసుకుని జగన్ రెడ్డికి బుద్ధి చెప్పాలి. కూటమి అధికారంలోకి వస్తే ఉద్యోగులకు అన్ని రకాలుగా మేలు జరుగుతుంది. వైసీపీ పాలనలో ఉద్యోగస్తుల్లో ఏ వర్గానికి మేలు జరగలేదు. ఉద్యోగులను మోసగించిన జగన్ ను ఇంటికి పంపాలి.



చీపురుపల్లి నియోజకవర్గంలో బాలయ్య గర్జన

# మీరిక మారరా?

- జగన్ రెడ్డి నిర్వాకం వలన పోలీసుల ప్రతిష్ఠ పాతాళానికి
- విశాఖలో పోలీసు వాహనంలో జగన్ రెడ్డి అవినీతి సొమ్మును ఓటర్లకు పంచడానికి రవాణా చేస్తున్న పోలీసు అధికారులను గుర్తించి సస్పెండ్ చేయాలి
- సాక్షి పత్రికలో అవాస్తావాలతో కూడిన ఆర్టికల్స్‌ను పెయిడ్ ఆర్టికల్స్‌గా పరిగణించి సంబంధిత వైసీపీ అభ్యర్ధి ఎన్నికల ఖర్చులో జమ చేయాలి
- 90% పెన్షన్ పంపిణీ అయిందని సీఎస్ జవహర్‌రెడ్డి అవాస్తవాలు చెబుతున్నారు. ఎంతశాతం పెన్షన్ దారులుకు చేరిందో చెప్పాలి
- తెలంగాణాలో మాదిరిగా మన రాష్ట్రంలో కూడా పోలింగ్ సమయాన్ని సాయత్రం 6 గం వరకు పెంచాలి
- తెదేపా సీనియర్ నేత వర్ల రామయ్య

**విజయవాడ,మహానాడు:**
రాష్ట్రంలో పోలీసులు దిగజారి వ్యవహరిస్తున్నారని, విశాఖలో పోలీసు వాహనంలోనే ఓటర్లకు పంచిపెట్టడానికి డబ్బులు సరఫరా చేశారని ఎన్నికల కమిషన్‌కు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య ఫిర్యాదు చేశారు. వాటితో పాటు సాక్షి పత్రికలో ప్రచురిస్తున్న అవాస్తవ ఆర్టికల్స్‌పై, పెన్షన్ వ్యవహారంలో జగన్ రెడ్డి చేసిన కుట్రలపై కూడా ఎన్నికల సంఘానికి వర్ల రామయ్య ఫిర్యాదు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో మాదరిగానే మన రాష్ట్రంలో కూడా పోలింగ్ సమయాన్ని ఒక గంట పెంచాలని ఎన్నికల ప్రధానాధికారిని కోరిన వర్ల. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వర్ల రామయ్య పాల్గొన్నారు.

"మీరు మారరా!" అని రాష్ట్ర పోలీసులను ప్రశ్నించిన వర్ల....

"రాష్ట్రంలోని కొన్నిచోట్ల పోలీసులు దిగజారి ప్రవర్తిస్తున్నారు. మన దేశంలోనే కాకుండా ఇతర దేశాల్లో కూడా మన రాష్ట్ర పోలీసులకు మంచి పేరు ఉండేది. కానీ నేడు జగన్ రెడ్డి నిర్వాకం వల్ల పోలీసులకు ఉండే మంచి పేరు పాతాళానికి పడిపోయింది. విశాఖపట్నంలో పోలీసుల వాహనంలో డబ్బులు చేరవేసి రాత్రి పూట కరెంటు నిలిపేసి డబ్బులు పంపిణీ చేశారు. ఓటర్లను ప్రభావితం చేసేందుకు డబ్బులు పంపిణీ చేయాల్సిన కర్మ నేడు పోలీసులకు పట్టింది. ఇటువంటి అటువంటి వార్తలు వచ్చినందుకు సంతోషిస్తున్నారు. ఆత్మను చంపుకొని ఇటువంటి పనులు చేసిన అధికారులను గుర్తించి శిక్షించాలని ఈసీని కోరాం. లేదా ఇటువంటి పనులు మా వాళ్ళ



దిగజారుడు పనులు చేస్తున్న అధికారి ఎంతటి దుర్మార్గానికైనా పాల్పడగలడు.

ప్రజా రక్షణకు, శాంతిభద్రతలు కాపాడడానికి ఉపయోగించవలసిన పోలీసు వాహనాన్ని, జగన్ రెడ్డి అవినీతి సొమ్మును ప్రజలకు పంచేందుకు కాదు. పోలీసు ఎందుకింత దిగజారి వ్యవహరిస్తున్నారో డీజీపీ సమాధానం చెప్పాలి. ఇటువంటి వార్త పత్రికల్లో వస్తే వివరణ ఇవ్వండని , సంబంధిత తప్పు చేసిన అధికారికి నోటీసులు పంపించేవారు. కానీ నేడు చేయలేదని పోలీసు కమిషనర్ చెప్పాలి"అని వర్ల డిమాండ్ చేశారు.

### అవినీతి పత్రిక సాక్షిలో అర్టికల్స్‌ను ' ఎయిడ్ ఆర్టికల్స్‌గా పరిగణించాలి....

"సాక్షి పత్రికకు నాకు ఎటువంటి సంబంధం లేదని ప్రజల చెవిలో జగన్ రెడ్డి పూలు పెడుతుంటాడు. కానీ ఆ పత్రికలో అన్ని అవాస్తవాలతో కూడిన బుద్ధి లేని పిచ్చి రాతలు రాస్తుంటారు. వైసీపీకి మేలు జరగేందుకు రాసే వార్తలను మాత్రమే సాక్షిలో ప్రచురిస్తుంటారు. ఇటువంటి ఆర్టికల్స్ అన్నింటినీ పెయిడ్ ఆర్టికల్స్‌గా ఎన్నికల కమిషన్ పరిగణించాలి. ఇటువంటి వార్త ప్రచురించడానికి సాధారణంగా సాక్షి పత్రిక ఎంత తీసుకుంటుందో అంత ఫీజును ఆర్టికల్‌కు సంబంధించిన వైసీపీ అభ్యర్థి ఎన్నికల ఖర్చులో జమ చేయాలి" అని డిమాండ్ చేశారు.

### వృద్ధుల ఉసురు పోసుకుంటున్న సీఎం జగన్ రెడ్డి, సీఎస్ జవహర్‌రెడ్డి....

"90% పెన్షన్ పంపిణీ చేశామని సీఎస్ జవహర్‌రెడ్డి శుద్ధ అబద్ధాలాడుతున్నారు. డబ్బులు బ్యాంకుల ద్వారా పెన్షన్ పంపిణీ చేస్తున్నామని బట్టన్ నొక్కారు. కానీ బ్యాంకు వద్దకు వృద్ధులు వెళ్ళి పెన్షన్ డబ్బును ఎంతమంది తీసుకున్నారో లెక్క లేదు. కానీ పాడేరు లాంటి కొన్ని చోట్ల బ్యాంకులు ఎక్కడ ఉన్నాయో కూడా వృద్ధులకు తెలియదు. కొంతమంది పెన్షన్ దారుల బ్యాంకు అకౌంట్‌లు ఫ్రీజ్ అయి ఉన్నాయి.

అటువంటి అకౌంట్‌లో జమ చేసిన పెన్షన్ డబ్బులు తిరిగి ప్రభుత్వానికే వస్తాయి. జగన్ రెడ్డి సేవలో తరించాలనే సీఎస్ ఆలోచనకు ఎంతోమంది వృద్ధులు కడుపు కోతకు గురవుతున్నారు. అందుకే బ్యాంకుల్లో ఉండే ఫెసిలిటేటర్స్‌లను పిలిపించి వారి ద్వారా అయినా పెన్షన్ పంపిణీ చేయించాలని సీఎస్‌ను మేము ముందే కోరాం. కానీ సీఎస్ జవహర్‌రెడ్డి మాత్రం వృద్ధులపై కక్ష గట్టి ఎంతమంది వృద్ధుల చస్తే అంత జగన్ రెడ్డికి మేలు కలుగుతుంది ఈ దుర్మార్గానికి పాల్పడ్డాడు. జగన్ రెడ్డి వృద్ధుల ఉసురు పోసుకుంటున్నారు. జగన్ రెడ్డి చేస్తున్న దుర్మార్గాన్ని తెలుగుదేశం పార్టీపై మోపుతున్నారు. వీరు చేస్తున్న దుర్మార్గాలపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశాం" అని తెలిపారు.

ఎన్నికల కమిషన్‌ను కలిసిన వారిలో వర్ల రామయ్యతో పాటు శాసనమండలి సభ్యులు పరుచూరి అశోక్ బాబు, తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షులు మర్రెడ్డి రాజశేఖర్ రెడ్డి, తెదెపా ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోడూరి అఖిల్, గుంటూరు మిర్చి యార్డ్ మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు, తెలుగు యువత అధికార ప్రతినిధి బండారు వంశీకృష్ణ తదితరులు ఉన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

4

డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 03, మే 2024

## అమెరికాలో ఫోన్ ట్యాపింగ్ నిందితుడు ప్రభాకర్‌రావు

**ఆయనను తీసుకురాకుండా కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కు**

**వస్తే కేసీఆర్, కేటీఆర్ దోషులుగా మారతారని భయం**

**కేసును సీబీఐ, ఎన్ఐఏకు అప్పగిస్తే ఆధారాలు ఇస్తా**

**ఇప్పటికీ ట్యాపింగ్ జరుగుతోందన్న అనుమానాలున్నాయి**

**కరీంనగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు**

హైదరాబాద్, మహానాడు:

ఫోన్ ట్యాపింగ్‌పై కరీంనగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ ప్రధాన నిందితుడు ప్రభాకర్‌రావు అమెరికాలోని అశోక్‌రావు కూతురు ఇంట్లోనే ఉంటున్నాడు. ఆమెరికా, దుబాయ్ వెళ్లొస్తున్నాడు... మరో 10 ఏళ్ల పాటు వీసా ఉంది. ప్రభాకర్‌రావు ఇండియాకు తిరిగొచ్చేలా చర్య లెందుకు తీసుకోవడం లేదు. అమెరికా నుంచి తిరిగి రావొద్దనే బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు కోరు కుంటున్నారు. ప్రభాకర్‌రావు వస్తే సిరిసిల్లలో కేటీఆర్ కనుసన్నల్లో జరిగిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారమంతా వెలుగులోకి వస్తుంది. కేసీఆర్, కేటీఆర్ సహా బాధ్యులంతా దోషులుగా మారతారని తెలిసి కూడా ఎందుకు ఆయనను తీసు కురావడం లేదు? కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు కుమ్మక్కయ్యాయి కాబట్టే ఈ కేసును నీరుగారుస్తున్నారు. రెండు పార్టీలు ఒక్కటై కరీంనగర్‌లో నన్ను ఓడిరచేందుకు కుట్ర చేస్తున్నారు. తక్షణమే ఈ అంశంపై సమగ్ర విచారణ జరగాలి. ఈ కేసు వివరాలను ప్రజల ముందుంచాలని డిమాండ్ చేశారు.

దేశ భద్రతకు సంబంధించిన అంశమైనందుకు ప్రభు త్వానికి చిత్తశుద్ధి ఉంటే ఈ కేసును సీబీఐకి, అవసరమైతే ఎన్ఐఏకు కూడా అప్పగించాలని కోరారు. లేనిపక్షంలో ఫోన్ ట్యాపింగ్‌పై ప్రభుత్వం బీఆర్ఎస్‌తో కుమ్మక్కైందని తెలిపోతుం దని తెలిపారు.



సిగ్గులేని కేసీఆర్.. భార్యాభర్తలు మాట్లాడుకునే అంశాలను కూడా ట్యాప్ చేశారంటే ఎంతటి నీచుడో అర్థం చేసుకోవాలి. అలాంటి నేతకు కాంగ్రెస్ నేతలు వత్తాసు పలుకుతుందంటే ఏమనుకోవాలి అని ప్రశ్నించారు. ఇప్పటికీ ఫోన్ ట్యాపింగ్ జరుగుతోందనే అనుమానాలున్నాయి. అందుకే ఫేస్ ట్కెమ్, సిగ్నల్ యాప్‌ల ద్వారా మాట్లాడుకునే దుస్థితి వచ్చింది. సీబీఐ విచారణకు అంగీకరిస్తే నా దగ్గరున్న సమాచారమంతా అప్పగిస్తానని చెప్పారు. కరీంనగర్ కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో కూడా ఆ పార్టీ కార్యకర్తలకు తెలియకపోయినా టికెట్ ఇచ్చారంటే అర్థం చేసుకోవాలని కోరారు.

## లోకేష్ భరోసా... అంజిరెడ్డి తాత కులాసా

- గ్యాంగ్రీన్‌తో కాలు తీసేసే పరిస్థితిలో నారా లోకేష్ వైద్యం చేయించారు
- కోలుకున్నాక, జారిపడడంతో కాలు ఫ్రాక్చర్..మరోసారి లోకేష్ సాయం
- నారా లోకేష్‌కి కృతజ్ఞతలు తెలిపిన అంజిరెడ్డి తాత
- చంద్రబాబు ప్రమాణస్వీకారం చూడాలని ఉందని కోరిక వెలిబుచ్చిన అంజిరెడ్డి తాత
- తెలుగుదేశం పార్టీ కూటమి ఘనవిజయం తప్పదని అంజిరెడ్డి తాతకి చెప్పిన యువనేత
- మీకు ఏం కాదు, అండగా తెలుగుదేశం పార్టీ ఉందని ధైర్యం చెప్పిన లోకేష్

మంగళగిరి,మహానాడు:

మీసం మెలేసి తొడగొట్టిన అంజిరెడ్డి తాత గుర్తున్నాడా? ఏపీ వ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం వారిని నామినేషన్లు వేయకుండా వైకాపా అడ్డుకుంటున్న వేళ, పసుపు జెండా అండగా, నామినేషన్ వేస్తామంటూ 80 ఏళ్ల అంజిరెడ్డి తాత మీసం మెలేసి తొడగొట్టాడు.

తెలుగుదేశం పార్టీ తెలుగువారి ఆత్మగౌరవ పతాకానికి ప్రతీక అయితే, అంజిరెడ్డి తాత తెలుగుదేశం పసుపు సైన్యం ధైర్యానికి ప్రతీక. చిత్తూరు జిల్లాకి చెందిన అంజిరెడ్డి తాత వయస్సు 80 ఏళ్లు పైనే. ఇటీవల కాలంలో అనారోగ్య సమస్యలు చుట్టుముట్టాయి. కాలు ఇన్ఫెక్షన్ తీవ్రమైంది. గ్యాంగ్రిన్ కుడికాలు తీసేయాలి అన్నారు వైద్యులు. కుటుంబసభ్యులు నారా లోకేష్‌కి సమాచారం అందించారు. టిడిపి కార్యకర్తల సంక్షేమ విభాగానికి అంజిరెడ్డి తాత వైద్యం బాధ్యతలు అప్పగించారు లోకేష్. నెలరోజుల పాటు ఆస్పత్రిలో ఉండి కోలు కున్నారు. మొత్తం ఖర్చు, పర్యవేక్షణ లోకేష్ చూసుకున్నారు.



అంజిరెడ్డి తాత మామూలు అయ్యారు. ఈసారి కాలుజారి పడగా, ఇన్ఫెక్షన్ తగ్గిన కాలు ఫ్రాక్చర్ అయ్యింది. సమాచారం తెలుసుకున్న నారా లోకేష్ మరోసారి తన టీమ్‌తో వైద్య సాయం అందించారు. విరిగిన కాలుకి ప్లేటు వేశారు. ఆస్పత్రిలో 15 రోజులుండి వచ్చిన అంజిరెడ్డి తాత ప్రస్తుతం ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు.

తనకు వైద్యం చేయించిన లోకేష్ చిత్తూరు జిల్లా చంద్రగిరి నియోజకవర్గం తొండవాడలో ఉన్నారని తెలిసి కుటుంబంతో కలిసి వచ్చి కృతజ్ఞతలు తెలియజేశారు అంజిరెడ్డి తాత. లోకేష్‌ని చూసి ఆనందంతో ఉబ్బితబ్బిబయ్యారు. ఎందుకు తాతా ఇంత కష్టపడి వచ్చావు అంటే..నిన్ను చూద్దామని అంటూనే చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తుండడం చూడాలని కోరిక అని అంజిరెడ్డి తాత వెల్లడించారు.

ధైర్యంగా ఉండండి..నేనే కాదు, యావత్తు తెలుగుదేశం పార్టీ మిమ్మల్ని మరిచిపోదు తాతా...అంటూ లోకేష్ అనునయించారు. తెలుగుదేశం పార్టీ ఘనవిజయం సాధించడం, చంద్రబాబు ప్రమాణస్వీకారం మీరు చూస్తారని ధీమా వ్యక్తం చేశారు లోకేష్.





## నారా లోకేష్ సమక్షంలో టీడీపీలోకి భారీగా చేరికలు

- పార్టీలో చేరిన చంద్రగిరి, తిరుపతి, చిత్తూరు నాయకులు

చంద్రగిరి,మహానాడు:

ప్రజా ప్రభుత్వ స్థాపనకు కలిసి రావాలన్నా నారా లోకేష్ పిలుపునకు విశేష స్పందన లభిస్తోంది. చంద్రగిరి, తిరుపతి, చిత్తూరు నియోజకవర్గాలకు చెందిన పలువురు వైసీపీ ప్రముఖులు తొండవాడ జీబీఎస్ కల్యాణ మండపంలోని యువగళం క్యాంపులో లోకేష్ సమక్షంలో టీడీపీలో చేరారు. చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం మొగరాల సర్పంచ్ బుట్టా మధునాయుడుతో పాటు 100 మంది అనుచరులు, చినకూరపాడుకు చెందిన గుంటూరు





గజేంద్రనాయుడు, వంశీతో సహా 100 మంది అనుచరులు తెలుగుదేశం పార్టీలో చేరారు.

వీరితో పాటు చిత్తూరు కార్పొరేషన్ వైసీపీ కోఆర్డినేటర్ ఎల్ బీఐ లోకేష్ రెడ్డి సహా 25 మంది, గుడిపాల మండల ఎంపీటీసీ జి.హరిప్రసాద్ చౌదరితో సహా ఐదుగురు, తిరుపతి నియోజకవర్గానికి చెందిన డాక్టర్ కోడూరు బాలసుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఆల్ ముస్లీం జాయింట్ యాక్షన్ కమిటీ జాతీయ ప్రధాన కార్యదర్శి రఫీ హిందూస్థానీ సహా 30 మంది ముస్లీం మతపెద్దలు తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరందరికీ యువనేత పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ.. మరో పది రోజుల్లో జరగబోయే ఎన్నికల్లో విధ్వంస పాలనకు ముగింపు పడుతుంది. పార్టీలో చేరిన వారు తెలుగుదేశం భారీ విజయానికి కృషి చేయాలని కోరారు.

## కాంగ్రెస్ వాళ్లు లక్ష తులాలు బాకీ

**మొన్న రెండు నెలల్లో లక్ష పెళ్లిళ్లు అయ్యాయి**

**మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామి రెడ్డికి మద్దతుగా నర్సాపూర్ నియోజక వర్గంలోని దౌల్తాబాద్‌లో నిర్వహించిన రోడ్ షోలో పాల్గొన్న మాజీ మంత్రి హరీష్ రావు..**

నర్సాపూర్,మహానాడు:

తెలంగాణ భవిష్యత్తుకు జరుగుతున్న ఎన్నికలు ఇవి.. కేవలం పదవుల కోసం, పార్టీల కోసం జరుగుతున్న ఎన్నిక కాదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని హామీలు ఇచ్చింది.. ఎన్ని హామీలు అమలు చేసింది.. రూ. 2 లక్షల రుణ మాఫీ చెయ్యలేదు.. రైతు బంధు రూ. 15 వేలు చెయ్యలేదు.. కళ్యాణ లక్ష్మి లేదు.. తులం బంగారం లేదు.. రూ. 4,000 పింఛన్లు ఇవ్వలేదు.. పంటకు రూ. 500 బోనస్ లేదు.. మదన్ రెడ్డి ఎందుకు కాంగ్రెస్‌లో చేరారు? రైతులను రేవంత్ రెడ్డి మోసం చేసినందుకు కాంగ్రెస్‌లో కలిశావా?

గుంపు మేస్త్రి గూబ పగిలేలా తీర్పు ఇవ్వాలి.. కాంగ్రెస్ హామీలు మాట తప్పింది.. బాండ్ పేపర్ బౌన్స్ అయ్యింది.. వారికి శిక్ష పడాల్సిందే. రేవంత్ రెడ్డి బీజేపీతో చేతులు కలిపాడు.. బీజేపీ ధరలు పెంచింది. జీఎస్టీ పెంచింది. గ్యాస్ ధరలు పెంచింది. రేవంత్ రెడ్డికి అహంకారం వచ్చింది.. కేసీఆర్ ప్రజల తరుపున హామీల గురించి నిలదీస్తే.. కేసీఆర్ చెడ్డి ఊడ గొడుతా అంటున్నాడు.. ముఖ్యమంత్రి హోదాలో ఉండి అలా అంటారా?



ఇద్దరం దోస్తులం అని చెబుతున్నాడు.. రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిపిస్తే కేసీఆర్‌ను వదిలి వెళ్ళిండు.. బీజేపీ అభ్యర్థి మాటలను ప్రజలు నమ్మరు..

వెంకట్రామి రెడ్డి మంచి వ్యక్తి.. ఆస్తులు పెంచుకునేందుకు ఆయన రాజకీయాల్లోకి రాలేదు..

ఆరు గ్యారెంటీలు అమలు కావాలంటే.. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో గుంపు మేస్త్రి గూబ పగిలేలా బీఆర్ఎస్‌కు ఓట్లు గుద్ది గెలిపించాలి.. అప్పుడే, కాంగ్రెస్ పార్టీకి బుద్ధి వస్తుంది:

కాంగ్రెస్ వాళ్లు లక్ష తులాలు బాకీ ఉన్నారు. మొన్న రెండు నెలల్లో లక్ష పెళ్లిళ్లు అయ్యాయి.. అంటే ఈ కాంగ్రెస్ వాళ్లు లక్ష తులాలు బాకీ పడ్డారు.

## జగన్ రెడ్డి ముస్లిం ద్రోహి

- జగన్ రెడ్డి పాలనలో ముస్లింలపై దాడులు
- వైసీపీ పాలనలో ముస్లింలకు రక్షణ లేదు
- ముస్లింల ఆస్తులను వైసీపీ నేతలు దోచుకుంటుంటే జగన్ రెడ్డి చూస్తూ ఉన్నాడు
- జగన్ రెడ్డి తన మేనిఫెస్టోలో ముస్లిం మైనార్టీలకు ఇచ్చిన ఒక్క హామీని అమలు చేయలేదు
- టీడీపీ పాలనలోనే ముస్లింలకు న్యాయం
- టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ

మంగళగిరి,మహానాడు:

జగన్ రెడ్డి పాలనలో ముస్లింలపై దాడులు పెరిగాయి... ముస్లింలకు రక్షణ లేదు. జగన్ మేనిఫెస్టోలో ముస్లింలకు ఇచ్చిన ఒక్క హామీ కూడా అమలు చేయలేదు. జగన్ పాలనలో ముస్లింలకు తీవ్ర అన్యాయం జరిగిందని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ రఫీ అన్నారు.

మంగళగిరి టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. టీడీపీ ప్రభుత్వం పెట్టిన దుకాన్ మకాన్ పథకాన్ని జగన్ ఎత్తేశాడు. మైనార్టీ కార్పొరేషన్‌కు ఒక్క రూపాయి ఇవ్వలేదు. వక్ఫ్ బోర్డు ముస్లిం మైనార్టీలకు సంబంధించిన ఆస్తులను రీ సర్వే చేయించి పూర్తి స్థాయిలో శాశ్వత ప్రాతిపధికన వాటిని పరిరక్షిస్తూ... స్థిర ఆస్తులను డిజిటలైజేషన్ చేసి ఆయా వర్గాలకు ఉపయోగపడేలా ప్రత్యేక ప్రణాళిక చేస్తానని చెప్పావు చేశావా జగన్ రెడ్డి. వైసీపీ నేతలు, నీ ఎమ్మెల్యేలు ముస్లింల ఆస్తులు కైంకర్యం చేస్తుంటే ముస్లింల ఆస్తులను కాపాడే ప్రయత్నం చేయలేదు. ముస్లిం మైనార్టీ చెల్లెమ్మలకు వైఎస్సార్ పెళ్లి కానుక రూ. 1 లక్ష ఇస్తానని చెప్పి ఎవరికి ఇవ్వకుండా మోసం చేశావు. టీడీపీ ప్రభుత్వంలో వెలమందికి దుల్హాన్ ఇచ్చారు. హజ్ యాత్రకు వెళ్లే ముస్లింలకు ఆర్థిక సాయం చేస్తానని ఒక్కరికి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ఇమామ్ లకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇళ్లు కట్టిస్తానని చెప్పి ఒక్క ఇల్లు కూడా కట్టలేదు. టీపీపీ పాలనలో ఇమామ్ లకు ఇచ్చిన డబ్బులు కూడా వైసీపీ ఇవ్వలేదు. ముస్లింల పండుగకు ఇచ్చిన రంజాన్ తోఫాను రద్దుచేసి పేదల పొట్ట కొట్టాడు. ఎవరైనా ప్రమాదంలో చనిపోతే వైఎస్సార్ బీమా కింద 5 లక్షలు ఇస్తానని మట్టి ఖర్చులకు కూడా ఇవ్వలేదు.

సజ్జల రాసిన కాగితం చదువుకుంటూ.... జగన్‌కు ప్రెస్ మీట్ పెట్టాలన్నా భయమే. టీడీపీ మేనిఫెస్టోకు, వైసీపీ మేనిఫెస్టోకు నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉంది.



పాదయాత్రలో జగన్ చెప్పిన హామీలపై టీడీపీ పుస్తకం వేసింది. అందులో 700 హామీలు ఇస్తే 60 కూడా నెరవేర్చలేదు. అయినా ఇంకా జగన్ రెడ్డి అబద్దాలతో కాలం గడుపుతున్నాడు. 50 ఏళ్లకే మైనార్టీలకు పింఛన్లు ఇస్తానని చెప్పాం. జగన్ రెడ్డి అది చెప్పలేకపోయాడు. ఎందుకంటే జగన్ రెడ్డికి సందప సృష్టించడం చేతకాదు కాబట్టి.

ముఖ్య పట్టణాల్లో ఈద్గాలకు, ఖబరస్థాన్ లకు టీడీపీ స్థలాలను కేటాయిస్తామని హామి ఇచ్చింది. దీన్ని ముస్లింలు స్వాగతించారు. టీడీపీ హయాంలో కట్టిన హజ్ హౌస్ లల్లో మిగిలిన 10% పనులు పూర్తి చేసి జగన్ రెడ్డి ప్రారంభించలేక పోయాడు. నూర్ భాషాలను గౌరవించి రూ. 100 కోట్లను కేటాయించడం జరిగింది. ఇమామ్‌లకు రూ. 10 వేలు, మౌజామ్‌లకు రూ. 5 వేలు ఇస్తామని చెప్పాం ఖచ్చితంగా ఇచ్చితీరుతాం. వక్ఫ్ ఆస్తులను కాపాడటానికి ఇమాముల్లో ఖాజీలను నిమించి ఆస్తులను పర్యవేక్షించడానికి చట్టం తీసుకు వస్తామని చెప్పాం. ఇవి కాకుండా నిరుద్యోగ భృతి, తల్లికి వందనంతోపాటు ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అన్ని ముస్లిం సమాజానికి వర్తిస్తాయి.

ముస్లింలకు ఉన్న 4% రిజర్వేషన్ ను తొలగిస్తారని జగన్ రెడ్డి దుష్ప్రచారం చేస్తున్నాడు. ఇసుకను అందకుండా చేసి ముస్లిం కుటుంబాలకు పనులను దూరం చేశాడు. డీజీల్ పెట్రోల్ ధరలు పెంచి, కరెంట్ ఛార్జీలను మోపి పేదలపై భారం మోపాడు. నేడు ఈ ధరలను టీడీపీ తగ్గిస్తుంది. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేస్తే ముస్లింలకే ఎక్కువ మేలు జరుగుతుంది. జగన్ రెడ్డి ముస్లింల ద్రోహి. చంద్రబాబు ముస్లింల శ్రేయోభిలాషి. జగన్ పాలనలలో ముస్లింలపై దాడులు పెరిగాయి. ముస్లింల ఆడపిల్లలపై అత్యాచారాలు జరిగాయి. రైళ్ల కింద పడి ఆత్మహత్యలు చేస్తున్నారు. పల్నాడులో 100 కుటుంబాల ముస్లింలు సొంత ఊరును వదిలి బయట ఊర్లలో తలదాచుకునే పరిస్థితి ఉంది. జగన్ రెడ్డి ముస్లిం ద్రోహిగా ఉన్నాడు... జగన్ రెడ్డిని ముస్లిం సమాజం ఓడించడం ఖాయం.

టీడీపీ బీజేపీతో పొత్తు ఉందని జగన్ రెడ్డి ముస్లింలను రెచ్చగొడుతున్నాడు. కేసుల కోసం ఇప్పటివరకు బీజేపీతో ఉంది జగన్ రెడ్డే. జగన్ రెడ్డి మోసాలు రాష్ట్ర ప్రజలకు తెలుసు. టీడీపీ రాష్ట్ర ప్రయోజనాలకోసం ఎన్డీఏలో భాగస్వామ్యం అయ్యింది టీడీపీ.

5
జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 03, మే 2024







## యరపతినేనికి కరాలపాడులో ఘన స్వాగతం

**ఎన్నికల ప్రచారంలో విశేష స్పందన**

**హారతులు, పూలవర్షంతో ర్యాలీ**

**గురజాల, మహానాడు:**
గురజాల అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు నియోజకవర్గంలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తూ దూసుకుపోతున్నారు. ప్రచారంలో ఆయనకు ఓటర్ల నుంచి అనూహ్య స్పందన వస్తోంది. ఎక్కడ ప్రచారానికి వెళ్లినా మహిళలు యరపతినేనికి హారతులు పడుతున్నారు. ఎన్నికల సమయం సమీ పిస్తున్న తరుణంలో గురువారం ఆయన పల్నాడు జిల్లా పిడుగురాళ్ల మండలం కరాలపాడు గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఆయనకు ఘన స్వాగతం లభించింది. తొలుత కరాలపాడు గ్రామ దేవత అద్దంకి నాంచారమ్మ దేవాలయంలో యరపతినేని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం యువ కార్యకర్తలు ర్యాలీతో స్వాగతం పలికారు. ప్రచారంలో ఆయన తన కోసం గ్రామంలో వేచి ఉన్న ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగారు. ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని, తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల జడ్పీటీసీ సభ్యులు జంగా వెంకట కోటయ్య, గురజాల నియోజకవర్గ పరిశీలకులు కల్లం రాజశేఖర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు వున్నం నాగమల్లేశ్వరరావు, మండల జనసేన కన్వీనర్ రమేష్, గురజాల నియోజకవర్గ, పిడుగురాళ్ల మండలంలోని కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిద్దిపేటకు పట్టిన చీడ, పీడ మామ, అల్లుడు

- **మామ పోతా పోతా పీనుగులు తినే అల్లుడిని పెట్టి పోయాడు**
- **దొర దౌర్జన్యం ఇంకెన్ని రోజులు ఇక్కడ నడస్తది?**
- **దొరల గడిలను బద్దలు కొట్టాలంటే నీలం మధు ముదిరాజ్ గెలవాల్సిందే**
- **కాశీం రిజ్వి లాగా కేసీఆర్ దగ్గర వెంకట్రామిరెడ్డి**
- **సిద్దిపేటలో సీఎం రేవంత్ రెడ్డి**

**సిద్దిపేట, మహానాడు:**
మెదక్ పార్లమెంట్ నుంచి బలహీనవర్గాల బిడ్డ నీలం మధు ముదిరాజ్ ను పార్టీ అధిష్టానం బరిలోకి దించింది. పార్టీ కార్యకర్తల త్యాగాల వల్లనే మెదక్ పార్లమెంట్‌లో కాంగ్రెస్ జెండా ఎగరబోతుంది. 45 ఏళ్ల నుంచి సిద్దిపేట నియోజక వర్గంలో మామ, అల్లుడు శని లా పట్టి పీడిస్తున్నరు. సిద్దిపేట నుంచి మామ పోతా పోతా పీనుగులు తినే అల్లుడిని పెట్టి పోయాడు.

సిద్దిపేట ప్రజలను పట్టి పీడిస్తున్న బ్రహ్మ రాక్షసుల నుంచి విముక్తి చేయడానికే ఈ గడ్డ మీదికి వచ్చిన.

1980లో ఇందిరాగాంధీ ని గెలిపించి ప్రధానిని చేసిన చరిత్ర మెదక్ ది. ఇందిరమ్మ మెదక్ కు అనేక పరిశ్రమలు తీసుకువచ్చింది. మంచికి మారు పేరు మెదక్ ప్రజలు.. అనేక రాష్ట్రాల నుంచి వచ్చిన వారికి ఇక్కడి వారు ఆశ్రయం ఇచ్చారు. ఇందిరా గాంధీ ప్రాతినిధ్యం వహించిన మెదక్ పార్లమెంట్ నుంచి బలహీన వర్గాల బిడ్డకు కాంగ్రెస్ అవకాశం ఇచ్చింది. రైతుల భూములు గుంజుకొని మల్లన్న సాగర్ కట్టిన వారు కావాలా లేక బడుగు బలహీన వర్గాల బిడ్డ కావాలా?

రైతులపైన అక్రమ కేసులు పెట్టి జైళ్లకు పంపించిన చరిత్ర వెంకట్రామిరెడ్డి ది. దొర దౌర్జన్యం ఇంకెన్ని రోజులు ఇక్కడ నడస్తది.. మెదక్ ప్రజలు ఆలోచించండి. సిద్దిపేట గడ్డ పైన మూడు రంగుల జెండా ఎగరకపోతే శాశ్వతంగా బానిసలుగా బతకాల్సి వస్తుంది. దొరల గడిలను బద్దలు కొట్టాలంటే నీలం మధు ముదిరాజ్ గెలవాల్సిందే.

ఎవడయ్య వెంకట్రామిరెడ్డి.. ఎక్కడి నుంచి వచ్చాడు? మల్లన్న సాగర్ జనాన్ని ముంచినోడు కాదా? వేలాది మంది పోలీసులను దించి ఏటిగడ్డ కిష్టాపూర్ లో జనాన్ని కొట్టించలేదా? భూములు గుంజుకొని ఈ ప్రాంతాన్ని కొల్లగొట్టింది వెంకట్రామిరెడ్డి కాదా? కలెక్టర్ గా ఉండి ప్రజల ఉసురు తీసినోడు వెంకట్రామిరెడ్డి. నిజాం దగ్గర కాశీం రిజ్వి లాగా కేసీఆర్ దగ్గర వెంకట్రామిరెడ్డి పనిచేశాడు. వెంకట్రామిరెడ్డికి ఈ ప్రాంతంలో డిపాజిట్ రాకుండా చేయాలి.

సిద్దిపేట కు పట్టిన చీడ, పీడ మామ ,అల్లుడు. భూములు గుంజుకొని, రైతుల పై అక్రమ కేసులు పెట్టిన వారికి ఓటు ఎలా వేస్తారో ఆలోచించుకోవాలి. భూములు మింగిన అనకొండ కు గుణపాఠం చెప్పాలి. మొట్టమొదటి సారి గడీలు బద్దలు కొట్టే అవకాశం వచ్చిందని ఇక్కడికి వచ్చాను. సిద్దిపేట గడ్డ పైన నిలబడి మీతో ఆనందం పంచుకోవాలని వచ్చాను. సిద్దిపేట గడ్డ పౌరుషాన్ని చూశాను..నాకు నమ్మకం కల్గింది.

మెదక్ పార్లమెంట్‌లో నీలం మధు లక్ష మెజార్టీతో గెలుస్తారు. సిద్దిపేటలో కాంగ్రెస్ కు మెజారిటీ ఖాయం. సిద్దిపేటకు వచ్చిన ప్రతి కార్యకర్త వందమందితో సమానం. బయ్యారం ఉక్కు కర్మాగారం, కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ , ఐటీఐఆర్ , పాలమూరు రంగారెడ్డి జాతీయ ప్రాజెక్ట్ తో పాటు అనేక పథకాలను సోనియమ్మ తెలంగాణ ఇచ్చింది. చంద్రశేఖర్ రావు, హరీష్ రావు.. ఇంకో రావు కోసమేనా ఈ ప్రాంతం ఉంది?

పొద్దటి పూట రెండు పార్టీలు..రాత్రికి మాత్రం ఒకటే పార్టీ..ఈ రావులు ఇక్కడ అవసరమా? ముదిరాజ్ సోదరులకు మంత్రి పదవి ఇచ్చే బాధ్యత నాది. బీసీ డీ గ్రూప్ నుంచి ముదిరాజ్‌ను ఎ గ్రూప్‌లోకి తెచ్చే బాధ్యతను నీలం మధు తీసుకుంటడు. ప్రగతి భవన్ గేట్లను బద్దలు కొట్టి ముళ్ల కంచెలు తొలగించి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినం. అద్దంకి దయాకర్‌కు మంచి పదవి ఇచ్చే బాధ్యత నాది. హరీష్ రావు రాసి పెట్టుకో.. కొమురవెల్లి మల్లన్న సాక్షిగా ఆగస్టు 15 లోగా రుణ మాఫీ చేసే బాధ్యత నాది. సిద్దిపేటకు పట్టిన శనీశ్వర్ రావు ను పాతాళానికి తొక్కే బాధ్యత నాది.

ఆగస్టు 15 నాడు సిద్దిపేట ప్రజలకు శనీశ్వర్ రావుకు విముక్తి కల్గబోతోంది. సిద్దిపేటకు మళ్లీ వస్తా.. కొత్త ఎమ్మెల్యే ను గెలిపిస్తా. లక్ష మందితో సిద్దిపేట లో ఇదే చౌరస్తాలో సభ పెడతా.

వచ్చిన వంద రోజుల్లో 5 గ్యారంటీలు అమలు చేశాం. తెలంగాణకు వచ్చి ప్రధాని మోదీ నన్ను తిట్టిపోయాడు. ప్రధాని నరేంద్ర మోడీ తెలంగాణకు ఇచ్చింది గాడిద గుడ్డు.. తెలంగాణకు ఏమీ ఇవ్వని బీజేపీకి కర్రు కాల్చి వాత పెట్టాలి.

## జగన్ మేనిఫెస్టో అట్టర్ ఫ్లాప్..చెత్త కుప్పలో వేస్తున్నారు

- **ప్రజా ఆకాంక్షలు నెరవేర్చే కూటమి మేనిఫెస్టో సూపర్ హిట్**
- **బాబు ష్యూరిటీకి మోదీ గ్యారంటీ తోడుతో అభివృద్ధి**
- **కేంద్రం సంపూర్ణ సహకారం ఉంటుంది**
- **నైపుణ్య గణనతో కంపెనీల నుంచి పెట్టుబడుల ఆకర్షణ**
- **ఆరోగ్య శ్రీ పేరుతో జగన్ దగా చేస్తున్నారు...**
- **కూటమి నేతలు కొమ్మారెడ్డి, లంకా దినకర్, శివశంకర్**

**మంగళగిరి, మహానాడు:**
టీడీపీ అధినేత విడుదల చేసిన కూటమి మేనిఫెస్టోపై మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం కూటమి నేతలు విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మాట్లాడుతూ యువగళం పాదయాత్రలో నారా లోకేష్ దృష్టికి వచ్చిన సమస్యలు, ప్రజాగళంలో చంద్రబాబు దృష్టికి వచ్చిన అంశాలు, జనవాణిలో వచ్చిన వినతులు, ప్రజల వద్ద నుంచి నేరుగా వాట్సాప్ నెం బర్‌తో స్వీకరించిన లక్షా 30 వేల వినతుల ఆకాంక్షల నుంచి ఈ ప్రజా మేనిఫెస్టో ప్రజాగళంను రూపొందిం చాం. అన్ని వర్గాల ప్రజల ఆశలకు అనుగుణంగా కూటమి మేనిఫెస్టో ఉంది. మేనిఫెస్టోను ఏ విధంగా అమలుచేస్తారు. అది అమలు చేయడం అసాధ్యమని జగన్ రెడ్డి అబద్ధాలు చెబుతు న్నాడు. జగన్ రెడ్డికి అసలు పరిపాలనే చేతకాదు. ఆదాయం పెంచడం రాదు. సంపద సృష్టించడం జగన్ రెడ్డి డీఎన్ఏలోనే లేదు. చంద్రబాబుకు పెట్టుబడులు తీసుకురావడం తెలుసు. రాష్ట్రానికి ఆదాయం తీసుకురావడం తెలుసు. జగన్ రెడ్డి ఐదేళ్లలో రూ.8 లక్షల కోట్ల అవినీతి చేశాడు. లిక్కర్‌లో లక్షా 5 వేల కోట్లు, భూముల్లో లక్ష కోట్లు, సోలార్ పార్కు భూపందేరంలో రూ.75 వేల కోట్లు, టీడీఆర్ బాండ్లు ఇలాంటి దందాలను అరికడితే సరిపో తుంది. ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేయవచ్చు. జగన్ మేనిఫెస్టో అట్టర్ ఫ్లాప్ అయింది. దాన్ని చిత్తుకా గితంలా జనం చెత్త బుట్టలో వేస్తున్నారు. ప్రజాగళం మేనిఫెస్టోను నూటికి నూరు శాతం అమలు చేస్తాం. ఖురాన్, బైబిల్, భగవద్గీత అని చెప్పి మేనిఫెస్టో అమలులో వైసీపీ 85 శాతం విఫలమైంది.

**ఆరోగ్య శ్రీ పేరుతో దగా...**
**అందుకే యూనివర్సల్ హెల్త్ స్కీమ్ తెస్తున్నాం**

ఆరోగ్య శ్రీ పేరుతో వైసీపీ దగా చేసింది. దాదాపు రెండు వేల కోట్లు ఆసుపత్రులకు చెల్లించలేదు. దాంతో ఆసుపత్రులు వైద్యం చేయలేమని బోర్డులు తిప్పేశాయి. ప్రభుత్వాసుపత్రుల్లో ప్రతిదీ వ్యాపారమే. బ్లాక్‌లో ఇంజ క్షన్లు అమ్ముకున్నారు..బెడ్లు అమ్ముకున్నారు..ఆక్సిజన్ సిలిండర్లు అమ్ముకున్నారు. ఆసుపత్రులను కూడా వ్యాపార కేంద్రాలుగా మార్చి పేదల





రక్తాన్ని పీల్చి పిప్పి చేశారు. అందుకే చంద్రబాబు ఆధ్వర్యంలో కూటమి పక్షాన మూడు పార్టీలు కలిసి అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా యూనివర్సల్ హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్‌ను తీసుకు వచ్చారు. దేశంలోనే మొదటిసారి మన రాష్ట్రంలో తీసుకువచ్చారు. డిజిటల్ హెల్త్ కార్డులు తీసుకువస్తాం. ప్రతి పౌరుడికి అందిస్తాం. ఆ కార్డు జేబులో ఉంటే చాలు. ఆ కార్డుతో ఏ ఆసుపత్రిలో అయినా చికిత్స పొందవచ్చు. 25 లక్షల వరకు వైద్యం ఉచితంగా పొందవచ్చు. ప్రపంచంలో ఎక్కడా చేయని విధంగా స్కిల్ సెన్సెస్ (నైపుణ్య గణన)ను చేపడతాం. దీంతో ఎవరి దగ్గర ఏ నైపుణ్యం ఉందో తెలు స్తుంది. ఆ డేటాతో ఇన్వెస్టర్లను ఆకర్షించ వచ్చు. అవసరమైన వారికి ఏ నైపుణ్యం కావాలో దాన్ని అందించడం జరుగు తుంది. స్కిల్ సెన్సెస్‌తో స్కిల్ సెంటర్లను ఓపెన్ చేసి అర్హులం దరికీ నైపుణ్య శిక్షణ అందిస్తాం.

**యువతను దగా చేశాడు..**

అన్ని స్కామ్‌లు అయిపోయి ఏపీపీఎస్సీలో ఉద్యోగాలను కూడా జగన్ రెడ్డి అమ్ముకున్నాడు. రాష్ట్రంలో ఉన్న యువతను దగా చేశాడు. యువతను ఆదుకునేందుకు నేడు చంద్రబాబు మెగా డీఎస్సీపై మొదటి సంతకం పెడతానని ప్రకటించాడు. పేదల భూములు కొట్టేందుకు తీసుకు వచ్చిన జగన్‌రెడ్డి ల్యాండ్ గ్రాబింగ్ యాక్ట్ రద్దు చేయడానికి రెండో సంతకం పెడతానని చంద్రబాబు ప్రకటించాడు. టీడీపీ పాలనలో రివర్స్ పీఆర్సీలు ఉండవు. నిస్వార్థంగా ప్రజలకు సేవచేసిన ఏ వాలంటీర్ మాకు వ్యతిరేకం కాదు. వారి జీతాలు కూడా పెంచు తాం. పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు పేదలకు ఇంటి స్థలాలు ఇస్తున్నాం. ముస్లింలను ఆదుకుంటాం. రైతులకు ఆదాయం పెంచుతాం. రైతు కూలీల సంక్షేమం కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తున్నాం. కార్మికుల సంక్షేమం కోసం దేశంలో మొదటిసారి డ్రైవర్ సాధికార సంస్థను కూటమి ఏర్పాటు చేస్తుంది. ధరలు నియంత్రించి గ్రీన్ ట్యాక్స్‌ను తగ్గిస్తాం. భవన నిర్మాణ బోర్డును పునరు ద్ధరిస్తాం. డొక్కా సీత మ్మ స్ఫూర్తితో అన్నా క్యాంటీన్‌లను ఏర్పాటు చేస్తాం. 100 రోజుల్లో కఠినచర్యలు తీసుకుని గంజాయి మాఫియాను అరికడతాం. మత సామరస్యాన్ని కూటమి కాపాడుతుంది. న్యాయవాదులు, మీడియా ప్రతినిధుల కు ప్రభుత్వ ప్రోత్సాహం ఉంటుంది. రాష్ట్రంలో స్వేచ్ఛాయుత వాతావరణం కల్పిస్తాం.

**జగన్ గ్యాంగ్ చిల్లర రాజకీయాలు**

బీజేపీ అధికార ప్రతినిధి లంకా దినకర్ మాట్లాడుతూ బీజేపీ మేనిఫెస్టో ప్రజల జాతీయ ఆకాంక్షలను సూచిస్తే.. టీడీపీ, జనసేన పార్టీల మేనిఫెస్టో ప్రాంతీయ ప్రజల ఆకాంక్షలను సూచిస్తుంది. బీజేపీ జాతీయ శక్తి, టీడీపీ, జనసేన ప్రాంతీయ శక్తి. ఈ రెండు శక్తుల కలయిక రాష్ట్ర అభివృద్ధికి మహాశక్తి అవుతుంది. అదే మీకు భయం. బాబు ష్యూరిటీ, మోదీ గ్యారంటీ, పవన్ పాపులారిటీ, ఎన్డీఏ విక్టరీ ఇది. అది మీకు అర్థం అయ్యే అవాకులు చవాకులు పేలుతున్నారు. చిల్లర రాజ కీయాలు చేయడంలో జగన్ గ్యాంగ్ ట్రేడ్ మార్క్ సిద్ధహస్తులు. జగన్ మానసిక స్థితి దిగజారిపోయింది. చివరికి స్మశానాల్లో ఉన్న శిలాఫలకాలపై కూడా బొమ్మలు వేసుకోవడానికి సిద్ధం అయ్యాడు. అలాంటి వ్యక్తి మేనిఫెస్టో లో బొమ్మల గురించి మాట్లాడుతున్నాడు. దానికి బ్లూ మీడియా వంత పాడుతుంది. మద్య నిషేధం అని మద్యం ఆదాయంతో జేబులు నింపు కున్నారు. రైతులకు ధరల స్థిరీకరణ నిధి రూ.3 వేల కోట్లు అన్నారు. రూ.3 రూపాయలు కూడా పెట్టలేదు. జాబ్ క్యాలెండర్ అని చెప్పారు..అదీ లేదు. లక్షల కోట్లు దోచుకుని కేంద్ర పథకాలను స్టిక్కర్లు అంటించుకుని పేదలకు ఇచ్చే బియ్యం కూడా బొక్కి రూ.50 వేల కోట్లు వేనకేశాడు. ఏపీకి మోదీ గ్యారంటీ ఉంది. బాబు ష్యూరిటీతో ఇళ్ల నిర్మాణం, ఇంటింటికి కొళాయి నీరు, ఆరోగ్య బీమా, ముద్ర రుణాలు, మహిళా సాధికారతతో పాటు ఎన్నో కేంద్ర పథకాలతో ఏపీలో ప్రజలకు మేలు జరుగుతుంది. టీడీపీ, జనసేన విడుదల చేసిన మేనిఫెస్టోకు కేంద్ర సంపూర్ణ మద్దతు ఉంది.

జగన్ విధ్వంసకర పాలన రద్దు.. బీజేపీ కూటమి వికసిత్ ఆంధ్ర ముద్దు. బైబై జగన్.. బీజేపీ, జనసేన, టీడీపీ కూటమికి జైజై ఇదే మా విధానం. ఓడిపోయాక జగన్ ఏ విధంగా పారిపోవాలో అంతర్గత ప్రణాళిక తయారు చేసు కుంటే మంచిదని హితవు పలికారు.

**అభివృద్ధి, సంక్షేమం సమానంగా మేనిఫెస్టో**

జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి శివశంకర్ మాట్లాడుతూ కూటమి మేనిఫోస్టోలో అభివృద్ధి, సంక్షేమం సమా నంగా ఉంది. సంక్షేమం అని చెప్పి ఎస్టీ, ఎస్సీ సబ్‌ప్లాన్, కార్పొరేష న్‌లకు నిధులు కేటాయించకుండా వైసీపీ మోసం చేసింది. కూటమి మేనిఫెస్టోలో బీసీలకు సాధికారత ఆర్థిక స్వావలంబన స్పష్టంగా కనిపిస్తుంది. బీసీలు, ఎస్సీ, ఎస్టీలకు 50 సంవత్సరాలకే సామాజిక పింఛన్లు ఇస్తామని చెబితే వైసీపీ విమర్శలు చేస్తుంది. కూటమి మేనిఫెస్టోలో ప్రాంతీయ సమతుల్యతను తీసుకోవడం గొప్ప విషయం. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ఉత్తరాంధ్ర ప్రజల ఆకాంక్ష. దాన్ని వైసీపీ పూర్తిగా నాశనం చేసింది. తోటపల్లి బ్యారేజ్‌ను గాలికొదిలేంది. విశాఖ రాజధాని అని చెప్పి ఉత్తరాంధ్ర ప్రజలను మోసం చేసిందే కానీ, ఉత్తరాంధ్రలో చేసిన అభివృద్ధి లేదు. మేనిఫెస్టోలో రాయలసీమలో హార్టికల్చర్ హబ్ ప్రకటించడం జరిగింది. దాంతో రాయలసీమ అభివృద్ధి చెందుతుంది. అలాగే రాయలసీమలో ఆటో మొబైల్ హబ్ ఏర్పాటుతో పరిశ్రమలు వచ్చి ఉద్యోగాలు వస్తాయి. బీసీ డిక్లరేషన్‌తో బీసీల స్వావలంబనకు తీసుకున్న చర్యలు అభినందనీయం. వడ్డెర్లు, మత్స్యకారులు, కల్లు గీత కార్మికులతో పాటు అన్ని సామాజిక వర్గాల అభివృద్ధే లక్ష్యంగా మేనిఫోస్టో ఉంది. వ్యవసాయాన్ని వైసీపీ పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. సోలార్ రాయితీ పంపు సెట్లను తొలగించారు. ఎందుకు తీశారో కారణంలేదు. ఇప్పుడు మళ్లీ దాన్ని తీసుకు వస్తాం. తొమ్మిది గంటల కరెంట్ ఇస్తాం.

రైతులు మోసపోకుండా ఏపీఎంసీ యాక్ట్‌ను అమలుచేస్తాం. పంచాయతీరాజ్ డిక్లరేషన్‌తో పాటు పన్నులు, ధరల నుంచి రాష్ట్ర ప్రజలకు ఉపశమనం కల్పించి మేలు జరిగే నిర్ణయా లతో ముందుకు వెళతామని తెలిపారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 03, మే 2024

# దారుణంగా పడిపోయిన జగన్మోహన్ రెడ్డి గ్రాఫ్

**నరసాపురం, మహానాడు:**

తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో ప్రజల్లోకి వెళ్లిన తర్వాత ప్రజల్లో జగన్మోహన్ రెడ్డి గ్రాఫ్ దారుణంగా పడిపోయిందని నర్సాపురం పార్లమెంట్ సభ్యులు, ఉండి అసెంబ్లీ నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి రఘురామకృష్ణం రాజు అన్నారు.

వైకాపా మేనిఫెస్టోలో కొత్తగా ఏమీ లేదన్న ఆయన, పాత మేనిఫెస్టో నే అటు ఇటుగా రెండు, మూడు తీసేశారు తప్ప అంటూ అపహాస్యం చేశారు. గురువారం నాడు రచ్చబండ కార్యక్రమంలో భాగంగా రఘురామకృష్ణం రాజు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ... సమాజంలోని ఏ ఒక్క వర్గం కూడా జగన్మోహన్ రెడ్డికి ఓట్లు వేసే పరిస్థితే లేదన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రతి ఇంటికి తిరుగుతూ, ప్రజల్ని కలుసుకోవడం జరుగుతుందన్నారు. ఇటీవల ఒక ఉపాధ్యాయురాలిని కలిసి ప్రభుత్వం నుంచి రావలసిన బకాయిలు ఎన్ని ఉన్నాయని ప్రశ్నించగా, ఎనిమిదేళ్ల క్రితం ఉపాధ్యాయురాలిగా ఉద్యోగంలో చేరిన తనకు రెండు లక్షల రూపాయల ఏరియర్స్ రావలసి ఉందని చెప్పారన్నారు. ఈ లెక్కన ఉద్యోగ, ఉపాధ్యాయులకు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం, వేల కోట్ల రూపాయలు బకాయిలు చెల్లించాల్సి ఉందన్నారు. ఉద్యోగ సంఘ నాయకుడు వెంకట్రామిరెడ్డి, అల్లరి, చిల్లర రెడ్డిలు మద్దతు తెలిపినంత మాత్రాన ఉద్యోగులంతా సపోర్ట్ చేసినట్టు కాదన్నారు. ఉద్యోగులంతా నిర్వేదంలో ఉన్నారని రఘురామ కృష్ణంరాజు తెలిపారు.

## జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి 40 లక్షల మంది ఉద్యోగులు వ్యతిరేకమే

జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి రాష్ట్రంలోని 40 లక్షల మంది ఉద్యోగులు, వారి కుటుంబాలు వ్యతిరేకంగా ఉన్నాయని రఘురామకృష్ణం రాజు తెలిపారు. ఉద్యోగులు వారి కుటుంబాలు ఎట్టి పరిస్థితుల్లోనూ జగన్మోహన్ రెడ్డికి అనుకూలంగా ఓటు వేసే అవకాశం లేదన్నారు. రాష్ట్ర జనాభాలో 50 శాతం పురుషులు ఉంటే, ఒక అంచనా ప్రకారం వారిలో 60 శాతం మంది మద్యం సేవించేవారు ఉంటారన్నారు.

జనాభాలో 30% అంటే, రాష్ట్ర జనాభాలోని కోటి మంది జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం సరఫరా చేస్తున్న నాసిరకం, నాణ్యతలేని మద్యాన్ని ప్రతీ రోజూ క్వార్టర్ సేవిస్తూ తమ జేబును, ఆరోగ్యాన్ని గుల్ల చేసుకుంటున్నారన్నారు . రాష్ట్రంలో మద్యం సేవించే ఏ ఒక్కరు కూడా జగన్మోహన్ రెడ్డికి ఓటు వేసే అవకాశం లేదన్నారు. ఇల్లును, ఒళ్ళును గుల్ల చేసుకున్న సాధారణ ప్రజలతో పాటు, ఉద్యోగులతో కూడా కలుపుకుంటే కోటి 20 లక్షల మంది ఉంటారన్నారు.

## యువకులకు జాబ్ క్యాలెండర్ లేదు... ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేవు

రాష్ట్రంలోని యువకులకు జాబ్ క్యాలెండర్ లేదు. యువతకు సాంకేతిక శిక్షణ సౌకర్యాన్ని కూడా ఈ ప్రభుత్వం అందుబాటులో లేకుండా చేసిందని రఘురామ కృష్ణంరాజు విమర్శించారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక యువత పక్క ఊర్లకు వలస పోతున్నారు . తెలంగాణలో గత ఏడాది 3 లక్షల గ్యాస్ కనెక్షన్లు పెరిగితే, రాష్ట్రంలో తగ్గిపోయాయని అన్నారు. రాష్ట్రం నుంచి మూడు లక్షల కుటుంబాలను వలస వెళ్లే పరిస్థితిని జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కల్పించిందని ఆయన తెలిపారు.

ఉద్యోగ అవకాశాలు లేక యువత తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నారన్నారు. రాష్ట్రంలో కొత్తగా ఓటు హక్కు వచ్చిన వారు దాదాపు 50 లక్షల మంది ఉంటారన్న ఆయన, చదువుకోని వారికి ఏ సమస్య లేదని, ఎందుకంటే వారికి ఏదో ఒక ఉపాధి దొరుకుతుందన్నారు. బీ టెక్, ఎంటెక్ చదివిన వారికి మాత్రం, జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అవలంభించిన అభివృద్ధి నిరోధక విధానం వల్ల, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకుండా పోయాయన్నారు.

అమర్ రాజా బ్యాటరీ కంపెనీని రాష్ట్రం నుంచి తరిమివేశారని, పారిశ్రామిక అభివృద్ధి గురించి అడిగితే... బటన్ నొక్కానని చెప్పి ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలను ఏర్పాటు చేయాలనుకున్న వారిని తరిమివేస్తున్నారన్న ఆయన, ఎవరైనా రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి ముందుకు వస్తే జగన్మోహన్ రెడ్డిని కచ్చితంగా కలుసుకోవాలని షరతును విధిస్తున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డికి కప్పం కట్టడానికి పారిశ్రామికవేత్తలు రెడీ అయినప్పటికీ, వారితో కలిసేందుకు జగన్మోహన్ రెడ్డి సిద్ధంగా లేరన్నారు.

పరిశ్రమల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి జగన్మోహన్ రెడ్డి ని కాదని డిస్ట్రిక్ట్ ఇండస్ట్రీ సెంటర్ అధికారికి క్లియర్ చేసే ధైర్యం లేదన్నారు. పరిశ్రమలను ఏర్పాటు చేస్తామని చెప్పి ముందుకు వచ్చే పారిశ్రామికవేత్తలను జగన్మోహన్ రెడ్డి కలవరని, రాష్ట్రంలో పరిశ్రమలను గొంతు నులిమి చంపేశారన్నారు. రాష్ట్రానికి రావలసిన వందలాది పరిశ్రమలను, వాటి ద్వారా లక్షలాదిమందికి లభించే ఉద్యోగ ఉపాధి అవకాశాలను యువతకు దూరం చేశారన్నారు.

ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేక రాష్ట్రంలోని యువత తీవ్ర నిరాశ నిస్పృహలో ఉన్నారని, వారు జగన్మోహన్ రెడ్డికి ఓటు వేసే అవకాశమే లేదన్నారు. మద్యం మహమ్మారి కారణంగా మహిళలు ఓటు వేసే అవకాశం లేదన్న ఆయన, గత ప్రభుత్వాలు ఇచ్చిన సంక్షేమ పథకాలకు, ఇంకా ఏదో చేస్తానని భ్రమలు కలిగించి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇప్పుడిప్పుడే ప్రజలకు ఆ భ్రమలు తొలగిపోతున్నాయన్నారు.

మహిళలకు ఆ భ్రమలు తొలగిపోతే, వైకాపా అడ్రస్ గల్లంతవుతుందన్నారు. సమాజంలోని ఏ వర్గం ప్రజలను తీసుకున్న వారంతా జగన్మోహన్ రెడ్డి పట్ల తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారన్నారు. ఉద్యోగులకే కాకుండా, పోలీసులకు కూడా బకాయిలు పెట్టిన ఘనత జగన్మోహన్ రెడ్డి దేనని ఎద్దేవా చేశారు.

అన్ని వర్గాలను రాచిరంపాన పెట్టిన జగన్మోహన్ రెడ్డి ఎలా నెగ్గుతానని అనుకుంటున్నారో తెలియదన్నారు. తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో ప్రజల్లోకి వెళ్లిన తరువాత గత రెండు రోజుల క్రితం నిర్వహించిన ఫ్లాష్ సర్వేలో జగన్మోహన్ రెడ్డి దారుణమైన పరాజయాన్ని ఎదుర్కోబోతున్నారన్నారు.

## గుంటూరు పార్లమెంట్‌లో ఏడు అసెంబ్లీ స్థానాలలో కూటమిదే గెలుపు

గుంటూరు పార్లమెంటరీ స్థానం పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో తెలుగుదేశం పార్టీ నేతృత్వంలో కూటమి గెలవబోతుందని రఘురామకృష్ణం రాజు తెలిపారు. గుంటూరు -1 అసెంబ్లీ నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ అభ్యర్థి విజయం సాధించనున్నారన్నారు. గుంటూరు -1 అసెంబ్లీ నియోజకవర్గంలో సాంప్రదాయ ముస్లిం ఓటర్లు జగన్మోహన్ రెడ్డికి ఓటు వేస్తారని అందరూ అనుకుంటున్నప్పటికీ, ఈసారి మాత్రం ఫలితం భిన్నంగా ఉండబోతుందని చెప్పారు.. నర్సాపురం పార్లమెంటరీ స్థానంలో, కాకినాడ, అమలాపురం, నెల్లూరు తో పాటు అన్ని పార్లమెంటరీ స్థానాలలోనూ కూటమి అభ్యర్థులు క్లీన్ స్వీప్ చేయబోతున్నారని చెప్పారు.

రాయలసీమలోనూ చాలా మార్పు కనిపిస్తోందన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రతీ కుటుంబానికి 25 లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చిన తర్వాత, ప్రజల్లో దాని ప్రభావం తీవ్రంగా కనిపిస్తోందన్నారు. కుటుంబ ఇన్సూరెన్స్ పథకం ప్రజలలో తీవ్ర ఇంపాక్ట్ చూపిస్తోందన్నారు..

రాయలసీమ ప్రాంతంలో రైతాంగానికి 90% బిందు సేద్యం పథకం అందే విధంగా కృషి చేస్తామని నారా చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చిన తర్వాత, దాని ప్రభావం ప్రజల్లో స్పష్టంగా కనిపిస్తోందన్నారు. అయితే కొంతమంది కులం, మత జాడ్యం తో ఇంకా జగన్మోహన్ రెడ్డికి మద్దతునిస్తున్నారన్నారు. అయితే వారు కేవలం 20 శాతానికి మించి ఉండరన్నారు. రాష్ట్రంలో 55 నుంచి 60 శాతం మంది చంద్రబాబు నాయుడు నాయకత్వాన్ని కోరుకుంటున్నారని తెలిపారు.

రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని కూటమికి ఓట్ల శాతం గణనీయంగా పెరిగే అవకాశం ఉందన్నారు. గతంలో పోటాపోటీ గా ఉన్న స్థానాలలోనూ కూటమి అభ్యర్థులు ఘన విజయం సాధించడం ఖాయమన్నారు. ఈ దెబ్బతో జగన్ మోహన్ రెడ్డి చాప్టర్ క్లోజ్ అన్న ఆయన, నెల రోజుల క్రితం అయితే యుద్ధానికి సిద్ధమేమో కానీ ఇప్పుడు ఎన్ని ప్రయత్నాలు చేసినా వ్యర్థమేనని అన్నారు.

సిద్ధము లేదు... యుద్ధము లేదు అంటూ అపహాస్యం చేశారు. మా నమ్మకం నువ్వే జగన్ అంటూ ప్రజల ఇళ్లపై వైకాపా నాయకులు జెండాలను, ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారని, బహుశా రానున్న ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి ఓటు వేస్తారనే నమ్మకం లేదన్నారు.

## ఉభయ గోదావరి జిల్లాలలో ఇంటింటికి మంచి నీటి పథకానికి అనూహ్య స్పందన

ఉభయగోదావరి జిల్లాలలో ఇంటింటికి మంచినీటి పథకానికి అనూహ్య స్పందన లభిస్తోందని రఘురామ కృష్ణం రాజు తెలిపారు. చుట్టూ నీళ్లు ఉన్నప్పటికీ ఆక్వా కల్చర్ కారణంగా తాగునీటికి ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఉభయ గోదావరి జిల్లాలలో నెలకొందన్నారు. ఇప్పుడు స్థానికులకు తాగు నీటి ని సరఫరా చేయడానికి ఇంటింటి మంచినీరు అందించే పథకం ఎంతో దోహదపడుతుందన్నారు.

విద్యేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేసి పైపులైను ద్వారా ఇంటింటికి మంచి నీరును అందించడం పెద్ద కష్టమేమీ కాదన్నారు. గత ప్రభుత్వ హయాంలో కమీషన్లకు ఆశపడి ఈ పథకాన్ని నీరు కార్చారని రఘురామ కృష్ణంరాజు విమర్శించారు. ఇప్పటికీ గోడల పైన హర్ ఘర్ కి జల్... ఇంటింటికి మంచినీరు అన్న రాతలు కనిపిస్తున్నాయని ఎద్దేవా చేశారు.

అప్పటి జిల్లా కలెక్టర్ రాజు, నేను ఈ పథకం అమలు కోసం తీవ్రంగా కృషి చేశామని చెప్పారు. కానీ ప్రభుత్వ పెద్దలు 50% కమిషన్ కు ఆశపడి, ఈ పథకాన్ని నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ షణ్ముఖ వ్యూహంలో భాగంగా ఈ పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించారని, అలాగే చంద్రబాబు నాయుడు తన మేనిఫెస్టోలోను ఈ విషయాన్ని ప్రకటించారని గుర్తు చేశారు.

ఇది ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం అనుమతించిన పథకమని, ఈ పథకం మన ప్రాంత ప్రజలను తీవ్రంగా ఆకర్షించిందన్న రఘురామకృష్ణంరాజు, ఉభయగోదావరి జిల్లాలలో కూటమి అభ్యర్థులు క్లీన్ స్వీప్ చేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

## ఎస్సీ సామాజిక వర్గాన్ని తడి గుడ్డతో గొంతు కోసిన జగన్మోహన్ రెడ్డి

నా ఎస్సీలు, నా బీసీలు, నా మైనారిటీలు అంటూనే ఎస్సీ సామాజిక వర్గాన్ని తడిగుడ్డతో జగన్మోహన్ రెడ్డి గొంతు కోశారని రఘురామకృష్ణం రాజు విమర్శించారు. బద్వేల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా జగన్మోహన్ రెడ్డికి, రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు షర్మిల కొన్ని ప్రశ్నలను సంధించారని గుర్తు చేశారు.

ఏ సామాజిక వర్గం అయితే మిమ్మల్ని నమ్ముకుందో ఆ సామాజిక వర్గాన్ని తడి గుడ్డతో గొంతు కోసిన మాట నిజం కాదా అని షర్మిల ప్రశ్నించారన్న రఘురామకృష్ణం రాజు, ఇదే విషయమై తాము మొదటి నుంచి ప్రశ్నిస్తున్నామని గుర్తు చేశారు. ఈ విషయాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకు వెళ్లాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను నాకేసిన మాట నిజం కాదా అంటూ షర్మిల ప్రశ్నించారని, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను, నిజంగానే జగన్మోహన్ రెడ్డి దారి మళ్ళించారని తెలిపారు.

అమ్మ ఒడి పథకం పేరిట దళిత విద్యార్థులకు ఇచ్చే నిధులను, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల నుంచి ఖర్చు



చేసినట్లుగా చూపించారన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ అన్నదే లేకుండా జగన్మోహన్ రెడ్డి ఎత్తేశారని ఆయన పేర్కొన్నారు. గతంలో వ్యవసాయం చేసుకోవడానికి ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను ఖర్చు చేసి, దళితులకు భూములను ఇచ్చే వారని, జగన్మోహన్ రెడ్డి ఆ పథకానికి మంగళం పలికారన్నారు.

జగన్మోహన్ రెడ్డి ఎంత చదివారో తెలియదు కానీ అంబేద్కర్ పేరిట ఉన్న విదేశీ విద్య పథకానికి ఆయన పేరును తొలగించి, తన పేరు పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు. అయినా ఇంకా ఎస్సీలను మోసం చేయగలుగుతున్నారంటే జగన్మోహన్ రెడ్డికి ఆస్కార్ అవార్డు ఇస్తారో, భాస్కర్ అవార్డు ఇస్తారో ప్రజలే నిర్ణయించాలన్నారు. ఎస్సీ విద్యార్థులకు బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ అన్నది లేకుండా జగన్మోహన్ రెడ్డి చేశారు.

వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ప్రవేశపెట్టిన ఈ స్కీంను, ఆ తర్వాత వచ్చిన ముఖ్యమంత్రులంతా కొనసాగించారని గుర్తు చేశారు. కానీ జగన్మోహన్ రెడ్డి దళిత విద్యార్థులకు బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పేరిట 50 నుంచి 60 వేల రూపాయల లబ్ధి చేకూరే పథకాన్ని ఎత్తివేసి, అమ్మ ఒడి పేరిట 13వేల రూపాయలను ఇచ్చి సరిపెడుతున్నారన్నారు.

బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకాన్ని రద్దు చేయడానికి ఒకరు కోర్టును ఆశ్రయించగా, న్యాయస్థానం రాష్ట్ర ప్రభుత్వాన్ని మందలించిందని గుర్తు చేశారు. ఈ సంవత్సరం నుంచి తిరిగి బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకాన్ని అమలు చేస్తామని న్యాయస్థానానికి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం విన్నవించిందన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అమలు చేయకపోయినప్పటికీ, తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని రఘురామ కృష్ణంరాజు తెలిపారు.

డ్రైవర్ సుబ్రహ్మణ్యాన్ని హత్య చేసి , శవాన్ని పార్సిల్ చేసిన ఎమ్మెల్సీని జగన్మోహన్ రెడ్డి తన చుట్టే పెట్టుకుంటాడన్నారు. మాస్కు అడిగిన పాపానికి డాక్టర్ సుధాకర్ ని నడిరోడ్డుపై జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం హత్య చేసిందన్నారు. జగన్మోహన్ రెడ్డి చేస్తున్న మోసాలన్నీ ఇప్పుడిప్పుడే ప్రజలకు పూర్తిగా తెలుస్తున్నాయని చెప్పారు. ఎస్సీ సామాజిక వర్గంలోనూ కొంత చైతన్యం వచ్చిందని, అయినప్పటికీ మతం మత్తులో కొద్ది శాతం మంది ఓట్లు జగన్మోహన్ రెడ్డికి పడే అవకాశం ఉందన్నారు.

ఎస్సీ ఎస్టీ మైనారిటీ సామాజిక వర్గాలను జగన్మోహన్ రెడ్డి తడి గుడ్డతో గొంతు కోశారని, దాని ప్రభావం ఎన్నికల్లో కచ్చితంగా కనిపిస్తుందన్నారు. రాత్రికి, రాత్రి అద్భుతాలను ఆశించడం లేదు కానీ, ప్రజల్లో మార్పు అయితే స్పష్టంగా కనిపిస్తోందని రఘురామ కృష్ణంరాజు తెలిపారు. వైకాపా, తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలను పరిశీలించిన తర్వాత ప్రజలు కచ్చితంగా తెలుగుదేశం పార్టీకి మెజారిటీ సీట్లను కట్టబెట్టబోతున్నారని, కూటమి ప్రభుత్వం ఏర్పడబోతుందని చెప్పారు.

## విశ్వసనీయతకు బ్రాండ్ అంబాసిడర్ నారా చంద్రబాబు నాయుడు

విశ్వసనీయతకు బ్రాండ్ అంబాసిడర్ నారా చంద్రబాబు నాయుడు అనే విషయాన్ని ప్రజలు విశ్వసిస్తున్నారని రఘురామ కృష్ణంరాజు తెలిపారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే మళ్లీ రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని, రాష్ట్రానికి నూతన పరిశ్రమలు వస్తాయని, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించగలిగిన సమర్థత నారా చంద్రబాబు నాయుడు కే ఉన్నదని ప్రజలు భావిస్తున్నారన్నారు.

చంద్రబాబు నాయుడు మళ్లీ అధికారంలోకి వస్తే మన పిల్లలు వలసలు వెళ్లాల్సిన అవసరం ఉండదని యోచిస్తున్నారన్న ఆయన, అనంతపురం జిల్లాలో ఏర్పాటు అయిన కియా పరిశ్రమ దానికి ఒక పెద్ద ఉదాహరణ అని చెప్పారు. కియా పరిశ్రమ ఏర్పాటు వల్ల ప్రత్యక్షంగా, పరోక్షంగా ఎంతోమంది ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించాయన్నారు.

గతంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడంతో పాటు కొత్త పరిశ్రమలను ఏర్పాటుకు కృషిచేసి, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించిన విశ్వసనీయత చంద్రబాబు నాయుడుకు ఉన్నదని తెలిపారు. అందుకే ప్రజలు ఆయన్ని విశ్వసిస్తున్నారని చెప్పారు. గతంలో జగన్మోహన్ రెడ్డి చంద్రబాబు నాయుడు కంటే ఎక్కువ చేస్తానని మాయ మాటలు చెబితే ప్రజలు విశ్వసించి మోసపోయారన్నారు.

## సిబిఐ న్యాయస్థానం జడ్జి బదిలీని నిలిపివేయాలని కోరాం

జగన్మోహన్ రెడ్డి పై కొనసాగుతున్న కేసులను త్వరితగతిన విచారించాలని, కేసుల విచారణ ఆలస్యం కాకుండా అవసరమైతే వేరే రాష్ట్రానికి బదిలీ చేయాలని కోరుతూ గతంలోనే సుప్రీంకోర్టును ఆశ్రయించడం జరిగిందని రఘురామకృష్ణం రాజు తెలిపారు. ఏడాదిన్నర క్రితమే 1170 సార్లు జగన్మోహన్ రెడ్డి కేసుల విచారణకు కోర్టుకు హాజరు కాకుండా వాయిదాలను కోరారన్నారు.

కేసుల విచారణకు ఆయన కోర్టుకు వెళ్లడమే మానేశారని సుప్రీంకోర్టుకు విన్నవించినట్లు తెలిపారు. పిటిషన్ విచారించి, సిబిఐ ని కౌంటర్ పిటిషన్ దాఖలు చేయమని జస్టిస్ సంజీవ్ ఖన్నా ఆదేశించారన్నారు. 2013లో జగన్మోహన్ రెడ్డి కేసుల విచారణ మొదలైనప్పటి నుంచి ఇప్పటికే ఆరు మంది న్యాయమూర్తులు బదిలీ అయ్యారని సిబిఐ తన కౌంటర్లో పేర్కొంది. రెడ్డొచ్చే ఆట మొదలు అన్నట్టు... పరిస్థితి తయారయ్యిందని, జగన్మోహన్ రెడ్డి కేసులను విచారించడానికి రాష్ట్రంలో ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేసి, రోజువారి విచారణకు ఆదేశించాలని సిబిఐ కోరింది.

పొరుగు రాష్ట్రానికి కేసులు బదిలీ చేస్తే, సాక్షులు అంతా ఒక్క రాష్ట్రాలకు వెళ్లాలంటే ఇబ్బందని తెలియజేసింది అన్నారు. సుప్రీంకోర్టులో సిబిఐ కౌంటర్ పిటిషన్ దాఖలు చేసిన వెంటనే, తెలంగాణ హైకోర్టు సిబిఐ న్యాయమూర్తిని బదిలీ చేస్తూ ఆదేశాలను జారీ చేసిందన్నారు.

ఈ కేసుల విచారణ పూర్తి అయ్యేవరకు సిబిఐ న్యాయమూర్తి బదిలీ ఆదేశాలను నిలిపివేయాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసినట్లు రఘురామకృష్ణం రాజు తెలిపారు. ఈ పిటిషన్ పై సుప్రీం కోర్టు సానుకూలంగా స్పందించి, మధ్యంతర ఉత్తర్వులు జారీ చేస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## ఇండిపెండెంట్ అభ్యర్థి కాదు... ఆయన ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థి

ఉండి అసెంబ్లీ నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్థిగా ప్రచారం చేసుకుంటున్న శివరామరాజు ఇండిపెండెంట్ అభ్యర్థి కాదని, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారని రఘురామ కృష్ణంరాజు గుర్తు చేశారు. ప్రజల్ని తప్పు దోవ పట్టించే విధంగా తనకు తాను స్వతంత్ర అభ్యర్థిగా ప్రచారం చేసుకుంటున్నారన్నారు.

ఒకవైపు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు, మరొకవైపు కలిదిండి రామచంద్ర రాజు ఫోటోలను తన పోస్టర్లపై ముద్రించడం ఆశ్చర్యంగా ఉందన్నారు. ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ వామపక్ష భావజాలం కలిగిన పార్టీ అని, ఆ పార్టీ తరఫున పోటీ చేస్తున్న శివరామరాజు వామపక్ష భావాలున్న నాయకుల ఫోటోలను తన పోస్టర్లపై ముద్రించికోవాలన్నారు. అంతేకానీ ఇంకా తాను తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుడునని నమ్మించేందుకు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్టీ రామారావు ఫోటోను ముద్రించడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

2009లో శివరామరాజు ఎమ్మెల్యేగా పోటీ చేసిన తర్వాత కలిదిండి రామచంద్ర రాజు అబ్బాయి శ్రీనివాసరాజుకు 2014లో పోటీ చేసే అవకాశాన్ని కల్పిస్తానని చెప్పి, చివరకు సీటును అమ్ముకున్నారన్నారు.చివరకు తన పదవీకాలంలో ఏఎంసి మార్కెట్ చైర్మన్ పదవిని కూడా కాసులకు అమ్మేసుకున్నారని ఉండి ప్రాంత ప్రజలు చెబుతున్నారన్నారు.

ఎమ్మెల్యే అభ్యర్థి విషయంలో కలిదిండి రామచంద్ర రాజు, అబ్బాయికి దారుణమైన అన్యాయం చేసి ఇప్పుడు ఆయన ఫోటో వేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఎన్టీ రామారావు నేషనల్ ఫ్రంట్ స్థాపించి జాతీయ పార్టీలతో పొత్తులు కుదుర్చుకున్నప్పుడు కూడా ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తో పొత్తు పెట్టుకోలేదన్నారు.

## శివరామరాజుపై రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు

ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తరఫున నామినేషన్ దాఖలు చేసి, స్వతంత్ర అభ్యర్థిగా ప్రచారం చేసుకుంటున్న శివరామరాజుపై ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేసినట్లు రఘురామకృష్ణం రాజు తెలిపారు. శివరామరాజుపై తగిన చర్యలు తీసుకుంటామని రిటర్నింగ్ అధికారి హామీ ఇవ్వడం జరిగిందన్నారు.

గుర్తింపు పొందిన ఒక పార్టీ తరఫున అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసి, స్వతంత్ర అభ్యర్థిగా ప్రచారం చేసుకుంటున్న వ్యక్తిపై పై ఎన్నికల రిటర్నింగ్ అధికారి విచారణ జరిపి అనర్హుడిగా ప్రకటించే అవకాశం ఉందని, శాశ్వతంగా ఎన్నికల్లో పోటీ చేయకుండా బహిష్కరించే అవకాశం కూడా లేకపోలేదని రఘురామకృష్ణం రాజు తెలిపారు.

వైకాపా ఆర్థిక సహాయం, సాక్షి దినపత్రిక మద్దతుతో శివరామరాజు ప్రజలని మభ్య పెట్టే విధంగా చేస్తున్న ప్రచారాన్ని ప్రజలకు వివరించడానికే తప్ప, ఆయనకు ఓట్లు పడతాయని ఇదంతా చెప్పడం లేదని రఘురామకృష్ణంరాజు తెలిపారు.

అంబేద్కర్, అల్లూరి విగ్రహాలకు దండలు వేస్తున్నాను... నాలుగు కూడళ్లలో ప్రజలతో మమేకమవుతున్నాను

ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎక్కడ అంబేద్కర్ విగ్రహం, అల్లూరి సీతారామరాజు విగ్రహం కనిపించినా వాహనం దిగి వెళ్లి పూలమాలలు వేసి ఆ మహానుభావులకు నివాళులు అర్పిస్తున్నానని రఘురామ కృష్ణంరాజు తెలిపారు. నాలుగు కూడళ్లలో ప్రజలతో మమేకమవుతున్నాను. ఎండలు సైతం లెక్కచేయకుండా ఇంటింటికి ప్రచారాన్ని నిర్వహిస్తున్నాను. అయినా ఇవేమీ సాక్షి దినపత్రిక కంటికి కనిపించడం లేదని రఘురామ కృష్ణంరాజు విమర్శించారు.

వ్యాన్‌లో నుంచి నేను దిగలేకపోతున్నానని సాక్షి దినపత్రికలో రాయడం హాస్యాస్పదంగా ఉందన్నారు.. తమ పార్టీ అభ్యర్థుల గురించి సాక్షి దినపత్రిక రాయడం లేదన్న ఆయన, పివిఎల్ నరసింహారాజు పేలుతున్న అవాకులు, చవాకులకు గురించి రాస్తున్నారన్నారు. కళ్ళెదురుగా దారుణమైన పరాభవం కనిపిస్తుంటే మతిభ్రమించి సాక్షి దినపత్రిక అడ్డగోలు రాతలు రాస్తుందన్నారు.

అక్రమ సంబంధం గురించి అంతగా బయట పెట్టుకోవడం మంచిది కాదని, సక్రమ సంబంధానికి కూడా ప్రాధాన్యత ఇవ్వాలంటూ రఘురామ కృష్ణంరాజు సెటైర్ వేశారు.

పివిఎల్ నరసింహారాజు గురించి రాస్తే బాగుంటుందని ఆయన సాక్షి దినపత్రిక యాజమాన్యానికి తెలిపారు. అంతేకానీ ఏకపక్ష రాతల ద్వారా ప్రజలని మభ్య పెట్టాలనుకుంటే, ప్రజలు మోసపోరని సాక్షి దినపత్రిక యాజమాన్యం గుర్తించాలన్నారు.




జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
7
డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 03, మే 2024




## సర్వజనుల సంక్షేమమే
# కూటమి మేనిఫెస్టో ధ్యేయం

- ప్రజల ఆస్తులు లాక్కునే మాఫియా ప్రభుత్వాన్ని తరిమికొట్టాలి
- ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో భూములు కబ్జా చేస్తున్నారు
- సత్తెనపల్లి టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ

**సత్తెనపల్లి, మహానాడు:**
సర్వజనుల సంక్షేమమే ధ్యేయంగా రూపొందించిన కూటమి మేనిఫెస్టోపై ప్రజల్లో విశేష ఆదరణ వస్తోందని సత్తెనపల్లి టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు.

సత్తెనపల్లి రూరల్ మండలం పాకాలపాడు గ్రామంలో గురువారం సత్తెనపల్లి టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రచారంలో ఆయనకు గ్రామస్తులు తప్పెట్లతో స్వాగతం పలికారు. ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు పంచి ఎన్నికల మేనిఫెస్టో గురించి వివరించారు. ఈ సందర్భంగా కన్నా రాష్ట్ర ప్రభుత్వ వైఖరిపై నిప్పులు చెరిగారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో లక్షలాది ఎకరాల ప్రజల భూములు కబ్జా చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో ప్రజలు తీవ్రంగా నష్టపోయారని, ప్రజలు సైకో పాలనను తరిమికొట్టేందుకు సిద్ధంగా ఉన్నారని ఫ్యాన్ రెక్కలు విరగడం ఖాయ మన్నారు. సత్తెనపల్లి నియోజకవర్గంలో ఐదేళ్లలో అభివృద్ధి లేక అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడ్డారు. మరో వైపు శాండ్, ల్యాండ్, మైన్, వైన్, మాఫియాతో దోపిడీ జరిగింది. అందుకే



జగన్ ప్రభుత్వంపై జనంలో తిరుగుబాటు మొదల్కొంది. రాష్ట్రాన్ని కాపాడేందుకు కూటమిని గెలిపించేందుకు సిద్ధమయ్యారని పేర్కొన్నారు.

కూటమి ప్రభుత్వంలో రాష్ట్రాన్ని, నియోజకవర్గాన్ని అభివృద్ధి వైపు పరుగులు పెట్టించేందుకు ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా శ్రీకృష్ణదేవరాయలును సైకిల్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచారంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

### కోడెల శివప్రసాద్‌కు నివాళి

సత్తెనపల్లి పట్టణం రఘురామ్ నగర్ ప్రజావేదికలో గురువారం నవ్యాంధ్రప్రదేశ్ తొలి స్పీకర్, మాజీ మంత్రి, పల్నాడు అభివృద్ధి ప్రదాత కోడెల శివప్రసాద్ జయంతి సందర్భంగా సత్తెనపల్లి టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# వినుకొండలో ఏటా 2 వేల మందికి ఉద్యోగాలు

- ఏడాదికోసారి 20 కంపెనీలతో జాబ్‌మేళాలు
- నిరుద్యోగులను మోసగించిన జగన్‌ను ఇంటికి పంపాలి
- టీడీపీ అభ్యర్థి జి.వి.ఆంజనేయులు
- బొల్లాపల్లి మండలంలో విస్తృత ప్రచారం

**వినుకొండ, మహానాడు:**
వినుకొండ నియోజకవర్గంలో ఏటా కనీసం 2 వేల మందికి పైగా ఉద్యోగాలు కల్పిస్తామని టీడీపీ అభ్యర్థి జి.వి.ఆంజనేయులు హామీ ఇచ్చారు. ప్రభుత్వం ద్వారా కల్పించే ఉద్యోగాలకు ఇవి అదనమని తెలిపారు. వినుకొండలో ఏడాదికోసారి 20 కంపెనీలు తీసుకొచ్చి ఉద్యోగ మేళాలతో యువతకు అండగా ఉంటామన్నారు. గురువారం బొల్లాపల్లి మండలంలో ఆయన ప్రచారం నిర్వహించారు. పలుకూరు, రామాపురం, లక్ష్మీపురం తండా, సోమ్లావాగు తండాలో పర్యటించారు. లక్ష్మీపురం తండాలో గిరిజనులు, సుగాలీలు సంప్రదాయ నృత్యాలతో స్వాగతం పలింకారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగన్ మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాలను మోసం చేశారన్నారు. చంద్రబాబు గతంలో 6.5 లక్షల ఉద్యోగాలు, 11 లక్షల మందికి రాయితీ రుణాలతో ఉపాధి కల్పించారని వివరించారు. నాడు 12 డీఎస్సీలు వేస్తే జగన్ ఒక్క డీఎస్సీ కూడా పెట్టలేదన్నారు. ఈసారి చంద్రబాబు 20 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించబోతు న్నారని, ఉద్యోగాలు వచ్చే వరకు నెలకు రూ.3 వేల చొప్పున నిరుద్యోగ భృతి అందిస్తామని తెలిపారు. ఐదేళ్లలో ఎమ్మెల్యే బొల్లా ఒక్కరికి కూడా ఇల్లు, మరుగుదొడ్డి ఇవ్వలేదని విమర్శించారు. పేదలకు



సెంటు స్థలాల పేరిట బొల్లా దోచుకున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం రాగానే పేదలకు 2 సెంట్ల స్థలం ఇచ్చి ఎన్టీఆర్ కాలనీలు నిర్మిస్తామని.. ఇల్లు లేని పేదలకు తామే నిర్మించి ఇస్తామని తెలిపారు. వరికపూడిశెల ప్రాజెక్టుకు లావు శ్రీకృష్ణదేవరాయలు అనుమతులు తీసుకొచ్చారని, అలాంటి మంచి వ్యక్తిని ఆదరించాలని, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని కోరారు. బొల్లాని చిత్తుచిత్తుగా ఓడిరచాలని పిలుపునిచ్చారు.



# దొనకొండలో తాగునీటి సమస్య పరిష్కరిస్తా

- పారిశ్రామిక అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి
- దర్శి టీడీపీ అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి

**దర్శి, మహానాడు:**
దొనకొండ మండలం ఇండ్లచెరువు, భూమనపల్లి, రుద్ర సముద్రం, రామాపురం గ్రామాలలో గురువారం దర్శి టీడీపీ అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమెతో పాటు నియోజకవర్గ టీడీపీ యువ నాయకుడు పమిడి రమేష్ ఉన్నారు. గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ మండలంలో వలసలను నివారించి ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారు. దొనకొండ మండలంలో తాగునీటి కష్టాలను నేను అర్థం చేసుకున్నాను. వెలు గొండ ప్రాజెక్టు ద్వారా దొనకొండకు నీటిని తెచ్చి శాశ్వతంగా తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు శాయశక్తులా కృషిచేస్తానని తెలిపారు. ప్రతి ఇంటికి కొళాయి అందించేందుకు కూటమి మేనిఫెస్టోలో టీడీపీ అధినేత మాట ఇచ్చారని పేర్కొన్నారు. దొనకొండ ప్రాంతంలో పారిశ్రామిక అభివృద్ధికి ప్రణాళికబద్ధంగా ముందుకు వెళ్లాలని నేను దృఢ సంకల్పంతో ఉన్నానని...దొనకొండ ప్రాంతం నుంచి ఏ ఒక్కరు వలస పోకుండా ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకుంటానని భరోసా ఇచ్చారు.

గొట్టిపాటి వారసురాలిగా నాలుగోతరం నుంచి దర్శి ప్రజలకు సేవ చేయడానికి వచ్చాను..ఒక డాక్టర్‌గా ప్రజల బాధలు తెలుసు..ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటేసి తనను ఆదరించాలని విజ్ఞప్తి చేశారు.

ఈ ప్రచారంలో దొనకొండ మండల పార్టీ అధ్యక్షుడు నాగులపాటి శివకోటేశ్వరరావు, మండలంలోని టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.



# బీసీలకు అవకాశాలు కల్పించింది టీడీపీ ప్రభుత్వమే

- వారికి అన్నివిధాలా అండగా ఉంటాం
- జగన్ పాలనలో వారికి ప్రాధాన్యం శూన్యం
- గుంటూరు ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్

**తెనాలి, మహానాడు:**
తెనాలి రాధాకృష్ణ కళ్యాణ మండపంలో గురువారం జయహో బీసీ కార్యక్రమం జరిగింది. తెనాలి నియోజకవర్గ నాయకులతో పాటు గ్రామ, మండల స్థాయి టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు. గుంటూరు టీడీపీ ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ పార్టీ పెట్టిన దగ్గర నుంచి బీసీలు, రజకులు అండగా ఉన్నారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో వారికి రాజకీయంగా ప్రాధాన్యం ఇచ్చి అవకాశాలు కల్పించిన విషయాన్ని గుర్తు చేశారు. జగన్ తన పాలనలో ఐదుగురు డిప్యూటీ సీఎంలు, మంత్రులను ప్రకటించారు. కానీ ఆ పదవుల్లో ఉన్న ఏ ఒక్క నాయకుడు వల్ల అయినా ప్రజలకు ఉపయోగం జరిగిందా? ఆ నాయకులు జగన్ దగ్గరకు వెళితే కూర్చోడానికి కనీసం కుర్చీ కూడా ఉండదు. వైసీపీలో అయోధ్య రామిరెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, పెద్దిరెడ్డి వంటి వారిని తప్ప చెప్పుకోదగ్గ ఒక్క బీసీ నాయకుడిని కూడా ఆ పార్టీ తయారు చేయలేక పోయిందంటే బీసీలపై వారికి ఎంత గౌరవం ఉందో అర్థమవుతుందన్నారు. తెనాలి జనసేన అభ్యర్థి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ బలహీనవర్గాల కోసం పోరాడిన నాయకులు ఎందరో తెనాలిలో ఉన్నారు. ఎన్నికల సమ యంలో వాగ్దానాలు ఇచ్చే ఇతర నాయకుల్లా కాకుండా చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ ఇద్దరు కలిసి సమష్టిగా పలు నిర్ణయాలు తీసుకున్నారు.

టీడీపీ హయాంలో బీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేసి వారి సంక్షేమానికి పాటుపడ్డారు. జగన్ ప్రభుత్వం కులాల వారీగా కార్పొరేషన్లను విడగొట్టి కులాల మధ్యన చిచ్చులు పెట్టే ప్రయత్నం చేసిందని విమర్శించారు. బీసీ నాయకులు మాట్లాడుతూ బీసీలు, రజకులను ప్రోత్సహించింది టీడీపీ అని తెలిపారు. రజకుల జీవనోపాధి కోసం చెరువులు పూడికలు తీసి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని అంటున్నారు. అయితే నేటి సాంకేతిక విధానాన్ని ఉపయోగించి జీవనోపాధి కల్పించేలా మిషనరీ అందించాలని కోరారు.

## ఎన్నారైల తరపున విదేశాల్లో
# రాష్ట్ర యువతకు లక్ష ఉద్యోగాలు

- ప్రవాస భారతీయ తెలుగుదేశం ప్రతినిధుల హామీ
- టీడీపీ అభ్యర్థి జి.వి.ఆంజనేయులు తరపున ప్రచారం

**వినుకొండ, మహానాడు:**
ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా ప్రజలకు చంద్రబాబు ఇచ్చిన 20 లక్షల కొలువుల హామీ మేరకు కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే రాష్ట్ర యువతలో కనీసం లక్షమందికి విదేశాల్లో ఉద్యోగాలు కల్పిస్తామని ఎన్నారై తెలుగుదేశం ప్రతినిధులు హామీ ఇచ్చారు. యువతలో నైపుణ్యాలు పెంచి యూరప్, అమెరికా, గల్ఫ్ సహా వివిధ దేశాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని వివరించారు.

కొద్దిరోజులుగా రాష్ట్రంలో ఎన్‌రైజ్ ఏపీ పేరుతో ఊరూరా ప్రచారం నిర్వహిస్తోన్న ఎన్నారై టీడీపీ ప్రతినిధులు గురువారం వినుకొండ కూటమి అభ్యర్థి జీవీ ఆంజనేయులును కలిశారు.

బొల్లాపల్లి మండల ప్రచారంలో సంఫీభావం తెలిపారు. ఆ సందర్భంగా ఏపీ యువతకు లక్ష విదేశీ ఉద్యోగాల పోస్టర్లను జీవీ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జీవీ ఆంజ నేయులు మాట్లాడుతూ మంచి ప్రభుత్వం ఉంటేనే రాష్ట్రానికి, యువతకు మంచి భవిష్యత్తు ఉంటుంద న్నారు. ఇంతమంది ఎన్నారైలు ప్రచారానికి తరలిరావడం గతంలో ఎప్పుడూ చూడ లేదన్నారు. ఈ రాష్ట్రంపై ప్రేమ.. ఇక్కడి అధ్వాన పరిస్థితులపై కసితోనే వారంతా వస్తున్నారని స్పష్టం చేశారు. నిరుద్యోగ సమస్య కీలకాంశం కావడంతో విదేశాల్లోనూ తెలుగు యువతకు లక్ష ఉద్యోగాలు అనే సంకల్పం తీసుకున్నామన్నారు. ఎన్నారైల్లో కనీసం 5 వేల మంది తమ సంస్థల్లో ఏడాది ఐదుగురికి చొప్పున ఐదేళ్ల కాలంలో 20 మందికి ఉపాధి కల్పిస్తే సునాయాసనంగా లక్ష మందికి ఉద్యోగావకాశాలు కల్పించగలుగుతామని పేర్కొన్నారు.

విదేశాల్లో ఉపాధి కల్పనకు దోహదపడే విధంగా




తెలుగుదేశం పార్టీ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ చాలా కాలంగా నిర్వహిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నారైలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించిన గొట్టిపాటి లక్ష్మి

**దర్శి,మహానాడు:**
ఈ నెల 4న శనివారం దర్శిలో చంద్రబాబు ప్రజాగళం జరగనున్న దృష్ట్యా దర్శిలోని పొదిలి రోడ్డులో హెలిప్యాడ్ ప్రాంతాన్ని దర్శి టీడీపీ అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి, లలిత్‌సాగర్, మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, పిచ్చయ్య, చిట్టెం వెంకటేశ్వర్లు, దారం సుబ్బారావు, పుల్లలచెరువు సత్యనారాయణ, కర్ణ శీను, సంగు కొండలు, మాగం సుబ్బారావు, సంగు చంద్ర, నారపుశెట్టి శ్రీను పరిశీలించారు. ఇప్పటికే పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లు పూర్తయ్యాయి. చంద్రబాబు పొదిలి రోడ్డులోని హెలిప్యాడ్ నుంచి రోడ్ షోతో ఉదయం 10 గంటలకు గడియా ర స్తంభం వద్ద జరిగే బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారని నాయకులు తెలిపారు.





8

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 03, మే 2024

# నీ బతుకు చెడ...వీటికి సమాధానం చెప్పు?

- అభిమానులను దోచుకున్న చరిత్ర మెగా కుటుంబానిది కాదా?
- కాపులను అడ్డం పెట్టుకుని సంపాదించుకోలేదా?
- హెలికాప్టర్, ప్రత్యేక విమానాలు ఎక్కడివి?
- పిఠాపురం ప్రచారంలో నీ కుటుంబమేది?
- పవన్‌కళ్యాణ్‌కు పోతిన మహేష్ బహిరంగ లేఖ



విజయవాడ, మహానాడు:

ఇటీవల టికెట్ రాక జనసేన నుంచి వైసీపీలో చేరిన పోతిన మహేష్ మరోసారి జనసేన అధినేత పవన్‌కళ్యా ణ్‌పై పలు ప్రశ్నలు సంధిస్తూ రెచ్చిపోయారు. తన ప్రశ్నలకు సమాధానం చెప్పాలంటూ గురువారం పవన్‌క ళ్యాణ్‌కు బహిరంగ లేఖ రాశారు. మెగా కుటుంబానికి అభిమానుల దగ్గర నుంచి అన్ని తీసుకోవడమే..ఇవ్వడం తెలియదు. మెగా కుటుంబంలో జరిగిన ఏ ఒక్క శుభకార్యానికి అయినా అభిమా నులకు ఏనాడైనా ఒక ఇస్తరాకులో ప్లేటు భోజనమైన పెట్టారా? శు భకార్యాలకు సంబంధించిన వీడియోలను యూట్యూబ్లో పెట్టి వ్యాపారం కూడా చేసుకుంటారు. కానీ పిఠాపురానికి మాత్రం గుంపులు గుంపులుగా వచ్చేస్తారు. మీరు ప్రజలకు ముఖ్యంగా కాపు సామాజిక వర్గానికి, కాపు యువతకు ఎప్పుడైనా.. ఏమైనా చేశారా? వాళ్లను అడ్డం పెట్టుకుని అన్నీ సంపాదిం చుకుంటారు.

### విమానం, హెలికాప్టర్ ఎక్కడివి...

పవన్‌కళ్యాణ్ ఐదేళ్లుగా తమరు వినియోగిస్తు న్న ప్రత్యేక విమానం, హెలికాప్టర్ ఖర్చుల గురించి ఎన్నికల అఫిడవిట్‌లో ఎందుకు చూపులేదు. ఇవి మీ సొంతమా లేక బినామీల ద్వారా కొనిపించి వాడుతున్నారా? అద్దెకు తీసుకుని చెల్లింపులు చేస్తున్నట్లు డ్రామాలు చేస్తున్నారా? విమాన రంగంలో కూడా పవన్‌కళ్యాణ్‌కు వాటాలు ఉన్నాయా? ఒక బినామీ కంపెనీ ద్వారా తమరు కొనుగోలు చేసి అందులో డైరెక్టర్‌గా వినయ్, విశ్వప్రసాద్‌లను నియామకం చేశారా? సామాన్య మధ్య తరగతికి (ఈ మధ్య ఉపన్యాసాల్లో చెబుతున్నారు) చెందిన మీరు ప్రత్యేక విమానాల్లో నిరంతరం ప్రయాణించేంత లగ్జరీ జీవితానికి డబ్బులు ఎక్కడి నుంచి వస్తున్నాయి? అని ప్రశ్నించారు.

### కాపుల చానళ్లను ఎందుకు ఎదగనివ్వరు...

కాపు సామాజికవర్గానికి చెందిన ప్రైమ్ 9 చానల్ రఘువీర్‌కు ఎందుకు విలువ ఇవ్వరు. 99 టీవీ చానల్ తోట సత్యనారాయణ, నెంబర్ 1 చానల్ సుధాకర్‌నాయుడుకు ఏనాడైనా మీరు సరైన రీతిలో మద్దతు ఇచ్చారా? కాపు సామాజికవర్గం వారు ప్రారంభించిన ఈ చానళ్లకు ఎందుకు అండగా నిలవలేదు.

ఇదే సందర్భంలో కొన్ని వేరే చానళ్లపై మహాప్రేమ ఎందుకు చూపెడుతున్నారు? కాపు సామాజికవర్గం వారు ఏర్పాటు చేసిన చానళ్లను ఎందుకు ఎదగనివ్వరు?

### విరాళాల దాతల గురించి చెప్పరు... చిరంజీవిని పబ్లిసిటీ చేస్తారా?

దాతలు, ఎన్‌ఆర్‌ఐలు ఇంకా చాలామంది జనసేన పార్టీకి పవన్‌కళ్యాణ్ చేతుల మీదుగా విరాళాలు ఇచ్చారు. వారి గురించి పవన్‌కళ్యాణ్ ఎప్పుడూ సరిగ్గా మాట్లాడలేదు. కానీ, మీ అన్న చిరంజీవి దగ్గర తీసుకున్న చెక్కును గదిలో తీసు కోవచ్చు కదా...ఎందుకు ప్రచారం చేశారు?

### ఫోన్ నెంబర్లు ఎందుకు మారుస్తారు... పిఠాపురంలో నీ కుటుంబమేది?

ప్రతి 10 –15 రోజులకు ఫోన్ నెంబర్లు ఎందుకు మారుస్తారు? దానికి కారణం ఏంటి? మీ దగ్గర ఏ నెం బరు ఒకటి స్థిరంగా ఉండదంట కదా? కారణాలేంటి గతం తమరిని వెంటాడుతుందనా లేక అభద్రతా భావమా? ఎన్నికల ప్రచా రంలో భాగంగా పులివెందులలో వై.ఎస్.భారతి, కుప్పంలో భువనేశ్వరి, మంగళగిరిలో బ్రాహ్మణి ప్రచారం చేస్తున్నారు. మరి పిఠాపురంలో నీకు ఎవరు ప్రచారం చేస్తున్నారు? అని ప్రశ్నించారు. చీ.. నీ బతుకు చెడ అంటూ మండిపడ్డారు.

# ఎన్ని అబద్ధాలు ప్రచారం చేసినా కూటమిదే గెలుపు

- ఓటమి భయంతో జగన్ నాటకాలు
- టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాబు రాజేంద్రప్రసాద్



పెనమలూరు, మహానాడు:

పెనమలూరు నియోజకవర్గం ఉయ్యూరు మండలం ముదునూరు గ్రామంలో నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి బోడె ప్రసాద్‌తో పాటు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాబు రాజేంద్రప్రసాద్ గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ జగన్ ఓటమి భయంతో అబద్ధపు ప్రచారాలకు దిగాడని, అభివృద్ధి అనే పదానికి అర్థం తెలియని ఆయన మన రాష్ట్ర ముఖ్య మంత్రి కావడం మన దురదృష్టకరమన్నారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలు ఎన్నికల కోసం వెయ్యి కళ్లతో ఎదురుచూస్తున్నా రని, జగన్, వైసీపీని ఆంధ్ర రాష్ట్ర పొలిమేరల వరకు తరిమితరిమి కొడతారని స్పష్టం చేశారు. పెనమలూరు టీడీపీ అభ్యర్థి బోడె ప్రసాద్‌కు సైకిల్ గుర్తుపై, మచిలీపట్నం పార్లమెంట్ అభ్యర్థి వల్లభనేని బాలశౌరికి గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# జగన్ దృష్టిలో అభివృద్ధికి తావు లేదు...

- అందుకే ప్రజల్లో విశ్వాసం కోల్పోయారు
- ప్రవాసాంధ్రుల సహకారంతో మంచి చేస్తా
- తెనాలి అపార్ట్‌మెంట్ వాసులతో పెమ్మసాని

తెనాలి, మహానాడు:

తెనాలి చెంచుపేటలో నివసించి అపార్ట్‌మెంట్ వాసులతో గురువారం జరిగిన ఆత్మీయ సమావేశంలో గుంటూరు పార్లమెంటు టీడీపీ అభ్యర్థి డాక్టర్ పెమసాని చంద్రశేఖర్, జనసేన తెనాలి అభ్యర్థి నాదెండ్ల మనోహ ర్ పాల్గొన్నారు. పెమ్మసాని మాట్లాడుతూ జగన్ పరిపాలనలో రాష్ట్రంలో విచిత్ర స్థితి ఏర్పడిరది. జగన్ దృష్టిలో రోడ్లకు, వంతెనలకు, తాగునీళ్లకు చోటు లేదు. ప్రజల మౌలిక సదుపాయాలు అంటే తమకు సంబంధం లేదన్నట్టు ఈ వైసీపీ ప్రభుత్వం పనిచేస్తుంది. అందరిలాగే అవి చేస్తాను... నిర్మిస్తానని కబుర్లు చెప్పకూడదు. కూటమి ఏర్పడ్డాక ప్రజల్లో నమ్మకం పెరిగింది. మనోహర్ నేతృత్వంలో ఖచ్చితంగా అభివృద్ధి చేసి చూపిస్తాం. ఎన్నికలు వస్తుండగా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను ఈ ప్రభుత్వం ఎందుకు తీసుకొచ్చిందో జగన్‌కే తెలియాలి.

ఆ చట్టం అమల్లోకి వస్తే సజ్జల, ఆళ్ల రామకృష్ణారెడ్డి, వై.వి.సుబ్బారెడ్డి వంటి వాళ్లు న్యాయమూర్తులుగా తయా రవుతారేమో? అందుకే ప్రజలందరూ ఏకతాటిపైకి వచ్చి ఈ యాక్టును వ్యతిరేకించాలని కోరారు. కిలారు రోశయ్య చేసిన అవినీతి వల్ల జగన్ ఏది చెప్తే అది చేయాల్సిన దుస్థితికి దిగజారారు. నేను, చంద్రబాబు, లోకేష్ ఉన్నంతవరకు ఈ అమరావతిని అడుగు కూడా కదిలించలేరు. నేను పల్నాడు ప్రాంతంలో పుట్టిన వాడిని. ఈ బెదిరింపులు, బాంబులు చూస్తూనే పెరిగాను. నేను కేవలం అభివృద్ధి చేయాలన్న కాంక్షతో మాత్రమే నా సొంత గడ్డపై అడుగుపెట్టాను. గుంటూరు జిల్లా దాటి ఇతర దేశాలలో స్థిరపడ్డ ప్రవాస ఆంధ్రుల సహకారంతో ఇక్కడ అభివృద్ధి చేయించాలని దృఢ సంకల్పంతో ముందుకు వచ్చాను. రాబోయే 30 ఏళ్లలో నా వల్ల ఈ ప్రాంతానికి మంచే జరుగుతుందని హామీ ఇచ్చారు.

### తెనాలిలోనే ఉద్యోగావకాశాలు



నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ తెనాలికి సంపూర్ణంగా రక్షిత మంచినీటి పథకం అందించాలని నేను ఎమ్మెల్యేగా ఉండగా విజయవాడ నుంచి పైపులైన్లు వేశాం. రోజుకు 30 లక్షలలీటర్లు నీరు అందేలా అప్పట్లోనే ప్రణాళికలు రచించాం. కానీ నేడు రోజుకు 12 లక్షల లీటర్లు కూడా అందడం లేదన్నారు. నేడు తెనాలి నుంచి విజయవాడ, గుంటూరుకు వెళ్లాలంటే ప్రయాణికుల, నడుములు విరిగిపోయే పరిస్థితి ఏర్పడిరదన్నారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారు. విద్యా వంతులైన మన బిడ్డలు ఇకనుంచి ఇతర ప్రాంతాలకు, దేశా లకు వెళ్లాల్సిన పనిలేదు. మన తెనాలిలోనే ఉద్యోగ అవకా శాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ఆదాయం పెంచి సంక్షేమం అందిస్తాం

### సత్తెనపల్లి టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ

సత్తెనపల్లి, మహానాడు

సత్తెనపల్లి రూరల్ మండలం గర్నెపూడి, పెద్దమక్కెన గ్రామాలలో గురువారం టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారా యణ ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కూటమి సూపర్ సిక్స్ పథకాలు, మేనిఫెస్టో బ్లాక్ బాస్టర్ హిట్ అవడంతో జనం వైసీపీకి ఓట్లు వేయరని తెలిసిపోయింది. నకిలీ రత్నాల మేనిఫెస్టోతో జగన్ రెడ్డి చేతులెత్తేశాడు. కూటమి ప్రభుత్వం యొక్క మేనిఫెస్టోతో పేదలకు లబ్ధి చేకూరుతుంది. గడిచిన ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్ కు ఒక పరిశ్రమ కూడా రాలేదు. అభివృద్ధి లేదు..ఉపాధి లేదు. యువత జీవితం అంధకారంలోకి పోయింది. జగన్ ఐదేళ్ల పాలంలో విధ్వంసం తప్ప అభివృద్ధి ఎక్కడా లేదు. చెప్పేవన్నీ అబద్ధాలు...చేసేవన్నీ డ్రామాలు. భూ రక్షణ చట్టం ప్రమాదకరమైనది. ఆ చట్టం వస్తే మీ భూమి, ఆస్తులు వారి పేర్లతో రాసుకుం టారు. అందుకే వైసీపీని సాగనంపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# అభివృద్ధా... అదెక్కడ గోపిరెడ్డీ?

- నియోజకవర్గంలో ఏ మూలనైనా తట్ట మట్టి వేశావా?
- ఉన్న మట్టి, మశానం మొత్తం అమ్మేసుకున్నావుగా...
- ఈడ్చి కొట్టేందుకు నరసరావుపేట ప్రజలు సిద్ధం
- టీడీపీ అభ్యర్థి చదలవాడ అరవిందబాబు

నరసరావుపేట, మహానాడు:

అభివృద్ధి సంక్షేమం అంటూ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి చెప్పే ముందు కాస్త ఆలోచించుకోవడం ఉత్తమమని నరసరావుపేట టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చదలవాడ అరవిందబాబు ఎద్దేవా చేశారు. ఏ గడప చూసినా, ఏ వీధిలో చూసినా గోపిరెడ్డి చేసిన భూ కబ్జాలకు బలైపోయిన కుటుంబాలే కనిపిస్తున్నాయన్నారు. సంక్షేమ పథకాల గురించి మాట్లాడే కనీస అర్హత కూడా లేని ఏకైక వ్యక్తి జగన్ రెడ్డి అని దుయ్యబట్టారు. నియోజకవర్గం, రాష్ట్రం లో ఏమూలనైనా కనీస అభివృద్ధి చేశారా అని ప్రశ్నించారు. గురువారం విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐదేళ్లలో ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వకుండా యువతను దగా చేశారన్నారు. వాలంటీర్ల పేరుతో పేదలను బెదిరిస్తున్నారు. రాష్ట్రంలో వేలాది ఎకరాల ప్రభుత్వ, ప్రైవేటు భూములను జగన్ రెడ్డి ముఠా కబ్జా చేసింది. నియోజకవర్గంలో గోపిరెడ్డి చేసిన కబ్జాల గురించి చెప్పాల్సిన పనే లేదని విమర్శించారు. పిట్ట గోడ కట్టుకుంటే కూడా కప్పం వసూల్ చేసే గోపిరెడ్డి అభివృద్ధి గురించి మాట్లాడుతుంటే ప్రజలు నవ్వుకుంటున్నా రన్నారు. పేదల భూముల మధ్య జగన్ రెడ్డి బొమ్మ వేసుకున్నారన్నారు. పట్టా పుస్తకాల పై జగన్ రెడ్డి బొమ్మ వేసుకున్నారన్నారు. ఇప్పుడు మరోసారి జగన్ రెడ్డి గెలిస్తే భూములన్నీ వారు కబ్జా చేయడం తథ్యం అన్నారు. ఈ ల్యాండ్ టైటిలింగ్ చట్టం పై చర్చకు సిద్ధమా అని సవాల్ చేశారు. ప్రజల సంపద దోచుకోవడం జగన్ రెడ్డి విధానమైతే..ప్రజలకు సంపద పంచాలనుకోవడం చంద్రబాబు విధానమని వివరించారు. వైసీపీకి రాజకీయ సమాధి నరసరావుపేట నుండే మొదలవుతుందని హెచ్చరించారు. సమావేశంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.



### ప్రజా నాయకుడు కోడెలకు నివాళి

నరసరావుపేట రూరల్: ప్రజానాయకుడు, పల్నాటి పులి, నరసరావుపేట అభివృద్ధి ప్రదాత కోడెల శివప్రసాద్ మన మధ్య లేకపోవడం అత్యంత బాధాకరమని నరసరావుపేట టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చదలవాడ అరవింద బాబు పేర్కొన్నారు. నరసరావుపేట పట్టణంలోని కమ్మ హాస్టల్‌లో కోడెల విగ్రహానికి గురువారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. కోడెల లేని లోటు నియోజకవర్గంలో ఎల్లప్పుడూ కనిపిస్తుందన్నారు. కోడెల ఆశయా లకు అనుగుణంగా నడచుకుంటానని తెలిపారు.

# చంద్రన్న రావాలి...జగన్ పోవాలి

- కూటమితోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యం
- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ
- కూటమికి మద్దతు అభినందనీయం: గొట్టిపాటి లక్ష్మి

దర్శి, మహానాడు:

దొనకొండలో గురువారం సాయంత్రం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి ప్రత్యేక ఆహ్వానితురాలిగా దర్శి టీడీపీ అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి హాజరయ్యారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షు డు మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ చంద్రబాబు మళ్లీ రావాలి...జగన్ రెడ్డి పోవడమే తమ లక్ష్యమని తెలి పారు. ఎన్డీఏ ప్రభుత్వంతోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యమని స్పష్టం చేశారు. జగన్ మాదిగలకు తీరని అన్యాయం చేశారని, మాటమీద నిలబడకుండా అధికారంలోకి వచ్చాక ఎస్సీ వర్గీకరణ బిల్లు సుప్రీంకోర్టులో ఉన్నప్పుడు న్యాయవాదిని కూడా ఏర్పాటు చేయకుండా మోసం చేశాడని వివరించారు. ఎస్సీ నిధులను కూడా దారి మళ్లించారని తెలిపారు. దర్శి నియోజకవర్గంలో కూటమి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మిని, ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డిని గెలిపించాలని మాదిగ, ఎస్సీ, ఎస్టీ, బడుగు బలహీనవర్గాలకు పిలుపునిచ్చారు. గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ బిల్లు టీడీపీతోనే సాధ్యమని, మాదిగల సామాజికన్యాయం కూటమితోనే జరుగుతుందని పేర్కొన్నారు. కూటమికి మద్దతు తెలిపిన మందకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక చంద్రబాబు మాదిగల ఆకాంక్షలు నెరవేరుస్తానని హామీ ఇచ్చారన్నారు. దళిత ద్రోహి జగన్‌ను ఓడిరచి ఎస్సీ వర్గీకరణ బిల్లును సాధించుకుందామని పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని దళిత కాలనీలలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు.



# ఎన్నికల వేళ వైసీపీ మద్యం మాఫియా

- అక్రమంగా తరలిస్తున్న 1200 సీసాల స్వాధీనం
- పిడుగురాళ్లలో అదుపులో ఇద్దరు వైసీపీ కార్యకర్తలు

గురజాల/పిడుగురాళ్ల, మహానాడు:

పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం పిడుగురాళ్లలో స్కార్పియో వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 1200 మద్యం సీసాలను, వైసీపీ మేనిఫెస్టో పత్రాలను గురువారం జిల్లా ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి కల్పశ్రీ పట్టుకున్నారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిడుగురాళ్ల పట్టణంలోని పల్నాడు బార్ నుంచి ఎన్నికల ప్రచారం కోసం మందు తరలిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారం రావడంతో బార్ దగ్గర తనిఖీలు చేసినట్లు వివరిం చారు. అనుమానాస్పదంగా ఉన్న స్కార్పియో వాహనాన్ని తనిఖీ చేయగా సుమారు రూ.3 లక్షల విలువ చేసే 1200 మద్యం సీసాలను గుర్తించి పట్టుకున్నట్లు చెప్పారు. డ్రైవర్‌తో పాటు మరో వ్యక్తిని ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో



కార్యాలయానికి అప్పగించామని తెలిపారు.

ఎన్నికల్లో ఎవరైనా డబ్బు, మద్యం పంపిణీ చేసినట్టు అనుమానం వస్తే జిల్లా ఫ్లైయింగ్ స్క్వాడ్ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. పట్టుబడ్డ ఇద్దరు వైసీపీ సానుభూతిపరులుగా తెలుస్తుంది. వైసీపీ మేనిఫెస్టో పత్రాలను కూడా వాహనంలో ఉన్నాయి.

జనం గుండె చప్పుడు

# మహానాడు

9

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 03, మే 2024



## రావణాసురుడు, బకాసురుడు, నరకాసురుడు, కలగలిపితే

# ఈ జగనాసురుడు

● కడప ప్రజాగళం సభలో నారా చంద్రబాబు నాయుడు

కడప,మహానాడు: కడప రాజకీయం మారుతోంది. కడప గడప గడపలో మార్పు కనిపిస్తోంది. కడప అసెంబ్లీ అభ్యర్థిగా మాధవి రెడ్డి, పార్లమెంటు అభ్యర్థిగా భూపేష్ రెడ్డిని గెలిపించుకోవాలి. కడప రెడ్డమ్మగా పిలుచుకునే మీ మాధవి గారిని భారీ మెజార్టీతో గెలిపించాలి. కడపలో జగన్ రెడ్డి రౌడీయిజాన్ని అణచివేయ డానికి ఈ రెడ్డమ్మే కరెక్ట్. రాయలసీమ నడిబొడ్డునున్న కడప నుండి మాట్లాడుతున్నా. ఏ నాయకుడినైనా నమ్మి ఓటేస్తే అతను ప్రజల జీవన ప్రమాణాలు పెంచాలి. అందరికీ ఆదర్శంగా నిలవాలి.

పోటీ చేసే నాయకులు ప్రజాభిమానం, ప్రజల శ్రేయస్సు కోసం, ప్రశాంతమైన వాతావరణం కల్పించేలా ఉండాలి. కానీ, ఇక్కడ నుండి గెలిచిన సైకో జగన్ ముఖ్యమంత్రి అయ్యాడు. ఒక అహంకారి, సైకో అధికారంలో ఉంటే పరిస్థితి ఎలా ఉంటుందో రాష్ట్రమంతా ఈ రోజు చూస్తోంది. కన్న తండ్రి



రాష్ట్రం నుండి ఇతన్ని తరిమేశాడు. కన్నతల్లికి తిండిపెట్టనోడు రాష్ట్రానికేం చేస్తాడు. కన్న చెల్లికి ఆస్తిలో వాటా ఇవ్వకుండా వేధించినోడు ప్రజలకు మేలు చేస్తాడా? సంస్కారం లేని వ్యక్తి, విధ్వంసకారుడితో రాష్ట్రం నాశనమవుతోంది.

బందిపోటులా మారి.. రాష్ట్రం మొత్తాన్ని ఊడ్చేస్తున్నాడు. గతంలో ఇసుక ఉచితంగా అందిస్తే.. నేడు ఎవరికైనా ఇసుక దొరుకుతోందా? 40 లక్షల మంది భవన నిర్మాణ కార్మికుల పొట్ట కొట్టాడు. ఈ రోజు నేను హామీ ఇస్తున్నా జూన్ 4 తర్వాత ఇసుక మొత్తాన్ని ఉచితంగా అందిస్తా. ఉపాధికి భరోసాగా ఉంటా.

మద్య నిషేధం చేస్తానని అధికారంలోకి రావడానికి ముందు మహిళల ఓట్లు వేయించుకున్నాడు. మద్య నిషేధం చేయకుంటే ఓటు అడగను అన్నాడు. కానీ, ఈ రోజు రూ.60 ఉండే క్వార్టర్ నేడు రూ.200కి అమ్ముతున్నాడు. కిల్లీ కొట్టు నుండి పానీ పూరీ బండి వరకు ప్రతి చోటా డిజిటల్ పేమెంట్స్ ఉన్నాయి. ప్రపంచంలో ఎక్కడా లేని జే బ్రాండ్స్ ప్రజల నెత్తిన రుద్దుతున్నాడు. సైకో జగన్ రెడ్డికి చెందిన కల్తీ మద్యం అమ్ముతూ ప్రజల ప్రాణాలు తీస్తున్నాడు. తన ఖాజానా నింపుకోవడం కోసం 30 వేల మంది మహిళల మాంగళ్యాలు తెంచాడు. ఇలాంటి వ్యక్తి ముఖ్యమంత్రిగా కొనసాగడానికి అర్హత ఉందా?

నేను అధికారంలో ఉండగా విద్యుత్ ఛార్జీలు పెంచకపోగా, అదనపు విద్యుత్ ఉత్పత్తి సాధించాను. కానీ జగన్ రెడ్డి తొమ్మిది సార్లు కరెంటు ఛార్జీలు పెంచి రూ.60 వేల కోట్లు పిండు కున్నాడు. ఆర్టీసీ ఛార్జీలు, పెట్రోల్ డీజిల్ ధరలు, నిత్యావసర వస్తువుల ధరలు పెంచాడు. చివరికి చెత్తపై కూడా పన్నేశాడు. ఎన్నికలకు ముందు బుగ్గలు నిమిరి, నెత్తిన చెయ్యి పెట్టి.. అధికారంలోకి వచ్చాక పిడిగుద్దులు గుద్దుతున్నాడు. ప్రజల ఆదాయం పెరగలేదు. ఖర్చులు తగ్గలేదు. జీవన ప్రమాణాలు పెరగలేదు.

రెండు రోజుల క్రితం.. ఇక్కడకు వచ్చి అవినాశ్ రెడ్డి అనే అమాయకుడంట, అతన్ని తీసుకొచ్చాడు. అవినాశ్ రెడ్డి ఏమీ తెలియని పిల్లాడు అంటున్నాడు. పిల్లవాడు బడికిపోవాలి అంతేగానీ పార్లమెంటుకు పంపుతారా? నీ తమ్ముడు చిన్న పిల్లోడనేది నిజమైతే స్కూలుకు పంపిద్దాం. రావణాసురుడు, భకాసురుడు, నరకాసురుడు, సైతాన్ అనే వారి గురించి విన్నాం. చదివాం. కానీ, వారందరినీ కలిపితే ఈ జగన్ రెడ్డి.

బాబాయిని గొడ్డలి వేటుతో చంపేసి, తిరిగి బాధితుల్ని నిందితులుగా చూపించే ప్రయత్నం చేస్తున్నాడు. బాబాయిని ఎవరు చంపారో అర్థమైందా? మరోసారి పొరపాటున కడపలో ఓటేస్తే.. ప్రతి ఇంటికీ గొడ్డలి తీసుకొస్తారు. బాత్రూంలో రక్తం పారిస్తారు. రక్తం మరిగిన తోడేలులా తయారయ్యాడు. ఆయనో నియంత.. ప్రజలంతా బానిసలు అనేలా వ్యవహరిస్తున్నాడు.

ఐదేళ్లు పాలించిన ముఖ్యమంత్రి ఏం చేశారో చెప్పాలి. ఏం చేస్తారో చెప్పాలి. కడప నడిబొడ్డు దేవుని గడపలో నిలబడి సవాల్ చేస్తున్నా. కడప స్టీల్ ప్లాంట్ మూడేళ్లలో పూర్తి చేస్తానన్నావ్. రెండు సార్లు శంకుస్థాపనలు చేశాడు గానీ, ఎందుకు పూర్తి చేయలేదు? రాయలసీమలో ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తి చేశాడా? రాయలసీమ ద్రోహి. కడపకు దగా చేసిన దుర్మార్గుడు ఈ జగన్ రెడ్డి. ప్రజల్లో ఉండే బలహీనతే ఈ దుర్మార్గుడికి బలం అవుతుంది. అహంకారంతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేయాలనే లక్ష్యంతో అడుగులు వేస్తున్నాడు. 45 సంవత్సరాలుగా ప్రజా సేవలో ఉన్నాను. నవ్యాంధ్ర అభివృద్ధిని పున:ప్రారంభించే వరకు వెనక్కి తగ్గను.

పొత్తుల గురించి ప్రశ్నించే వారికి చెబుతున్నా.. రాష్ట్రంలో వ్యతిరేక ఓటు విడిపోవడానికి వీల్లేదని పవన్ కల్యాణ్ ముందుకు వచ్చారు. మరోవైపు బీజేపీ మరోసారి అధికారంలోకి రాబోతోంది. రాష్ట్రానికి మేలు జరగాలనే లక్ష్యంతో బీజేపీతో కలిసి నడుస్తున్నాం. గతంలోనూ బీజేపీతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాం. ఏ మైనార్టీకైనా అన్యాయం జరిగిందా? రాష్ట్రం బాగుపడాలి, అభివృద్ధి పథంలో నడవాలంటే కేంద్ర సహకారం అవసరమనే బీజేపీతో పొత్తుకు వెళ్లాం. హైదరాబాద్‌లో తొలిసారి ఉర్దూ యూనివర్సిటీ పెట్టాం. మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ పెట్టాం. రెండో భాషగా ఉర్దూని ప్రకటించాం.

హజ్ హౌస్ కట్టించి నేరుగా మక్కాకు విమాన సర్వీసులు పెట్టాం. విభజన తర్వాత కడపలో ఉర్దూ యూనివర్సిటీ కట్టించాను. ఇక్కడి నుండే హజ్ యాత్రకు విమాన సర్వీసులకు ప్రయత్నాలు చేశాం. 90 శాతానిక పైగా పూర్తైన పనుల్ని జగన్ రెడ్డి పూర్తి చేయలేదు. నేను రాగానే దాన్ని పూర్తి చేసి తోడుగా నిలుస్తాను. హజ్ యాత్రికకులకు రూ.లక్ష ఆర్థిక సాయం అందిస్తాం. మసీదులు కట్టాం. దుల్హన్ తో యువతులకు అండగా నిలిస్తే.. జగన్ రెడ్డి రద్దు చేశాడు. రంజాన్ తోఫా రద్దు చేశాడు. విదేశీ విద్య పథకాన్ని దూరం చేశాడు. గతంలో మైనార్టీల సంక్షేమానికి ఎన్నో పథకాలు అమలు చేస్తే అన్నీ రద్దు



చేసిన జగన్ రెడ్డి.. ఇప్పుడు వచ్చి మాయల ఫకీరులా మాట్లాడు తున్నాడు.

2014-19 మధ్య కాలంలో మైనార్టీ రిజర్వేషన్లు కాపాడేం దుకు సుప్రీంకోర్టులో పోరాడింది తెలుగుదేశమే. అధికారంలోకి వచ్చాక దాన్ని పూర్తిగా కాపాడుతానని మైనార్టీ సోదరులకు హామీ ఇస్తున్నా. సీఏఏ, ఎన్ఆర్సీ బిల్లులకు ఢిల్లీలో మద్దతిచ్చి గల్లీలో డ్రామాలు ఆడుతున్నాడు. నేరాలు ఘోరాలు చేయడంలో జగన్ పీహెచ్డీ చేశాడు. అభివృద్ధి చేయడంలో ఓనమాలు కూడా రావు. మౌజం, ఇమాంలకు గౌరవ వేతనం కల్పిస్తా. మసీదుల నిర్వహణకు నిధులు ఇస్తానని మేనిఫెస్టోలో పేర్కొన్నాను.

పేద మైనార్టీ సోదరులకు 2 సెంట్ల స్థలం కేటాయించి ఇల్లు నిర్మించే బాధ్యత తీసుకుంటాను. జగన్ రెడ్డి రద్దు చేసిన ప్రతి పథకాన్ని పునరుద్ధరిస్తాను. నూర్ బాషాలకు కార్పొరేషన్ పెట్టి రూ.100 కోట్ల బడ్జెట్ కేటాయిస్తాను. రూ.5 లక్షల వరకు వడ్డీ లేని రుణాలిచ్చి స్వయం ఉపాధికి తోడుగా నిలుస్తాను. మైనార్టీలను రక్షించుకోవడం మా సిద్ధాంతం.

బీజేపీ తెలుగుదేశం కూటమి ప్రజల కోసం ఏర్పడింది. అందరం త్యాగాలు చేశాం. రాష్ట్రాన్ని సైకో చేతుల నుండి కాపాడుకోవాలనేది మా సంకల్పంతో కూటమిగా ఏర్పడ్డాం. సౌత్ కొరియా.. నార్త్ కొరియాలా ఏపీ తెలంగాణ తయార య్యాయి. నార్త్ కొరియాలో కిమ్ ఎలా ఉంటే.. ఏపీలో జగన్ అంతకు మించి అనేలా తయారయ్యాడు. ఎవరు సంతోషంగా ఉండకూడదు. కష్టం వస్తే ఏడవకూడదనే కిమ్ లా జగన్ వ్యవహరిస్తున్నాడు. ప్రశ్నించే వారిపై దాడులు.. ఎదురిస్తే కేసులు పెట్టి జగన్ రెడ్డి వేధించాడు. ఓటు అనే ఆయుధాన్ని పట్టుకుని ప్రజలంతా సిద్ధంగా ఉండాలి.

గతంలో కోడికత్తితో హత్య చేయించాలనుకున్నానంట. ఇప్పుడు గులకరాయితో హత్యాయత్నం చేశానంట. కానీ, గొడ్డలితో నరికేసినోళ్లు మాత్రం నారాసుర రక్త చరిత్ర అంటాడు. వైఎస్ చనిపోయినప్పుడు మిత్రుడిని కోల్పోయామని బాధపడుతుంటే.. ఈ సైకో మాత్రం తండ్రి శవానికి అంత్య క్రియలు కూడా పూర్తి చేయకముందే సీఎం అయిపోవాలని సంతకాలు సేకరించాడు. రిలయన్స్ అధినేత వైఎస్ ని చంపాడని ఆరోపించి, దాడులు చేయించి ఇప్పుడు ఆ రిలయన్స్ వారికి రాజ్యసభ ఇచ్చాడు. ఇది కపట నాటకం కాదా?

ఇప్పుడు మరో నాటకానికి తెరలేపాడు. గులకరాయి కన బడదు.. కానీ దెబ్బ తగులుతుంది. నా జీవితంలో వెతుక్కుంటే అభివృద్ధి, సంక్షేమం, సుస్థిరాభివృద్ధి కనిపిస్తుంది. కానీ ఈ సైకో జీవితమంతా నేరాలు ఘోరాలే. నేరాలు చేయడం వాటిని ప్రత్యర్థులపై నెట్టేయడం అలవాటుగా మారిపోయింది.

ఈ సైకో జగన్ లాంటి నేరస్తుల పాలిట లాఠీ పట్టిన పోలీసులా ఉంటాను.

ఇసుక మాఫియా, మద్యం మాఫియా, భూ మాఫియా, మైనింగ్ మాఫియా, హత్యా రాజకీయాలు, ప్రజల ఆస్తుల కబ్జా, ప్రభుత్వ టెర్రరిజం, దాడులు కేసులు, శవ రాజకీయాలు డ్రామాలనే తొమ్మిది రత్నాలతో ప్రజల్లోకి వస్తున్నాడు. ఇలాంటి వ్యక్తి మనకు అవసరమా? భూమిస్తా తప్ప కొట్టేయను అంటున్న జగన్ రెడ్డిని అడుగుతున్నా.. ఇడుపులపాయలో 360 ఎకరాలు పేదల భూముల్ని కొట్టేసింది మీ కుటుంబం కాదా ? అనంతపురంలో లేపాక్షి పేరుతో 10 వేల ఎకరాలు, వాన్ పిక్ పేరుతో 26 వేల ఎకరాలు, కడపలో బ్రాహ్మణీ స్టీల్స్ పేరుతో కబ్జా చేశాడు.

ఇప్పుడు ప్రజల్లోకి వచ్చి శ్రీరంగ నీతులు చెబుతున్నాడు. జగన్ రెడ్డి మీ భూములపై కన్నేశాడు. జగన్ రెడ్డి మరోసారి గెలిస్తే మీ భూమి మీది కాదు. మీ భూమి పేపర్లపై జగన్ రెడ్డి బొమ్మేంటి? జగన్ రెడ్డి తాత ఆస్తా దానిపై అతని బొమ్మ వేసుకోవడానికి. సర్వే రాళ్లపై కూడా బొమ్మ వేయించుకున్నాడు.

అంటే ఫోటో చూసి భయపడుతూ ఉండాలనేలా వ్యవహరిం చాడు. ఒంటి మిట్టలో చేనేత కార్మికుడి భూమిని వైసీపీ నేతలు సర్వే నెంబర్లు మార్చి కబ్జా చేస్తే.. కుటుంబంతో కలిసి ఆత్మహత్య చేసుకున్నారు. మరో బిడ్డ హైదరాబాద్‌లో ఉండి బతికి పోయింది. ఆమెకు ఆర్థిక సాయం అందించాను. చదువు కోవడానికి రూ.5 లక్షలిచ్చి అండగా నిలిచా. అధికారంలోకి వచ్చాక ఆమె భూముల్ని వెనక్కి ఇచే బాధ్యత తీసుకుంటాను.

పరిశ్రమలు రావాలంటే మంచి పాలకులు అధికారంలో ఉండాలి. దశాబ్దాలుగా కష్టబడి సంపాదించుకున్న ఆస్తుల్ని కబ్జా చేసి, గొంతుపై కత్తి పెట్టి రాయించుకుంటుంటే పరిశ్రమలు ఎలా వస్తాయి? తిరుపతి నుండి అమర్ రాజా, లులూ లాంటి పరిశ్రమలు ఎందుకు పారిపోయాయో ఆలోచించండి.

గతంలో అబ్దుల్ కలాంని రాష్ట్రపతిని చేసేందుకు ప్రతిపాదించింది నేనే. నంద్యాలలో అబ్దుల్ సలాం అనే మైనార్టీ సోదరుడిని వేధించి, వారి కుటుంబంతో కలిసి ఆత్మహత్య చేసుకోవాల్సిన దుస్థితి కల్పించారు. ఎంతటి మనో వేదన




అనుభవించి ఉంటే అంతటి నిర్ణయం తీసుకుంటారు? అలాంటి బతుకులు మనకు కావాలా? ఇలాంటి క్రూరుల్ని మరోసారి గెలిపించుకుంటామా? మైదుకూరులో ఒక మైనార్టీ సోదరుడి ఆస్తులు లాక్కుంటే రోడ్లపై తిరుగుతున్నాడు. నందికొట్కూరులో నమాజ్ చేసి ఇంటికొస్తున్న మహిళ బురకా తీసి దొంగ అని అవమానించడమే కాకుండా, తిరిగి కుటుంబ సభ్యులపై దాడికి దిగారు. ఇలాంటి రౌడీయిజాన్ని సహిద్దామా?

రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు తీసుకు రావడమే లక్ష్యంగా మేనిఫెస్టో తీసుకొచ్చాం. ఆడబిడ్డ నిధి కింద ప్రతి మహిళకు నెలకు రూ.15 చొప్పున ఇస్తా. తల్లిక వందనంతో ప్రతి బిడ్డకీ ఏటా రూ.15 వేలు, ఉచిత ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తా. డ్వాక్రాకు రూ.10 లక్షల వరకు సున్నా వడ్డీ అమలు చేస్తాను. సంక్షేమ పథకాలు ఇవ్వడమే కాకుండా.. ప్రతి రూపాయిని రెట్టింపు ఆదాయం పొందే మార్గాలు చూపిస్తాను. ప్రతి ఒక్క యువకుడికి ఉద్యోగం ఇచ్చే బాధ్యత నాది. అధికారంలోకి వచ్చాక మెగా డీఎస్సీపై తొలి సంతకం పెడతాను. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తా. అంత వరకు నెలకు రూ.3 వేల చొప్పున నిరుద్యోగ భృతి కల్పిస్తాను. బీసీ డిక్లరేషన్లో పేర్కొన్న ప్రతి అంశాన్ని పక్కాగా అమలు చేసే బాధ్యత నాది.

పెన్షన్ అమలు చేసిందే ఎన్టీఆర్. రూ.200 ఉన్న పెన్షన్ రూ.1800 పెంచి రూ.2000 చేశాను. అధికారంలోకి రాగానే రూ.4000 ఇస్తా. అది కూడా ఏప్రిల్ నెల నుండే అమలు చేస్తాను. ఇంటి వద్దనే అందిస్తాను. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు 50 సంవత్సరాలకే పెన్షణ్ అందిస్తాం. ప్రతి ఒక్కరికి రూ.25 లక్షల ఆరోగ్య బీమా అమలు చేస్తాను. ప్రమాదంలో చనిపోయిన కుటుంబానికి రూ.10 లక్షలు బీమా అమలు చేస్తాను.

నరకం చూపిస్తున్న రోడ్లను మెరుగుపరుస్తా. పెట్రోల్ డీజిల్ ధరలు, విద్యుత్ ఛార్జీలు నియంత్రిస్తాను. చెత్త పన్నును పూర్తిగా రద్దు చేస్తాను. జే బ్రాండ్స్ రాష్ట్రంలో లేకుండా చేస్తా. జే బ్రాండ్స్ ద్వారా ప్రజల నుండి దోచుకున్న ప్రతి రూపాయి కక్కిస్తాను. అన్న క్యాంటీన్లు పున:ప్రారంభిస్తాను. పదవీ విరమణ చేసిన ఆర్టీసీ ఉద్యోగులకు న్యాయం చేస్తా. మెప్మా ఉద్యోగులకు అకౌంట్లలోనే జీతాలు చేరుస్తా.

రాయలసీమలో ఒక్క బలిజకైనా సీటిచ్చాడా? బలిజలకు రాజకీయంగా గొంతు నొక్కి ఉద్ధరించానంటున్నాడు. బలిజల అడ్డా రాజంపేటను బాలసుబ్రహ్మణ్యం అనే బలిజలకు కేటాయించాను. తిరుపతిలో ఒక బలిజకు సీటిచ్చారు. అనంతపురం, కర్నూలులో బీసీలకు అధికంగా సీట్లిచ్చాం. కానీ, సామాజిక న్యాయం అనే జగన్ రెడ్డి దగా చేసి అదే సామాజిక న్యాయం అంటున్నాడు.

జగన్ రెడ్డి వదిలిన బాణం రివర్స్ అయింది. తండ్రి సంపాదించిన ఆస్తిలో వాటా ఇవ్వాలని అడిగితే.. ఆమె రోడ్డెక్కింది. మరో వైపు తండ్రిని చంపేసిన వారిని అరెస్టు చేయాలంటూ మరో చెల్లి రోడ్డెక్కింది. అది వారి కుటుంబ సమస్య. దాన్ని మనపైకి నెట్టాలనుకుంటే సహించేది లేదు. యువకుడు, నీతి నిజాయితీకి మారుపేరు విద్యా వంతుడు భూపేష్ రెడ్డిని పార్లమెంటుకు పంపించే బాధ్యత మీది. అవినాశ్ రెడ్డికి భూపేష్ రెడ్డికి మధ్య మీరు ఎవరివైపు ఉంటారు.

చదువుకుని కలం పెట్టుకుని తిరిగే వ్యక్తి మన భూపేష్ రెడ్డి. గొడ్డలి పెట్టుకుని తిరిగే నర హంతకుడు ఈ అవినాశ్ రెడ్డి. సీబీఐ కేసు పెట్టడంతో పాటు ఆధారాలన్నీ సేకరించి అరెస్టు చేసే సమయంలో అధకారాన్ని అడ్డు పెట్టి అరెస్టు కాకుండా చేశాడు. తోక కుక్కను ఆడిస్తున్నట్లు అవినాశ్ రెడ్డి జగన్ రెడ్డిని ఆడిస్తున్నాడు. ఏంటి ఈ చిదంబర రహస్యం. ఏంటి ఈ అంత:పుర రాజకీయాలు?

కడపలో ముగ్గురు మారీచులున్నారు. ఒక ఎమ్మెల్యే, ఒకరు మేయర్, మరొకరు రవీంద్రనాథ్ రెడ్డి. వీరంతా ఏకమై కడపను నాశనం చేస్తున్నారు. ఓటు వేసే ముందు ఆలోచించి ఓటేయండి. ల్యాండ్ శ్యాండ్ మైనింగ్ సెటిల్మెంట్లతో జిల్లాను కబ్జా చేస్తున్నాడు. మంత్రి తమ్ముడు షాడో మంత్రిగా వ్యవ హరిస్తూ.. ప్రభుత్వ భూముల్లో వెంచర్లు వేసి అమ్మేస్తున్నారు. చలమా రెడ్డి కొండను అనకొండలా మింగేశారు. దర్గా భూములు, వక్ఫ్ బోర్డు భూముల్ని కబ్జా చేస్తున్నారు. దేవుడి భూములు కబ్జా చేసిన వారిని సహించేది లేదు. ప్రతి గజం వెనక్కి రప్పిస్తా.

నియోజకవర్గంలో తాగునీరు, డ్రైనేజీ సమస్యలు పరిష్కరిస్తాను. వంద రోజుల్లో గంజాయి రహిత రాష్ట్రంగా తయారు చేస్తా. ఉపాధి కల్పన కోసం కడప ఇండస్ట్రియల్ టౌన్ షిప్ అభివృద్ధి చేస్తా. కడప విమానాశ్రయాన్ని పున:ప్రారంభిస్తా. నీళ్లున్నాయి. భూములున్నాయి. కడపకు పరిశ్రమలు తెచ్చి ఉద్యోగాలు కల్పించే బాధ్యత నేను తీసుకుంటాను. రిమ్స్ లో మెరుగైన సదుపాయాలు కల్పిస్తాను. గతంలో సీమలో ముఠా కక్షల్ని అణచివేశాను.

తన మన బేధం లేకుండా ఫ్యాక్షనిజాన్ని తొక్కి పడేశాం. అధికారంలోకి వచ్చాక రాజకీయ రౌడీల్ని తుంగలో తొక్కి చూపిస్తాను. ప్రతి పేద వారికి ఇల్లు కట్టించి ఇస్తాను. బుగ్గవంక ప్రాంతాన్ని సుందరీకరణ పనులు వీలైనంత త్వరగా చేయిస్తాను. పాత కడవ చెరువును ట్యాంక్ బండ్ మాదిరి అభివృద్ధి చేసి చూపిస్తాను. తొలి గడప దేవుని కడపలో వెంకటేశ్వరస్వామి దేవాలయాన్ని అభివృద్ధి చేస్తా.జనాన్ని చూస్తుంటే ఇక్కడే ఉండిపోవాలని అనిపిస్తోంది.

మీ ఉత్సాహం చూస్తుంటే మనసు ఉప్పొంగిపోతోంది. కడపలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల్ని ఎమ్మెల్యే, ఎంపీగా గెలిపించాల్సిన బాధ్యత కార్యకర్తలు తీసుకోవాలి. జిల్లాల వారీగా ఎస్సీ వర్గీకరణ తీసుకొస్తాను. ప్రతి మాదిగ సోదరుడికి చెప్పండి. ఇదే విషయంపై జగన్ రెడ్డిని వివరణ అడగాలి. మనో నిబ్బరంతో రాష్ట్రాభివృద్ధికి తోడుగా నిలవాలి



10

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శుక్రవారం 03, మే 2024



## జగన్‌కు లోకేష్

# బస్తీమే సవాల్

(మొదటిపేజీ తరువాయి..)

బతికేదానికి 500 కోట్లు పెట్టి ప్యాలెస్ కట్టారు. అదే డబ్బు పెడితే వేలమంది నిరుపేదలకు ఇళ్లు కట్టించొచ్చు. టిడిపి, బిజెపి, జనసేన కూటమి ప్రభుత్వం రాగానే అమరావతి పనులు ప్రారంభిస్తాం. 5కోట్ల ఆంధ్రులు గర్వించేలా అమరావతి రాజధానిని నిర్మిస్తాం. ఈ మధ్య సైకో జగన్ చంద్రబాబును ముసలి వాడంటూ హేళన చేస్తున్నారు. టైమ్, డేట్ ఫిక్స్ చేయండి, నేను చంద్రబాబును తీసుకువస్తా. తిరుమల కొండ నువ్వు ముందు ఎక్కుతావా, చంద్రబాబు ఎక్కుతారా చూద్దాం. ఎవరు ముసలోడో ప్రజలే తేలుస్తారు.

10 కి.మీ.ల దూరానికి హెలీకాప్టర్ లో వెళ్లేవాడు, బస నుంచి స్టూలు లేకుండా దిగలేని వాడు, అయిదేళ్లుగా ప్యాలెస్ నుంచి బయటకు రాని ముసలోడు జగన్. చంద్రబాబు



పాలనలో రాష్ట్రం పెట్టుబడులు, సంక్షేమంలో నెం.1గా ఉంటే...సైకో పాలనలో గంజాయి, డగ్స్, బూమ్ బూమ్, ఆంధ్రా గోల్డ్, కోడికత్తి, గులకరాయిలో నెం.1గా నిలిపారు. రాష్ట్రానికి చెందిన కంపెనీలను ఇతర రాష్ట్రాలకు తరిమేయడంలో, పన్నుల బాదుడు, ధరల పెంపులో జగన్ రాష్ట్రాన్ని నెం.1గా నిలిపారు. ఇటీవల ఆయనపై ఎవరో ఇంపోర్టెడ్ గులకరాయి వేశారంట. నాకు కూడా బాధేసింది.

అయితే అది విచిత్రంగా జగన్ తో పాటు వెల్లంపల్లి రెండుకళ్లకు తగిలి పక్కన ఉన్న మరో ముగ్గురికి కూడా తగిలింది. మరో ముగ్గురికి తగిలిందట. ఇదంతా డ్రామా. గతంలో కోడికత్తి డ్రామా రాష్ట్రప్రజలంతా చూశారు. అప్పుడు కడపలో బాబాయి శవం లేచింది, ఇప్పుడు తాడేపల్లి కొంపనుంచి ఎవరి శవం లేస్తుందోనని నాకు భయంగా ఉంది. తల్లి, చెల్లికి న్యాయం చేయలేనివాడు రాష్ట్రంలో మహిళలకు ఏం న్యాయం చేస్తాడో ప్రజలంతా ఆలోచించాలి.

### జగన్ విధ్వంసక పాలనతో రాష్ట్రానికి తీరని నష్టం.

గత ప్రభుత్వంలో ఉద్యోగాల కల్పన బాధ్యతగా భావించి 15లక్షల కోట్ల పెట్టుబడులు, 35లక్షల ఉద్యోగాలు కల్పించేలా ఒప్పందం చేసుకున్నాం. 2 డిఎస్సీలు ఏర్పాటుచేసి 32వేల టీచర్ ఉద్యోగాలు భర్తీచేశాం. టిడిపి ప్రభుత్వాల హయాంలో 1.5లక్షల ఉద్యోగాలు కల్పిస్తే, రాష్ట్రంలో మిగిలిన అందరు సిఎంలు కేవలం 80వేల టీచర్ పోస్టులు మాత్రమే భర్తీచేశారు. వైసిపి వచ్చాక 2.3 లక్షల పోస్టులు భర్తీచేస్తామన్నారు, వాస్తవంలో భర్తీచేసింది సున్నా. ఒక్క జాబ్ క్యాలెండర్ కూడా ఇవ్వలేదు. జగన్ విధ్వంసక పాలనలో పిపిఎల రద్దు చేశారు, అమర్ రాజా, రిలయన్స్, హెచ్ ఎస్ బిసి తరలిపోయాయి.

రాష్ట్రంలో అత్యధిక పన్ను కట్టే అమర్ రాజా బ్యాటరీపై పొల్యూషన్, లేబర్ డిపార్ట్ మెంట్ , అన్ని ఏజన్సీలను పంపి వేధించారు. దీంతో అమర్ రాజా లిథియమ్ యూనిట్ తెలంగాణాకు వెళ్లింది. అదే ఇక్కడ పెట్టుబడి పెట్టి ఉంటే 20వేల ఉద్యోగాలు వచ్చేవి. జగన్ వచ్చాక పీజీ ఫీ రీఎంబర్స్ మెంట్, విదేశీ విద్యరద్దుచేశారు. జగన్ కూతుళ్లు విదేశాల్లో చదువుతున్నారు. పేదల పిల్లలు చదవకూడదా?

ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలి సంతకం మెగా డిఎస్సీపైనే. ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ఇస్తాం. సింగిల్ నోటిఫికేషన్ ప్యూన్ నుంచి గ్రూప్ 1 వరకు ఒకే నోటిఫికేషన్ ఇస్తాం. బాబు సూపర్ -6లో భాగంగా అయిదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం, ఉద్యోగం వచ్చేవరకు 3వేల నిరుద్యోగ భృతి ఇస్తాం.

### పోలవరం, హంద్రీ-నీవా పూర్తిచేస్తాం

చిత్తూరు జిల్లాకు జీవనాడి హంద్రీనీవా ప్రాజెక్టును చంద్రబాబు 90శాతం పూర్తిచేశారు. ముందు హంద్రీనీవా పనులు పూర్తిచేస్తాం. పోలవరం పెండింగ్ పనులు కూడా అధికారంలోకి వచ్చాక పూర్తిచేస్తాం. సిమెంటు, ఇసుక ధరల వల్ల నిరుపేద కుటుంబాలు ఇళ్లు కట్టే పరిస్థితి లేదు. మెరుగైన టెక్నాలజీతో ఇళ్లు కట్టించి తాళాలు అందజేసే బాధ్యత నాది. కనీసం రోడ్లపై గుంతలు కూడా పూడ్చలేని ప్రభుత్వం సైకో జగన్ ప్రభుత్వం. పరిశ్రమల గురించి అడిగితే కోడిగుడ్డు కథలు చెబుతున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే విశాఖపట్నంకు ఐటిపరిశ్రమలు తెస్తాం. జోహో తెచ్చింది మేమే.

నెలలో ప్రభుత్వం మారుతుంది. మళ్లీ ఐటి పరిశ్రమలు తెచ్చి ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత నాది. జగన్ ప్రభుత్వం హైస్కూళ్లు, హాస్పటల్స్ వద్ద మద్యం దుకాణాలు పెట్టారు. టార్గెట్లు ఇచ్చి అమ్ముతున్నారు. జగన్ మద్యం విషం కన్నా ప్రమాదం. పాత మద్యం విధానం తెస్తాం. క్వాలిటీ మద్యం తెస్తాం, మద్య నియంత్రణ చేస్తాం. సైకో జగన్ పాలనలో నిరుద్యోగ యువత నష్టపోయింది. ఆనాడు పరిశ్రమలు తెచ్చాం. టిసిఎల్ పరిశ్రమ వల్ల 20వేల మందికి ఉద్యోగాలు వచ్చేవి. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బడాచోర్ చైనీస్ ఉద్యోగులను కిడ్నాప్ చేశారు. ఇలాంటివారితో ఉద్యోగాలు ఎలా వస్తాయి? అధికారంలోకి వచ్చాక మళ్లీ చిత్తూరు కేంద్రంగా పెట్టుబడులు, పరిశ్రమలు తెస్తాం. ఎలక్ట్రానిక్ రంగాన్ని ప్రోత్సహిస్తాం. ఉద్యోగాలిస్తాం.

### మిషన్ రాయలసీమతో కష్టాలు తీరుస్తాం!

రాయలసీమలో 6చోట్ల మినహా అన్ని నియోజకవర్గాల్లో పాదయాత్ర చేశాను. కడప జిల్లా దాటే సమయంలో మిషన్ రాయలసీమను ప్రకటించా. మొదటి హామీ రాయలసీమను హార్టికల్చర్ హబ్ గా తీర్చిదిద్దే బాధ్యత తీసుకుంటా. మొక్క నుంచి మార్కెటింగ్ వరకు రైతులకు సాయం చేస్తాం. 90శాతం సబ్సిడీపై డ్రిప్ ఇరిగేషన్ ఇస్తాం. జగన్ పాలనలో పాడిరైతులు కూడా తీవ్రంగా నష్టపోయారు. పాడిరంగానికి పూర్వవైభవం తెస్తాం. రాయలసీమను మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ గా తీర్చిదిద్దుతాం.

అనంతపురంలో ఆటోమొబైల్ పరిశ్రమలు తెస్తాం. కడప జిల్లాను స్పోర్ట్స్ హబ్ గా తీర్చిదిద్దుతాం. పర్యాటక కేంద్రంగా రాయలసీమను తీర్చిదిద్దే బాధ్యత తీసుకుంటాం. గత చంద్రబాబు ప్రభుత్వంలో చిత్తూరుజిల్లాకు షామి, బ్లూస్టార్, టిసిఎల్ టివి, వాషింగ్ మిషన్లు, ఎసి తయారీ యూనిట్లు, సెట్ టాప్ బాక్సుల తయారీతో మేడిన్ చిత్తూరు జిల్లాగా ఖ్యాతిగడించింది. ఇదివరకెన్నడూ లేనివిధంగా అనేక పరిశ్రమలు వచ్చాయి. టిడిపి అధికారంలో ఉన్నపుడు టిసిఎల్, జోహో, కియా, ఫ్యాక్స్ కాన్, సెల్ కాన్, డిక్సన్ వంటి వందల పరిశ్రమలు చిత్తూరుజిల్లాకు వచ్చాయి.

ఆ పరిశ్రమల్లో ఇప్పుడు 50వేలమంది పనిచేస్తున్నారు. కౌన్సిల్ సాక్షిగా టిడిపి హయాంలో ఆరులక్షల ఉద్యోగాలు ఇచ్చామని ఒప్పున్నారు. ప్రజాప్రభుత్వం వచ్చాక అయిదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. నూతన ఆవిష్కరణలను ప్రోత్సహిస్తాం. ఇంక్యుబేటర్ , మార్కెట్ లింకేజి విధానం తెస్తాం. మీరే వందమంది ఉద్యోగాలు కల్పించేలా



ఔత్సాహికులను ప్రోత్సహిస్తాం. ప్రజల ఆదాయం పెరగాలి. ఇన్ఫ్రా, పెట్టుబడులు రావాలి. ఎకనమిక్ యాక్టివిటీ పెరిగి జిడిపి పెరుగుతుంది. అయిదేళ్లలో మ్యానుఫ్యాక్చరింగ్ రంగం, ఐటి, పోర్టులు అభివృద్ధి చేస్తాం. ఏపీ ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తీర్చిదద్దడమే మా లక్ష్యం.

### రాయలసీమలో ప్రతి గడపకు తాగునీరు అందిస్తాం

రాయలసీమలో ప్రతిఇంటికీ కుళాయి ద్వారా తాగునీరు అందించే బాధ్యత తీసుకుంటా. మేం వచ్చాక బిందెలు పట్టుకుని తిరిగే రోజులు పోతాయి. నంద్యాల, కర్నూలుకుచాలా తేడా ఉంది. నంద్యాల సస్యశ్యామలంగా ఉంది, కర్నూలులో వలసలు ఎక్కువగా ఉన్నాయి. వందలమంది ఇతర ప్రాంతాలకు పనులకు వెళ్తున్నారు. మ్యానిఫెస్టోలో సాగునీటి ప్రాజెక్టులు ఫస్ట్ ప్రియారిటీ కర్నూలు పార్లమెంటుకే ఇస్తాం. అయిదేళ్లలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తిచేస్తాం.

ఆలూరు నియోజకవర్గంలో 5 నుంచి 7 కి.మీ.లు నీటి కోసం వెళ్తున్నారు. ఆనాడే బాబుగారికి ఫోన్ చేసి చెప్పా. ప్రతి ఇంటికీ సురక్షితమైన నీరు అందించాలన్న హామీకి కట్టుబడి ఉన్నా. చంద్రబాబు సిఎంగా ఉన్నపుడు దామాషా ప్రకారం కార్పొరేషన్లకు నిధులు కేటాయించారు. ఎస్సీ కార్పొరేషన్ ను బలోపేతం చేశారు. జెసిబిలు, టిప్పర్లకు సబ్సిడీలు ఇచ్చారు. ఈ ప్రభుత్వం వచ్చాక రద్దుచేసింది. మళ్లీ అధికారంలోకి వచ్చాక దామాషా ప్రకారం ఉపకులాల వారీగా నిధులు కేటాయిస్తాం,



కార్పొరేషన్లను బలోపేతం చేస్తాం. పేదరికం నుంచి బయటకు తెచ్చేందుకు ఆ నిధులు ఖర్చుచేస్తాం.

### నాది యువగళమే... అభివృద్ధి చేయడానికే వచ్చా!

నాది యువగళమే. నా బ్రాండ్ దబిడిదిబిడే. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి వచ్చా. స్టాన్ ఫోర్డ్ చదువు తర్వాత అయిదుసంవత్సరాలు ఉద్యోగం చేశా. 2019లో ఓటమి చెందా. ఆ ఓటమి నాలో కసి పెంచింది. ప్రజలకు అండగా నిలబడ్డా. అందుకే నాపై 23కేసులు పెట్టారు. ఆనాడే చెప్పాను, ఈ లోకేష్ తగ్గేదే లేదని. బాంబులకే భయపడలేదు, చిల్లరకేసులకు భయపడతామా?సింహంతో ఆడుకున్నారు, 53రోజులు జైలులో పెట్టారు. ఆ సింహమే ఈనాడు మిమ్మల్ని వేటాడు తోంది.

వేలాది కుటుంబాలు గంజాయికి బానిసలయ్యారు. చంద్రగిరిలో పాదయాత్ర సమయంలో ఒక తల్లి కలిసింది. పెద్దకూతురును గంజాయి బానిసను చేసి శారీరకంగా వాడుకున్నారని చెప్పింది. మా కూతురు వైద్యానికి సాయం చేయకపోతే పెద్దకూతురును చంపేస్తానంది. వేలాది కుటుంబాలు చంద్రగిరిలో గంజాయి కారణంగా నష్టపోయాయి. చెవిలో పువ్వు ఎమ్మెల్యే వల్లే చంద్రగిరిలో ఈ దారుణాలు. చెవిలో పువ్వు పెట్టే చెవిరెడ్డి కావాలా, ప్రజలకోసం జీవితాన్ని అంకితం చేసిన నాని కావాలో తేల్చుకోండి. ఎర్రచందనం స్మగ్లర్ కావాలా, కష్టపడి చెమటోడ్చి సొంత సొమ్ము ప్రజలకోసం ఖర్చుచేసే నాని కావాలో తేల్చుకోండి.



### కేజీ నుంచి పిజి వరకు పాఠ్యాంశాలను ప్రక్షాళన చేయాలి.

మహిళలను గౌరవించే పాఠ్యాంశాలు తెస్తాం. మహిళలకు పెద్దపీట వేయాలనే అంశంపై చైతన్యం తెస్తాం. స్కూలు ఫీ రీఎంబర్స్ మెంట్ ను రద్దుచేసి ఇబ్బందులు పడుతున్నారు. హాల్ టిక్కెట్ల కోసం విద్యార్థుల అవస్థలు, బటన్ నొక్కినా డబ్బు పడటం లేదు. పాత ఫీ రీఎంబర్స్ మెంట్ విధానం తెస్తాం. పీజీ ఫీ రీఎంబర్స్ మెంట్ విధానాన్ని తిరిగి ప్రారంభిస్తాం. విదేశీ విద్యను తిరిగి ప్రారంభించే బాధ్యత తీసుకుంటాం. ఐఐటి, ఐషర్ తీసుకువచ్చాం. మెరుగైన సంస్థలను తీసుకువస్తాం. ఫీ రీఎంబర్స్ మెంట్ ద్వారా నిరుపేద విద్యార్థులకు అండగా నిలబడతాం.

### చంద్రగిరి నుంచి మార్పు మొదలైంది!

చిత్తూరు జిల్లా చిందేసింది. విజయనగరం సామ్రాజ్యానికి రాజధానిగా ఉన్న నేల చంద్రగిరి. ఈ నేలలో చాలా పవర్ ఉంది. ప్రపంచానికే విజనరీ నాయకుడు చంద్రబాబు జన్మించిన నేల చంద్రగిరి నేల. రాష్ట్రానికే చంద్రగిరి దిశానిర్దేశం చేసింది. చంద్రబాబుతోపాటు కిరణ్ కుమార్ ను సిఎం చేసిన ఘనత ఈ నేలది. గతంలో యువగళం పాదయాత్ర చిత్తూరుకు వచ్చేసరికి రాష్ట్ర రాజకీయాల్లో మార్పు మొదలైంది.

ఇప్పుడు యువగళం సభతో వాతావరణంలో మార్పు వచ్చింది. ఇక సైకో జగన్ ఇంటికెళ్లడం ఖాయం. చిత్తూరు జిల్లా ప్రజలంతా ఆలోచించాలి. గత ఎన్నికల్లో కుప్పం మినహా అన్ని సీట్లలో వైసిపిని గెలిపించారు. 4.11 నెలల్లో ఒక్క పరిశ్రమ వచ్చిందా, ఒక్క ఉద్యోగం వచ్చిందా? ఎవరెన్ని కంపెనీలు తెచ్చారో నేను చర్చకు సిద్ధమని సవాల్ విసిరితే అటునుంచి సౌండ్ రాలేదు. ఎపిలో సైకో ఉంటే, చిత్తూరుజిల్లాలో పాపాల పెద్దిరెడ్డి ఉన్నారు. ల్యాండ్, శాండ్, వైన్, మైన్ ఏదీ వదిలిపెట్టలేదు. కల్తీ మద్యంపై ఓంప్రతాప్ మాట్లాడితే రాత్రికి రాత్రి చంపేశారు. పాదయాత్రలో చూశాను. ఎక్కడకు వెళ్లినా పిఎల్ ఆర్ అనే టిప్పర్లే ఉన్నాయి. క్యాన్సర్ లా చిత్తూరు జిల్లాను పెద్దిరెడ్డి కుటుంబం నాశనం చేస్తోంది. ఈనెల 13న ఓటుద్వారా పాపాల పెద్దిరెడ్డి కుటుంబానికి బుద్ధిచెప్పాలి.

### చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి చెవిలో పువ్వు

చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డికి చెవిలో పువ్వు అని పేరు పెట్టా. అయిదు సంవత్సరాల్లో 2వేల కోట్లు దోచుకున్నారు. ఇక్కడ సినిమా అయిపోయిందని తెలుసుకొని ప్రకాశం జిల్లాకు పారిపోయారు. జూనియర్ ను రంగంలో దించారు. ఈ కుటుంబానికి రెండుసార్లు అవకాశమిచ్చారు, ఏమైనా మార్పు వచ్చిందా, ఒక్క పరిశ్రమ వచ్చిందా, చంద్రగిరి ప్రజలంతా గుర్తుపెట్టుకోవాలి. అయిదేళ్లుగా చంద్రగిరిలో ఒక్క కార్యక్రమం లేదు. అడ్డగోలుగా ఎర్రచందనం స్మగ్లింగ్ చేస్తున్నారు. గంజాయి అమ్మి డబ్బు సంపాదిస్తున్నారు.

ఓడిపోయినా నాని అయిదేళ్లు మీకోసం సేవలు చేశారు. భారీ మెజారిటీతో నానిని గెలిపించండి, చంద్రగిరికి పరిశ్రమలు తెచ్చే బాధ్యత నేను తీసుకుంటా. చిత్తూరు ఎంపిగా దగ్గుమళ్ల ప్రసాద్ నీతి, నిజాయియితీకి మారుపేరు. మీ ప్రాంతానికి పరిశ్రమలు, పెట్టుబడులు తేవాలంటే కేంద్రం నుంచి సబ్సిడీలు తేవాలి. రెండు ఓట్లు సైకిల్ కి ఓటువేసి గెలిపించండి. నానిని గెలిపించండి, నియోజకవర్గాన్ని గుండెల్లో పెట్టుకుని చూసుకుంటా. చెవిరెడ్డి కుటుంబాన్ని ఓడించండి, చంద్రగిరికి పరిశ్రమలు తెచ్చే బాధ్యత తీసుకుంటా.

### చంద్రగిరిని దోచుకున్న అపరిచితుడు!

చంద్రగిరి టిడిపి అభ్యర్థి పులివర్తి నాని మాట్లాడుతూ... చంద్రగిరి అపరిచితుడు 2014నుంచి 24వరకు 10 సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా గెలిచి ఏమైనా అభివృద్ధి చేశారా, ఆయన కుటుంబం అభివృద్ధి చెందింది. సుమారు 5వేల కోట్లు సంపాదించారు. సంవత్సరానికి వెయ్యికోట్లు సంపాదించారు. నేను సాక్ష్యాలతో చెబుతున్నాను. ఆరు మండలాలకు సంబంధించిన ప్రకృతి వనరులు దోచుకున్నారు. ఎర్రచందనంపై మన ప్రభుత్వం 1300 కేసులు పెడితే, ఈ ప్రభుత్వం 150 కేసులు కూడా పెట్టలేదు. దీని వెనుక చెవిరెడ్డి ఉన్నాయి.

దీనిద్వారా 1500 కోట్లు సంపాదించారు. ఆత్రేయపురం కొండ కొల్లగొట్టారు. నడవలూరు నుంచి 250 టిప్పర్ల మట్టితోడేసి అయిదేళ్లకు ఎర్రమట్టిలో 750 కోట్లు కొట్టేశారు. ఇసుకలో అయిదేళ్లలో 2500 కోట్లు సంపాదించారు. మఠం ల్యాండ్‌లు కబ్జా చేశారు. తుడాను కల్పవృక్షంగా మార్చుకున్నారు. గతంలో తుడాలో 450కోట్లు ఉండేవి, ఇప్పుడు 80కోట్లు ఓడి తీసుకున్నారు. కాంగ్రెస్, టిడిపి ఉన్నా అధికారుల జోలికి పోలేదు.

ఎమ్మార్వో, రిజిస్ట్రార్, ఎండిఓ ఆఫీసుల వద్ద మామూళ్లు దండుకున్నారు. ఆర్డీఓలు కూడా ఆయనకు సంవత్సరానికి కోటిరూపాయలు కప్పం కట్టాలి.

నేను తప్పు చేస్తే నన్ను, నాభార్య, కుటుంబాన్ని చంద్రగిరి టవర్ క్లాక్ వద్ద కట్టేసి కొట్టండి. చంద్రబాబు, లోకేష్ నాయకత్వంలో అవినీతి తావులేకుండా పనిచేస్తాను, నాకు అవకాశం ఇవ్వండి. నాని మీ కుటుంబ సభ్యుడు. చనిపోయే వరకు చంద్రగిరిలోనే సేవచేస్తూ అధినేతకు మాటరాకుండా చూస్తా. అక్రమాలతో 5వేలు కోట్లు సంపాదించిన ఊసరవెల్లి ఎలక్షన్ వస్తే నెలరోజులు రోడ్డుపైకి వస్తాడు, కుల,మతాలను రెచ్చగొడతాడు. నామినేషన్ అప్పుడు మనల్ని రెచ్చగొట్టారు, దెబ్బతినడానికి సిద్ధమయ్యాం. చావు అయినా, రేవైనా మే 13వరకు ఓపిగ్గా ఉండి తేల్చుకుంటాం. నన్ను బతికించినా, చంపినా చంద్రగిరి ప్రజలే, రాబోయే ఎన్నికల్లో తనను ఆశీర్వదించాలని నాని కోరారు.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144